RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
తెలుగు దినపత్రిక



17 వ వసంతంలోకి దిగ్విజయంగా..

**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :8341110143 - 8919586239

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 225 | ఎడిటర్ : బి. వెంకటేశం | సోమవారం, నవంబర్, 18, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

# మళ్లీ అట్టుడుకుతున్న మణిపూర్..

- సీఎం బీరెన్‌సింగ్ నివాసంలోకి నిరసనకారుల చొరబాటు యత్నం
- సీఎం బీరెన్‌సింగ్ నివాసంపై దాడికి నిరసనకారుల ప్రయత్నం
- టియర్ గ్యాస్ ప్రయోగించి చెదరగొట్టిన భద్రతా బలగాలు
- ఇటీవల కనిపించకుండా పోయిన ఆరుగురు వ్యక్తులు చనిపోయినట్టు గుర్తించడంతో ఒక్కసారిగా చెలరేగిన ఆందోళనలు
- సమగ్ర పరిష్కారాన్ని చూపాలని కోరుతున్న సివిల్ సొసైటీ గ్రూపులు
- మంత్రులు, ఎమ్మెల్యేలు సమావేశమై సమస్య పరిష్కరించాలని 24 గంటల అల్టిమేటం



జిరీబామ్, నవంబర్,17: ఈశాన్య రాష్ట్రం మణిపూర్ మరోసారి అట్టుడుకుతోంది. జిరీబామ్ జిల్లాల్లో భద్రతా బలగాలు, కుకీ తెగకు చెందిన సాయుధ మిలిటెంట్ల మధ్య సోమవారం ఎదురు కాల్పులు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 10 మంది సాయుధ కుకీలు చనిపోయారు. ఈ హింసాత్మక ఘటన తర్వాత కనిపించకుండా పోయిన ఓ కుటుంబానికి చెందిన ఆరుగురు వ్యక్తుల మృతదే హాలు 'బరక్' అనే నదిలో కనిపించాయి. దీంతో ఒక్కసారిగా నిరసనలు చెలరేగి పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది.సీఎం నివాసంపై దాడి యత్నం..: సాయుధ మిలిటెంట్ గ్రూపులపై నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సివిల్ సొసైటీ గ్రూపులు పెద్ద ఎత్తున నిరసనలకు పిలుపునిచ్చాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ కూర్చొని పరిష్కారాన్ని చూపాలంటూ 24 గంటల అల్టిమేటం విధించాయి. ఈ మేరకు శనివారం సాయంత్రం మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్ బీరెన్ సింగ్ నివాసంలోకి ఆందోళనకారులు చొరబడేందుకు ప్రయత్నించారు.

## నైజీరియా చేరుకున్న మోదీ..
### వందేమాతరం నినాదాలతో
# ఘన స్వాగతం

- తొలిసారి నైజీరియాలో పర్యటిస్తున్న మోదీ
- నైజీరియా దేశాధ్యక్షుడితో భేటీ కానున్న మోదీ
- నైజీరియా నుంచి బ్రెజిల్ కు బయల్దేరనున్న ప్రధాని



*అబుజా : ప్రధాని నరేంద్ర మోదీ నైజీరియాకు చేరుకున్నారు. నైజీరియాలో మోదీ పర్యటిస్తుండటం ఇదే తొలిసారి. ప్రధాని రాక నేపథ్యంలో అక్కడ సందడి నెలకొంది. నైజీరియాలో నివసిస్తున్న భారతీయులు పెద్ద సంఖ్యలో అబుజా ఎయిర్ పోర్టుకు చేరుకుని మోదీకి ఆహ్వానం పలికారు. భారత్ మాతాకీ జై, వందేమాతరం నినాదాలతో హోరెత్తిస్తూ ప్రధానికి ఘన స్వాగతం పలికారు. వారికి కరచాలనం చేస్తూ ప్రధాని ముందుకు సాగారు. మరోవైపు ఎక్స్ వేదికగా మోదీ స్పందిస్తూ... నైజీరియాలోని భారతీయ కమ్యూనిటీ ఇంత ఆత్మీయం గా, ఉత్సాహభరితంగా స్వాగతించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. నైజీరియా పర్యటనలో భాగంగా ఆ దేశాధ్యక్షుడు బోలా అహ్మద్ తో భేటీ అవుతా రు. సమావేశంలో ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చిస్తారు. నైజీరియా నుంచి మోదీ బ్రెజిల్ కు బయల్దేరు తారు. బ్రెజిల్ లో జీ20 సదస్సులో పా ల్గొంటారు.*

## లంచం తీసుకుంటూ దొరికిపోయిన
# రైల్వే ఉన్నతాధికారి



ముంబై: విశాఖ జిల్లా వాల్తేర్ రైల్వే డివిజన్ డీఆ ర్ఎంగా పనిచేస్తు న్న సౌ రబ్ ప్రసాద్ ఓ కాంట్రా క్టర్ నుంచి లం చం తీసుకుంటూ సీబీఐ అధికారులకు చిక్కాడు. ప్రస్తుతం సెలవులో ఉన్న సౌరభ్ ప్రసాద్ లంచం డబ్బును ముంబైలో తన ఇంటికి వచ్చి ఇవ్వాలని సూచించాడు. దాంతో కాంట్రాక్టర్ ముంబై వెళ్లి రూ.25 లక్షలు లంచం ఇస్తుండగా, సీబీఐ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

# వరి ఉత్పత్తిలో చరిత్ర సృష్టించిన తెలంగాణ



## 'కాళేశ్వరం' లేకున్నా వరి దిగుబడి పెరిగింది: సీఎం

హైదరాబాద్,నవంబర్,17, తెలంగాణ పత్రిక : దేశంలోనే వరి సాగు, ధాన్యం ఉత్పత్తితో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. పంజాబ్ ను అధిగమించి చరిత్ర సృష్టించింది. వానాకాలం సీజన్ లో గతంలో ఎన్నడూ లేని విధంగా 66.77 లక్షల విస్తీర్ణంలో వరిసాగు జరిగింది. ఏకంగా 153 లక్షల టన్నుల వరి ఉత్పత్తి జరిగింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "కాళేశ్వరం వల్లే తెలంగాణలో వరిసాగు పెరిగిందన్న బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం పటాపంచలైంది. కాళేశ్వరంలో భాగమైన మేడిగడ్డ కుంగి, నీటిని నిల్వ చేసే పరిస్థితి లేకపోయినా... ఎన్డీఎస్ఏ సూచన మేరకు అన్నారం, సుందిళ్లలో నీటిని నిల్వ చేయకపోయినా... కాళేశ్వరంతో సంబంధం లేకుండా తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలిసారి రికార్డు స్థాయిలో వరిధాన్యం పండింది. ఇది తెలంగాణ రైతుల ఘనత. వారి శ్రమ, చెమట, కష్టం ఫలితం. తెలంగాణ రైతు దేశానికే గర్వకారణం.

## భవిష్యత్ తరాల కోసమే మూసీ పునరుజ్జీవానికి
# శ్రీకారం చుట్టాం..



- భాజపా,భారాస రెండూ ఒకటే: పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- కేటీఆర్‌ను కాపాడేందుకే.. మూసీపై డ్రామా : మహేశ్ కుమార్ గౌడ్
- కిషన్ రెడ్డి మూసీ నిద్ర ఫొటోషూట్ కోసమే: పీసీసీ చీఫ్
- అధికార కాంగ్రెస్... విపక్ష బీజేపీ, బీఆర్ఎస్ మధ్య మూసీ వార్
- మూసీ నిద్ర చేపట్టిన బీజేపీ నేతలు - ఓ బస్తీలో కిషన్ రెడ్డి మూసీ నిద్ర
- ఒక్క రోజు నిద్రతో ఏం సాధించారన్న మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్,నవంబర్,17, తెలంగాణ పత్రిక : భవిష్యత్ తరాల కోసమే మూసీ పునరుజ్జీవానికి శ్రీకారం చుట్టామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కు మార్ గౌడ్ అన్నారు. సీఎం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించాలని కోరారు. గాంధీభవన్‌లో నిర్వహిం చిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తమది బుల్డోజర్ ప్రభుత్వం కాదని.. ఆ తరహా ప్రభు త్వం యూపీలో ఉందని అన్నారు. మోదీ ఆదేశిస్తే.. యోగీ పాటిస్తారని వ్యాఖ్యానించారు. లగచర్ల ఘట నలో కేటీఆర్ తప్పు బహిర్గతమైందన్నారు. " కేటీఆర్ ను కాపాడడానికే మూసీపై భాజపా, భారాసలు డ్రా మాలాడుతున్నాయి. ప్రజల్లో వ్యతిరేకత భారాస నేత లు సృష్టించిన కట్టుకథ. అద్భుతంగా పరిపాలన చేస్తు న్న ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఎందుకు వస్తుంది? మూసీ పరివాహక ప్రాంతంలో ఒక్క రోజు నిద్రతో ఏం తెలుసుకున్నారో భాజపా నేతలు చెప్పాలి.

## ఖమ్మం మెడికల్ కళాశాలలో..
# అమానవీయ ఘటన

- మెడికల్ విద్యార్థికి గుండు కొట్టించిన అసిస్టెంట్ ప్రొఫెసర్
- అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు
- హాస్టల్ విధుల నుంచి తప్పించిన ప్రిన్సిపాల్
- నలుగురు సభ్యులతో విచారణ కమిటీ ఏర్పాటు...




**ఖమ్మం,నవంబర్,17, తెలంగాణ పత్రిక :** ఖమ్మంలోని మెడికల్ కళాశాలలో అమానవీయ ఘటన జరిగి ంది. ఓవిద్యార్థి హెయిర్ కటింగ్ సరిగా చేసుకోలేదని అసిస్టెంట్ ప్రొఫెసర్ ఏకంగా విద్యార్థికి గుండు కొట్టించాడు. దీనిపై బాధిత విద్యార్థి ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేయడంతో విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఖమ్మంమెడికల్ కళాశాలలో ఈ ఏడాది చేరిన ములుగుకు చెందిన విద్యార్థి ఒకరు చైనా దేశస్తుల మాదిరి గా హెయిర్ కటింగ్ చేయించుకున్నాడు. దీన్నిగమనించిన సెకం డ్ ఇయర్ స్టూడెంట్స్ ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వాళ్లు ఇలా కటింగ్ చేయించుకోవద్దని సూచించారు. దీంతో అతను సెలూన్ కు వెళ్లి జుట్టు ట్రిమ్ చేయించు కున్నాడు. అయితే ఈ విషయం బాయ్స్ హాస్టల్ యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆఫీసర్ బాధ్యతలు ని ర్వహిస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ (సర్జన్)కు తెలియడంతో ఆగ్ర హం వ్యక్తం చేశారు. ఆయన విద్యార్థిని సెలూన్‌కు తీసుకువెళ్లి ఏ కంగా గుండు కొట్టించాడు. దీంతో మనస్తాపానికి గురైన ఆవి ద్యార్థికళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరరావుకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు నేపథ్యంలో సదరు అసిస్టెంట్ ప్రొఫెసర్ ను హాస్టల్ విధు ల నుంచి తప్పించారు. ఈ విషయాన్ని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ దృష్టికి తీసుకువెళ్లడంతో పాటు విచారణకు ఫోర్‌మెన్ కమిటీని నియమించామని ప్రిన్సిపాల్ మీడియాకు తెలిపారు.

## కలెక్టర్ పై దాడి చేయించింది
# కేటీఆరే: కొండా

అమాయకులను కేటీఆర్ బలి చేస్తున్నారన్న సురేఖ
కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని విమర్శ
వరంగల్‌ను రాష్ట్రానికి రెండో రాజధాని చేసే దిశగా అడుగులు పడుతున్నాయని వ్యాఖ్య

హైదరాబాద్,నవంబర్,17,తెలంగాణ పత్రిక: లగచర్లలో కలెక్టర్ పై దాడి చేయించింది బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరేనని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. వెనుక ఉండి కేటీఆర్ దాడి చేయించారని అన్నారు. అమాయకులను కేటీఆర్ బలి చేస్తున్నా రని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ లో ఉన్న అధికారులను విదేశాల్లో దాచా రని కొండా సురేఖ విమర్శించారు. బీఆర్ఎస్ నేతలకు పిచ్చి పట్టింద ని... వాళ్లంతా సైక్రియాటిస్ట్ కు చూపించుకోవాలని అన్నారు. వా స్తవాలు వెలుగు చూసిన తర్వాత కేటీఆర్ పై చర్యలు తీసుకుంటామని చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని దుయ్యబట్టారు.

## తెలంగాణకు రేవంత్,కేటీఆర్
# ఇద్దరు సీఎంలు: బండి

- తెలంగాణలో ఇద్దరు ముఖ్యమంత్రులు ఉన్నారు: బండి సంజయ్
- కేటీఆర్ నటన చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని వ్యాఖ్య
- కేటీఆర్ కు తెలియకుండానే ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందా...?



హైదరాబాద్,నవంబర్,17,తెలంగాణ పత్రిక: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు గుప్పి ంచారు. కేటీఆర్ చాలా అమాయకంగా నటి స్తున్నారని, ఆయన నటనను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. కేటీఆర్‌కు తెలియకుండానే ఫోన్ ట్యాపింగ్ జరుగు తుందా? అని ప్రశ్నించారు.
ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంభ కోణం అంశాల్లో అరెస్టులు జరుగుతాయని కాంగ్రెస్ నేతలు చెప్పారని... కానీ, కాంగ్రెస్ హైకమాండ్ ను బీఆర్ఎస్ నేతలు కలవగా నే కాళేశ్వరం స్కామ్ ఎటు పోయిందో? అని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు కలిసి నాటకాలు చేస్తున్నాయని బండి సంజయ్ అన్నారు. రాష్ట్రంలో ఇద్దరు సీఎంలు ఉన్నారని... ఒకరు రేవంత్ రెడ్డి, మరొకరు కేటీఆర్ అని చెప్పారు. RK (రేవంత్, కేటీఆర్) బ్రదర్స్ పాలన కొనసాగుతోందని చెప్పారు. బీఆర్ఎస్ ఒక విధ్వంసకర పార్టీ అని... ఆ పార్టీని నిషేధించాలని అన్నారు. బీఆర్ఎస్ ను నియంత్రించాల్సిన బాధ్యత రేవంత్ పై ఉందని... ఆయన అసమర్థత వల్లే బీఆర్ఎస్ నేతలు రెచ్చిపో తున్నారని మండిపడ్డారు. బీజేపీని అడ్డుకో వడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ నాటకాలు ఆడుతున్నాయని విమర్శించారు.

## హర్యానాలో దారుణం...
# టీచర్ కుర్చీ కింద బాంబు పెట్టిన స్టూడెంట్లు...

యూట్యూబ్‌లో చూసి బాణాసంచాతో బాంబు తయారీ
బాంబు శబ్దంతో ఉలిక్కిపడిన పాఠశాల
విద్యార్థులను సస్పెండ్ చేసిన ప్రిన్సిపాల్



హర్యానా, నవంబర్,17 : క్లాస్ రూంలో అల్లరి చేస్తు న్నారనో, సరిగా చదవడ ంలేదనో ఓ టీచర్ తన విద్యార్థులను మందలించిం ది. కాస్త గట్టిగానే తిట్టిందేమో... విద్యార్థులు అవమానంగా భావిం చారు. ఎలాగైనా టీచర్ పై ప్రతీకారం తీర్చుకోవాలని అనుకున్నారు. టీచర్ కుర్చీ కింద బాంబు పెట్టి రిమోట్ తో పేల్చేశారు. హర్యానాలోని ఓ స్కూల్ లో జరిగిందీ ఘటన. హర్యానాలోని ఓ స్కూల్ లో 12వ తరగతి చదువుతున్న విద్యార్థులను సైన్స్ టీచర్ తిట్టారు. చదువుపై శ్రద్ధ పెట్టాలంటూ బుద్ధి చెప్పారు. దీంతో క్లాస్ లో అందరిముందూ అవమానించిందని టీచర్ పై విద్యార్థులు ద్వేషం పెంచుకున్నారు.

# శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్‌కి ఘన స్వాగతం పలికినశంషాబాద్ పట్టణ మున్సిపాలిటీ ముదిరాజ్ అధ్యక్షులు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో

రంగా రెడ్డి జిల్లా బ్యూరో /నవంబర్ 17 తెలంగాణ పత్రిక ):67వ కామన్వెల్త్ పార్లమెంటరీ సమావేశాల్లో తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధిగా ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, జపాన్, సౌత్ కొరియా దేశాలను విజయవంతంగా పర్యటించి, తెలంగాణ రాష్ట్ర ప్రతిష్ఠను ప్రపంచ స్థాయిలో నిలిపినందుకు శంషాబాద్ మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ మరియు వారి బృందం, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ గారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ మాట్లాడుతూ, "మీ నాయకత్వం భారతదేశంలో ముదిరాజ్ సమాజం అభివృద్ధికి ప్రేరణగా నిలిచింది. మీ స్వదేశాగమణ సందర్భంగా మేము మీకు ప్రత్యేక అభినందనలు తెలుపుకుం టున్నాము. మీరు అందించిన సేవలు తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్ సమాజానికి వెలకట్టలేనివి. మీరు నాయకత్వం వహించే దిశలో సమాజం మరింత అభివృద్ధి చెందడమే కాకుండా, రాష్ట్రస్థాయిలో మరింత పేరుప్రతిష్ఠలు సంపాదిస్తుందని నమ్ముతున్నాము" అని అన్నారు. ఈ సందర్భంగా,



పలువురు సమాజ ప్రముఖులు, మున్సిపాలిటీ నాయకులు మరియు స్థానికులు బండా ప్రకాష్ ముదిరాజ్ నా యకత్వాన్ని ప్రశంసించారు. బండా ప్రకాష్ గారు మరిన్ని విజయాలను సాధించి, సమాజ అభివృద్ధికి మరింత దోహదపడాలని ఆకాంక్షించారు.

# అందరికీ సన్న బియ్యం-అందుకే బోనస్.. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు..

**- కొనుగోలు కేంద్రం ఓపెన్ లో ఎమ్మెల్యే..**

( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 17: రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు,వసతి గృహాల విద్యార్థులతో పాటు,తెల్ల రేషన్ కార్డు దారులందరికు సన్న బియ్యం పంపిణీ చేయాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం రైతుల సన్న వడ్లకు బోనస్ రూ.500 ప్రకటించి ప్రోత్సహిస్తోందని ఎమ్మె ల్యే డా.మురళి నాయక్ అన్నారు. మండలంలోని రాము తండా లో పిఏసిఎస్ ఆధ్వర్యంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం, మంత్రులు,ఎమ్మెల్యేలు సన్నబియ్యం తింటూ ఉంటే పేదలేమో దొడ్డు బియ్యం తినడం ఎందుకని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావించి చౌక ధరల దుకాణాల నుంచి సన్న బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా పండిన ప్రతి గింజను కొనుగోలు కేంద్రాలలోనే అమ్మాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తరహాలో కాకుండా కర్షకులు వడ్లు తేగానే కొనుగోలు కేంద్ర నిర్వాహకులు క్రమపద్ధతిలో పేర్లు రాసుకుని కాటాలు పెడుతున్నట్లు చెప్పారు. రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని వసతులు కల్పించాలని ఎమ్మెల్యే నిర్వాహకులకు సూచించారు. కాగా



ఇనుగుర్తి మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలని కోరుతూ పార్టీ మండల కార్యదర్శి బైరు శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న గౌడ్, కేసముద్రం ఏఎంసి డైరెక్టర్లు కొట్టం రాము,శ్రీను,నంద, సీఈఓ వెంకటాచలం ఏవో మహేందర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్,లోకేష్,మీటు,బైరు అశోక్ గౌడ్, రాజేందర్ రెడ్డి,కట్టయ్య యాదవ్,మురళి,యా కాంతం,శ్రీనివాస్,హరికృష్ణ,సీతారాం,రమేష్,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో,జరిగే జిల్లా సిపిఎం పార్టీ మహాసభలు కార్మిక వర్గం తరలివచ్చి విజయవంతం చేయండి

## బోయినిపల్లి మండల సిపిఎం పార్టీ నాయకుల పిలుపు



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్,17):రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం దేశాయిపల్లి గ్రామంలో ఈ రోజు సిపిఎం పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో ఈ నెల 19న జరిగే జిల్లా మూ డవ మహాసభలను విజయవంతం చేయాలని మండల నాయకత్వం తరఫున కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరుగుతుంది. జిల్లా మహాసభలకు ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర రథసారథి మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్, తమ్మినేని వీరభద్రం, మరియు అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, పాలడుగు భాస్కర్, అలాగే సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తప్పేట్ల స్కైలబ్, విచ్చేస్తున్న సందర్భంలో విజయవంతం చేయాలని మండల సిపిఎం పార్టీ నాయకత్వంతరపున ,కోరుతున్నాము. ఈ కార్యక్రమములో మండల సిపిఎం పార్టీ కార్యదర్శి గురుజాల శ్రీధర్, నాయకులు, సింగిరెడ్డి శంకర్, ఎర్ర నాగరాజు, అనుముల రవి, ఆవుల రాములు, కడుదులరవి తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా జోనల్ లెవల్ నారాయణ ప్రీమియర్ లీగ్ సంబరాలు...




నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 16:నిర్మల్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో జోనల్ లెవల్ నారాయణ ప్రీమియర్ లీగ్ సంబరాలు ఘనంగా జరుపుకున్నామనీ పాఠశాల ప్రిన్సిపల్ హర్షవర్ధని ఆదివారం తెలిపారు. ఈ ప్రీమియర్ లీగ్ లో భాగంగా విద్యార్థులందరికి రకరకాల క్రీడలను నిర్వహించి అందులో విజేతలకు బహుమతులు అందజేశారు. ఇందులో కోకో బాలురు మొదటి బహుమతి ఆర్మూర్ బ్రాంచ్,రెండవ బహుమతి నిజామాబాద్ బ్రాంచ్,కోకో బాలికలు మొదటి బహుమతి ఆర్మూర్ బ్రాంచ్, రెండవ బహుమతి నిర్మల్ బ్రాంచ్,కబడ్డీ బాలురు మొదటి బహుమతి నిర్మల్ బ్రాంచ్, రెండవ బహుమతి భైంసా బ్రాంచ్,కబడ్డీ బాలికలు మొదటి బహుమతి భైంసా బ్రాంచ్,రెండవ బహుమతి ఆదిలాబాద్ బ్రాంచ్,వాలీబాల్ మొదటి బహుమతి నిర్మల్ బ్రాంచ్,రెండవ బహుమతి ఆర్మూర్ బ్రాంచ్, త్రోబాల్ మొదటి బహుమతి భైంసా బ్రాంచ్, రెండవ బహుమతి ఆర్మూర్ బ్రాంచ్, క్యారమ్స్ బాలురు మొదటి బహుమతి భైంసా బ్రాంచ్,రెండవ బహుమతి ఆదిలాబాద్ బ్రాంచ్, క్యారమ్స్ బాలికలు మొదటి బహుమతి ఆర్మూర్ బ్రాంచ్, రెండవ బహుమతి నిర్మల్ బ్రాంచ్, చెస్ బాలురు మొదటి బహుమతి ఆర్మూర్ బ్రాంచ్, రెండవ బహుమతి ఆదిలాబాద్ బ్రాంచ్, చెస్ బాలికలు మొదటి బహుమతి నిజామాబాద్ బ్రాంచ్, రెండవ బహుమతి ఆదిలాబాద్ బ్రాంచ్ లు విజేతలుగా నిలిచిన బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ నారాయణ విద్యాసంస్థల జిఎం గోపాలరెడ్డి,ఎంఈఓ నాగేశ్వర్, నిజామాబాద్ జోన్ ఏజిఎం శివాజీ పాటిల్, ఆదిలాబాద్ జోన్ ఏజీఎం ప్రసాద్ పాల్గొని,నారాయణ విద్యాసంస్థలు చదువులోనే అన్ని రంగాల లో ముందుంటాయని తెలిపారు. విద్యార్థుల శారీరక ఎదుగుద లకు క్రీడలు అవసరమని తెలిపారు. నిజామాబాద్ - ఆదిలాబాద్ జోనల పాఠశాలల కో-ఆర్డినేటర్స్ ప్రిన్సిపల్, ఏవో ఎస్ వ్యాయామ ఉపాధ్యాయులు మరియ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ట్రస్మా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికైన రవికుమార్ కు సన్మానం



తెలంగాణ పత్రిక కోటగిరి నవంబర్17. కోటగిరి మండల కేంద్రంలోని ఏఎస్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఎన్నికైన తేల్ల రవికుమార్ ను ఆదివారం ఘనంగా సత్కరించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి వర్గీయులు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయ వృత్తిలో 25 ఏళ్లుగా ఉంటూ వేలాదిమంది విద్యార్థులను తీర్చిదిద్దిన తెల్ల రవికుమార్ ను పూలమాలలు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎంతోమంది విద్యార్థుల ఉన్నతికి సహకరించి ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రైవేట్ రంగాలలో వివిధ ఉన్నత హోదాలలో ఉన్నవారిగా తీర్చిదిద్దిన ఘనత ఆయనదే అని కొనియాడారు. అటు ఉపాధ్యాయునిగా ఇటు జర్నలిస్టుగా 25 ఏళ్లుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఎందరికో అండదండగా నిలిచిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన సేవలకు గాను గుర్తింపు లభించింది అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన ప్రైవేటు పాఠశాల యాజ మాన్యానికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించడం పదవి లభించడం అభినందనీయమన్నారు. విద్యావేత్తగా జర్నలిస్టుగా సామాజిక సేవకునిగా అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నజీర్ వాజిద్ సోహెల్ నవీద్ ఇంతియాజ్ ఎత్తేశం వహీద్ రహీం బాబా ఇమ్రాన్ యువకులు పాల్గొన్నారు.

# కుల గణనకు ప్రధాని మోదీ వ్యతిరేకి..

**..పద్మశాలీలు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకుందాం..**

**తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్**





నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 16:కులగనన విషయంలో కేంద్ర సర్కార్ ప్రధాని నరేంద్ర మోడీ పూర్తిగా వ్యతిరేఖంగా ప్రవర్తిస్తున్నారని తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ ఆరోపించారు. నగరం లోని కోటగల్లి లోని నగర పద్మ శాలి సంఘం కళ్యాణ మండప పునః ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన ఆయన కళ్యాణ మండపాన్ని నూడా చైర్మన్ కేశ వేణులతో రిబ్బన్ కట్ చేసి మండపాన్ని ప్రారంభించారు. అంతకుముందు మార్కండేయ మందిరంలో అనిల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణ మండప భవనంలో ఏర్పాటుచేసిన సమావేశంలో అనిల్ మాట్లాడుతూ ఐక్యంగా ఉండి పద్మశాలీలుతమ హక్కులను సాధించుకోవాలని కోరారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా ఇటీవల ప్రధానంగాం వినిపిస్తున్న కుల జనన విషయం ప్రధానమైందన్నారు. కుల జణన జరగకపోతే ప్రధానంగా నష్టపోయేది బీసీల అని అన్నారు. అగ్రవర్ణాలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు వ్యతిరేకం కాదని కానీ బీసీలకు కూడా అంతే స్థాయిలో న్యాయం జరిగేలా కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. దీనివల్ల బీసీలు అత్యధికంగా నష్టపోతున్నారని,చదువు,వ్యాపారం, రాజకీయపరంగా తీవ్రంగా నష్టపోతున్నామని గుర్తు చేశారు. కుల జనన చేస్తే కేవలం పద్మశాలీల కులస్తులు మాత్రమే లబ్ది పొందరని,సమాజంలో ఉన్న అన్ని కులాల వారికి న్యాయం జరుగుతుందన్నారు. అదేవిధంగా నూతనంగా ప్రారంభించిన కళ్యాణ మండపంలో పద్మశాలి లో ఎంతోమంది పేదవారికి వారి బిడ్డల పెళ్లిళ్ల కోసం ఈ ఫంక్షన్ హాల్ ఉప యోగపడేలా బాధ్యులు కృషి చేయాలన్నారు. ఈ ఫంక్షన్ హాల్లో కేవలం పద్మశాలీలకు చెందిన ఫంక్షన్లో, పెళ్లిళ్లు కాకుండా అన్ని కులాల వారికి ఉపయోగపడేలా వాడితే ఇందు ద్వారా వచ్చిన ఆదాయాన్ని పద్మశాలిలో ఉన్న పేద కుటుంబంలో ఉన్న విద్యార్థుల చదువుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు వెంకట నరసయ్య,ప్రధాన కార్యదర్శి ఎనుగందల మురళి, ఉపాధ్యక్షుడు వెంకట నరసయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ దర్శనంలో స్వల్ప మార్పులు

వేములవాడ నవంబర్ 17 తెలంగాణ దినపత్రిక: సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో అధికారుల నిర్ణయం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈనెల 20న బుధవారం శ్రీ రాజరా జేశ్వర స్వామి దర్శనానికి విచ్చేస్తున్నందున, భద్రతా ఏర్పాట్ల దృష్ట్యా భక్తుల సౌకర్యార్థం అర్జిత సేవలలో ఆలయ అధికారులు స్వల్ప మార్పులు చేశారు. తేది:20.11.2024, బుధవారం ఉదయం నుండి మధ్యాహ్నం 1:00 వరకు సర్వ దర్శనం, కోడె మ్రొక్కుబడి, భక్తులచే నిర్వహించబడు అభిషేకములు నిలిపివేశారు. తిరిగి మధ్యాహ్నం 01:00 గంట నుండి శ్రీ స్వామి వారి దర్శనం, కోడె మ్రొక్కుబడి చేసుకొను భక్తులకు ఆలయ తూర్పు రాజగోపురం వద్ద నుండి ప్రవేశం ఏర్పాటు చేయనైనది. సంబంధిత కోడె టికెట్లు తూర్పు రాజగోపురం ముందు భాగం లో గల ప్రత్యేక కోడె కౌంటర్ నందు ఏర్పాటు చేశారు. స్వామి వారికి అన్నపూజలు మధ్యాహ్నం గం.01:30 నుండి నిర్వహిం చబడును.



భద్రతా కారణాల దృష్ట్యా తేది:20.11.2024, బుధవారం రోజున సాయంత్రం 04:00 గంటల వరకు ఆలయ పశ్చిమ వైపు నుండి భక్తులకు ప్రవేశం నిలిపివేశారు. భక్తులందరూ సహకరించగలరని ఆలయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.....

# ఆరోగ్య సమాజాభివృద్ధికి తోడ్పడాలి

**- అయ్యప్ప ఆలయ అభివృద్ధికి లక్ష విరాళం.**

**-ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి.**

సుల్తానాబాద్, నవంబర్-17 (తెలంగాణ పత్రిక): ఆరోగ్య సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా ముందుకు పోవాలని ఆల్పోర్స్ విద్యాసంస్థల అధినేత కరీంనగర్ పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో ముఖాముఖి నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మానసికంగా శారీరకంగా పటిష్టంగా ఉంటేనే ఆరోగ్య సమాజాన్ని నిర్మించవచ్చునని అన్నారు. క్రీడా రంగాన్ని పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. దీంతో విద్యార్థి దశ నుంచే వ్యాయామం పట్ల విద్యార్థులను ఆసక్తి పెంచుకునే అవకాశంతోపాటు పటిష్టంగా ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వాకర్స్ ను కోరారు. తాను ఎన్నికైతే వాకర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరిస్తానన్నారు. ప్రతి ఒక్కరిని పరిచయం చేసుకొని తనకు మద్దతు తెలపాలని ఆకాంక్షిం చారు. అయ్యప్ప ఆలయ అభివృద్ధికి ఒక లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటించారు. ఇంతకుముందు విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ బుచ్చిరెడ్డి మాజీ ఎంపిటిసి సూర శ్యామ్ స్థానిక కౌన్సిలర్ గొట్టం లక్ష్మీ లను మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు తెలిపాలని కోరారు. వేరువేరుగా జరిగిన కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, అయ్యప్ప ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, సాయిరి మహేందర్, గొట్టం మహేష్, కందుకూరి ప్రకాష్ రావు, కానిపర్తి తిరుపతిరావు, మునీందర్, అమిరిశెట్టి తిరుపతి, పెగడ పరుశురాం, వేముల కిరణ్, కాసర్ల మధుసూదన్ రెడ్డి, పిడుగు పోచాలు, గరిగే శ్రీనివాస్, లెక్కల గంగాధర్,తొౖరికొండ తిరుపతి పాల్గొన్నారు.



# నూడా చైర్మన్ కేశ వేణు ను సన్మానించిన జిల్లా సెపక్ తక్రా జిల్లా కమిటీ

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక ) నవంబర్ 16:నూడా చైర్మన్, సెపక్ తక్రా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కేశ వేణు ను ఆదివారం అయన నివాసం లో జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ కార్యవర్గం శాలువా తో సన్మానించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గదారి సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ.. సెపక్ తక్రా అధ్యక్షులు కేశ వేణు నూడా చైర్మన్ కావడం సంతోషాకరమని, మున్ముందు మరిన్నో పదవులు చేపట్టాలని కోరుతున్నామన్నారు. త్వరలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని ఆ సన్మాన కార్యక్రమం లో రాష్ట్ర కమిటీ సభ్యులు, సెపక్ తక్రా జాతీయ క్రీడాకారులు, జిల్లా క్రీడాకారులు పాల్గొంటారని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమం లో జిల్లా సెపక్ తక్రా ఉపాధ్యక్షలు గడ్డం సతీష్ రెడ్డి, ల్యాబ్ గంగారెడ్డి, లీగల్ అడ్వైజర్ నల్ల సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ పత్రిక

|| సంపాదకీయం ||

# భారాల మోత!

ప్రజల నెత్తిన మరో రూ.12 వేల కోట్ల ట్రూ అప్ చార్జీల భారం మోపాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించటం దారుణం. ఇంధన ఛార్జీల సర్దుబాటు పేరుతో ఇప్పటికే రూ.6 వేల కోట్ల భారం వేసిన కూటమి సర్కారు ఆ పిడుగు తలపై ఉండగానే, మరొకసారి అంతకు రెట్టింపు విద్యుత్ భారంతో ఉరుముతోంది. ఈ రెండు భారాలూ ఏకమైతే, విద్యుత్ వినియోగదారులపై అసలు కన్నా అదనపు భారమే ఎక్కువై, నెలవారీ బిల్లులు తడిసి మోపెడవుతాయి. అటు కేంద్ర ప్రభుత్వపు పెట్రో భారాలతో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతుండగా, దీనికి ఇప్పుడు కరెంటు భారాలు కూడా తోడవుతాయి. ద్రవ్యోల్బణం ధాటికి విలవిల్లాడుతున్న సామాన్యుల బతుకులపై అర్థంపర్థం లేని సర్దుపోటు ఛార్జీలు బనాయించటం మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టే అవుతుంది! తాము అధికారంలోకి వస్తే ఒక్క రూపాయి విద్యుత్ భారం కూడా వేయబోమని ఎన్నికలకు ముందు చంద్రబాబు చెప్పిన మాటలకు భిన్నంగా ఇప్పుడు జరుగుతోంది. విద్యుత్ భారాలను పెంచటం అంటే– ప్రజల దైనందిన జీవన స్థితిగతులను మరింత దుర్భరం చేయటమేనన్న ఇంగితాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తెరగాలి. గతంలో ఎప్పుడో వాడిన విద్యుత్‌కు సర్దుబాటు ఛార్జీలు అంటూ ఆ తరువాతి కాలంలో అదనపు వసూళ్లకు పాల్పడడం ఒక అడ్డగోలు విధానం. పంపిణీ సంస్థలు పదే పదే ఇదే విధంగా అనంతర భారాలను వినియోగదారుల మీద రుద్దుతున్నాయి. గత నెలలోనే ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) రూ.6072 కోట్ల సర్దుబాటు మొత్తాన్ని వినియోగదారుల నుంచి వసూలు చేయటానికి పంపిణీ సంస్థలకు అనుమతినిచ్చింది. ఈ భారం డిసెంబరులో వచ్చే నవంబరు నెల కరెంటు బిల్లుల్లో పడనుంది. ఇదిలా ఉండగానే– విద్యుత్ పంపిణీ సంస్థలు 2023 %–% 24 సంవత్సరానికి విద్యుత్, ఇంధన కొనుగోలు ఖర్చులో సర్దుబాటు కోసమని చెబుతూ, రూ.11,826 కోట్ల భారాన్ని ప్రతిపాదించాయి. ఇందులో రూ.3500 కోట్ల మొత్తాన్ని డిస్కంలు ఇప్పటికే వినియోగదారుల నుంచి అదనపు ఛార్జీల పేరిట వసూలు చేశాయి. మిగతా సొమ్మును వసూలు చేయటానికి తాజాగా ఇఆర్‌సి అనుమతిని కోరాయి. ఆమోదం లభిస్తే జనవరిలోనో, ఆ తరువాతనో వచ్చే బిల్లుల్లో ఈ అదనపు భారం పడుతుంది. దీనివల్ల యూనిట్ కనీస ధర వచ్చే కొత్త బిల్లుల్లో రూ.3ల వరకూ మోగుతోంది. డిస్కంలకు పంపిణీ, ఇతర రూపాల్లో ఇంత మేర నష్టాలు ఎందుకు వస్తున్నాయి? ప్రభుత్వ విద్యుత్ ఉత్పాదక సంస్థల నుంచి కాక ప్రయివేటుగా కొనటం వల్లనే ఇంతింత వ్యత్యాసాలు వస్తున్నాయా? వినియోగ కాలానికి, మదింపు సమయానికి మధ్య అంచనాల్లో, ధరల్లో భారీ తేడా ఎందుకు ఉత్పన్నమవుతోంది? ఇత్యాది సందేహాలన్నింటికీ సమాధానాలు రావాల్సి ఉంది. కానీ, డిస్కంలు భారాలను వల్లించి, వడ్డించటం తప్ప కారణాల విశ్లేషణ జోలికి పోవటం లేదు. ప్రజల మీద ఎడాపెడా భారాలు వేస్తున్నప్పుడు దానికి గల నిర్దిష్ట పరిస్థితులేమిటో కూడా చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ప్రయివేటు కంపెనీల లాభాల కోసమే ఇదంతా జరుగుతుందా? అన్నది తేల్చాలి. ప్రభుత్వ సంస్థలను బలోపేతం చేసి, వాటి నుంచి విద్యుత్ కొనుగోలు చేయటం ద్వారా ప్రయివేటు కంపెనీలకు ముకుతాడు వేయాలి. అలాంటి ఆచరణకు ఎప్పుడో తిలోదకాలు ఇచ్చిన పాలకులు మార్కెట్టు ఇష్టారీతికి వినియోగదారులకు బలి చేయటం దారుణం. తప్పుడు విధానాలు, అవినీతి, అధిక భారాలను మోపే ఒప్పందాలూ, ఓపెన్ మార్కెట్లో విద్యుత్ కొనుగోళ్లూ %ౌ% ప్రజలపై పెను భారాలుగా పరిణమిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో సమీక్షించి, విధానపరమైన లోపాలను చక్కదిద్దాలి. పంపిణీలో జరుగుతున్న అన్ని రకాల లోపాలనూ అదుపుచేయాలి. ఈలోగా డిస్కంలు కోరీకోరగానే అదనపు భారాలను ప్రజల మీదికి బదలాయించకుండా ప్రభుత్వమే భరించాలి.గత నెలలోనే ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) రూ.6072 కోట్ల సర్దుబాటు మొత్తాన్ని వినియోగదారుల నుంచి వసూలు చేయటానికి పంపిణీ సంస్థలకు అనుమతినిచ్చింది. ఈ భారం డిసెంబరులో వచ్చే నవంబరు నెల కరెంటు బిల్లుల్లో పడనుంది. ఇదిలా ఉండగానే– విద్యుత్ పంపిణీ సంస్థలు 2023 %–% 24 సంవత్సరానికి విద్యుత్, ఇంధన కొనుగోలు ఖర్చులో సర్దుబాటు కోసమని చెబుతూ, రూ.11,826 కోట్ల భారాన్ని ప్రతిపాదించాయి. ఇందులో రూ.3500 కోట్ల మొత్తాన్ని డిస్కంలు ఇప్పటికే వినియోగదారుల నుంచి అదనపు ఛార్జీల పేరిట వసూలు చేశాయి. మిగతా సొమ్మును వసూలు చేయటానికి తాజాగా ఇఆర్‌సి అనుమతిని కోరాయి. ఆమోదం లభిస్తే జనవరిలోనో, ఆ తరువాతనో వచ్చే బిల్లుల్లో ఈ అదనపు భారం పడుతుంది. 'తాత కతికిన దానిని మనవడి వద్ద పితికే' మోసకారి ట్రూఅప్ ఛార్జీల విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలి. నెల వ్యవధిలోనే జనం నెత్తి మీద వేయటానికి సిద్ధం చేసిన రూ.18 వేల కోట్ల భారాన్ని ఉపసంహరించుకోవాలి. నిజ వేతనాలు తగ్గిపోయి, నిత్యావసరాల ధరలు పెచ్చు పెరిగిపోయి, నానా ఇబ్బందులూ పడుతున్న ప్రజానీకంపై పెనుభారాలు మోపటం సమంజసం కాదు. ఈ భారాలన్నీ గత ప్రభుత్వపు వైఫల్యాలేనంటూ సమర్థించుకోవటం కూడా జన సమ్మతం కాదు

## మతోన్మాద విద్వేష శక్తుల నుండి తెలంగాణను రక్షించుకుందాం...

# తెలంగాణలో కాపాడుకుందాం మతసామరస్యాన్ని

### వామపక్ష పార్టీల ఐక్య కార్యచరణ కమిటీ




నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 16:బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తు, మతం పేరుతో బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఆదివాసీలపై, దళితులపై మైనారిటీలపై హింసాత్మక దాడులు జరుగుతున్నాయి. మతోన్మద, విద్వేశ శక్తుల నుంచి తెలంగాణ కాపాడుకుందామని వామపక్ష పార్టీల ఐక్య తిర్మాణించింది. కార్యచరణ బీజేపీ మతోన్మాద,విద్వేష కమిటీ ఆర్ఎస్ఎస్, రాజకీయాలను వ్యతిరేకించాలని పిలుపునిస్తూ వామపక్ష పార్టీల ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో సదస్సు అదివారం జరిగింది. ఈ సదస్సులో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ రామచందర్, సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి శ్రీనివాస్,లిబరేషన్ నాయకులు ???? మొయినుద్దీన్ లు మాట్లాడుతూ..... ప్రజాస్వామ్యం, భావ ప్రకటనా స్వేచ్ఛ దేశంలో పతనమవుతున్నదన్నారు. రైతుల ఆత్మహత్యలు,నిరుద్యోగం, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయన్నారు. శాసనసభ ఎన్నికల తర్వాత తెలంగాణలో ప్రజల మధ్య మతపరమైన విభేదాలు పెంచేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయన్నారు. మెజార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా అవకాశవాద వైఖరితో ఉంటున్నదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ బిజెపి విభజన రాజకీయాల ప్రమాదాన్ని కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలు విస్మరిస్తున్నాయని ఆరోపించారు.తెలంగాణలోని వామపక్ష పార్టీలు కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాల పట్ల ప్రజలను చైతన్యం చేయడానికి, మతసామరస్యాన్ని కాపాడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ప్రజాస్వామ్యం, పౌరహక్కులు,లౌకికత్వం, సామరస్యం,రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం ఒకే తాటి మీదకు రావడానికి ప్రయత్నిస్తామన్నారు.

# కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు చేస్తున్నాం

- రైతుల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం - కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంది - సన్నవడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ - రైతులు యాసంగికి అనురాధ కార్తెలో నార్లు పోసుకోవాలి. -పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు





పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్–17 (తెలంగాణ పత్రిక): కాల్వశ్రీరాంపూర్ మండలం, మంగపేట, కూనరం గ్రామాల్లో సింగిల్ విండో, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం రోజున స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఎక్కడ కూడా వడ్ల గింజ కూడా కటింగ్ లేకుండా చేసామన్నారు.కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు రైతులకు మద్దతు ధర కల్పిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు సన్న వడ్లు సాగు చేసుకున్న రైతులకు క్వింటాలుకు 500 బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చిన ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వానకాల పంటకు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం క్వింటాలకు 500 బోనస్ రైతుల అకౌంట్ లో డబ్బులు జమ చేయబడిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందన్నారు. రైతుల ఖాతాలో బోనస్ పడుతున్న కూడా ప్రతిపక్ష నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్నారన్నారు. రైతుల ఖాతాలో బోనస్ పడడం ప్రారంభమైందని రైతులెవరు అదేర్య పడవద్దని సన్నవడ్లు సాగు చేసుకున్న ప్రతి ఒక్కరికి బోనస్ అందుతుందన్నారు.దళారుల చేతిలో మోసపోవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర కల్పిస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నిబంధనలు మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు ధాన్యాన్ని ఆరబోయాలని సూచించారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యం ఉంటే వేరువేరుగా ఉంచాలని మిలర్లతో మాట్లాడి సపరేటుగా మద్దతు ధరకు కొనుగోలు చేయించే భాధ్యత నాదేనని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రానున్న యాసంగి సాగుకు అనురాధ కార్తెలో నార్లు పోయాలని, తద్వారా అనుకూల వాతావరణంలో పంట చేతికి వస్తుందని అన్నారు. యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు.రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజా పాలనలో రైతులకు మేలు చేయడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, సింగిల్ విండో చైర్మన్ గజవెల్లి పురుషోత్తం, దొంకెన మొగిలి, ఎండి ఖలీల్, సాధనవేన కొమరయ్య, వ్యవ సాయ మార్కెట్ వైస్ చైర్మన్ రాజమల్లు, డైరెక్టర్లు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు,రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం




పాలకుర్తి,నవంబర్ 17(తెలంగాణ పత్రిక):పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి జనహిత కార్యక్రమాల స్ఫూర్తితో మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమ మల్లయ్య స్పందించి సేవ కార్యక్రమాలునిర్వహిస్తున్నారు..ఈ కార్యక్రమాలలో భాగంగా పెద్దూరి అశోక్ కుటుంబానికి.... పాలకుర్తి మండల కేంద్రంలో పద్మశాలి కులస్తుడు పెద్దూరి అశోక్ గత సోమవారం అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను శనివారం పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమ మల్లయ్య పరామర్శించి 50 కిలోల బియ్యం అందించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. జంపాల మహేందర్ కుటుంబానికి.. పాలకుర్తి మండల కేంద్రంలో నాయి బ్రాహ్మణ కులస్తుడు జంపాల మహేందర్ గత సోమవారం అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను శనివారం పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమ మల్లయ్య పరామర్శించి 50 కిలోల బియ్యం అందించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమ్మగాని నాగన్న, (రిటైర్డ్) డా. గద్దల యాకసోమయ్య, డా. మార్గం లక్ష్మీ నారాయణ, ఎడవెల్లి సుభాష్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి సునీల్ మహాజన్, గాదెపాక శ్రీధర్, గాదెపాక రాములు, యాటల ప్రేమ్జీత్, జంపాల కృష్ణ, ముక్కెర సోమయ్య , జంపాల సోమేశ్వర్, మృతుల కుటుంబసభ్యులు పెద్దూరి ఆనంద్, పెద్దూరి రమేష్, పెద్దూరి ఆదిత్య, పెద్దూరి అభిజ్ఞ, పెద్దూరి మంగ, జంపాల సోమయ్య, వీరమ్మ, శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

## రైతు పై ఎలుగుబంటి దాడి

పాలకుర్తి నవంబర్17 (తెలంగాణ పత్రిక):జనగామ జిల్లా పాలకుర్తి మండలం అయ్యగారిపల్లి గ్రామ శివారు రేగులగడ్డకు చెందిన రైతు ముస్కు నారాయణ ఆదివారం తెల్లవారు జామున తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్తున్న సమయంలో ఎలుగు బంటి ఒక్కసారిగా దాడి చేయటంతో తలపై భాగంలో తీవ్రంగా గాయాలై ప్రాణాపాయ స్థితిలో ఉండడంతో వెంటనే ఎంజీఎం ఆసుపత్రి వరంగల్ కి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఎలుగుబంటి చుట్టుపక్క గ్రామాల పరిసరాలలో గత కొద్ది రోజులుగా తిరుగుతుండడంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు.



## జిల్లాలో తుంబూరు దయాకర్ రెడ్డి పర్యటన

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 17): పలు వివాహాది శుభకార్యాక్రమలకు. హాజరుఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి జిల్లాలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా చింతకాని మండలం రామకృష్ణాపురంలో కన్నెబోయిన నాగేశ్వరరావు గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. ముదిగొండ మండలం న్యూలక్ష్మీపురం, పమ్మి గ్రామాల్లో, బోనకల్ మండలం చిరునోముల, మధిర మండలం వంగవీడు, నిదానపురం గ్రామాల్లో, ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి, ఖమ్మం నగరంలోని ఎంబీ గార్డెన్స్ లో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్తీకమాస వనసమారాధన వేడుకలో పాల్గొన్నారు.లి



## 7వ తేదీ నుండి 15 వ వరకు మల్లి మల్లన్న జాతర మహోత్సవం



తెలంగాణ పత్రిక నవంబర్ 17 జహీరాబాద్ న్యాల్కల్ సందర్భంగా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది జాతర కార్యక్రమాలు 7వ తేదీ ఉదయం అభిషేకం సాయంత్రం మల్లన్న లగ్నం రాత్రి భజన ప్రతిరోజు ఉదయం అభిషేకం అన్నదానం భజన ఏర్పాటు చేయడం జరుగుతుంది 14 వ తేదీ బోనాల కార్యక్రమం సాయంత్రం గ్రామం నుండి మల్లన్న గట్టుకు బోనాలు ప్రతి ఇంటి నుంచి 15వ తేదీ ఉదయం 5 గంటలకు పల్లకి సేవ ఊరేగింపు గ్రామంలో ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు మారుతి భూమారెడ్డి మాజీ ఎంపీటీసీలు శివ నంద శ్రీపతి జగన్నాథ్ ఆత్మ మాజీ కమిటీ డైరెక్టర బడక రాజు మాజీ వార్డ్ సభ్యులు సిద్ధారెడ్డి గొర్ల పెంపకం దారుల సహకార సంఘం చైర్మన్ దశరథ్. గ్రామ పెద్దలు భీమన్న మారుతి ఆలయ కమిటీ సభ్యులు వైద్యనాథ్ ప్రతాప్ రెడ్డి మహేష్ బాలాజీ గౌడ్ తదితరులు పెద్దలు యువకులు పాల్గొన్నారు

## మిడ్ మానేరు బాధితులకు ఇందిరమ్మ ఇళ్లు



బోయినిపల్లి, తెలంగాణ పత్రిక నవంబర్ 17: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మిడ్ మానేరు రిజర్వాయర్ నిర్వాసితులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 4696 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రాజెక్టులో మొత్తం 10683 కుటుంబాలు నిర్వాసితులు కాగా ఇప్పటికే 5987 మంది లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించారు. మిగిలిన వారికి తాజాగా ఇళ్లు మంజూరు చేశారు.

## పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా సారయ్య నియామకం




పాలకుర్తి నవంబర్17(తెలంగాణ పత్రిక):జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని గూడూరు గ్రామానికి చెందిన మాచర్ల సారయ్యను తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమించగా, హైదరాబాద్ లో జరిగిన పద్మశాలి సంఘం సమావేశం లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకంటి రాజకుమార్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు..

## 71వ అఖిల భారత సహకార వారోత్సవాలు




సుల్తానాబాద్, నవంబర్–17 (తెలంగాణ పత్రిక): సుల్తానాబాద్ మండల కేంద్రంలోని పిఏసియస్ లో 71వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా రైతులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు శ్రీగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ, సహకార సంఘాలు అభివృద్ధి చెందితేనే అందులోని సభ్యులు అభివృద్ధి చెందుతారని, సహకార సంఘం సభ్యులకు ఉపయోగపడే ఎలాంటి వ్యాపారాలు అయినా చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ యన్. వెంకటేశ్వర్లు, కో–ఆపరేటివ్ ఫ్యాకల్టీ వెంకటేశ్వర్లు, సంఘం పాలక వర్గ సభ్యులు పన్నాల రాములు, కూకట్ల ఓదెలు, పోచమల్లమ్మ, గెల్లు పద్మ, సంఘ కార్యదర్శి బూరుగు సంతోష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అప్పల తిరుమల,సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఏడు సిమెంట్ చేర్లు ఏర్పాటు చేయడం

తెలంగాణ పత్రిక నవంబర్ 17 జహీరాబాద్ పరిధిలోని మల్గి గ్రామంలో 6వ వార్డ్ మాజీ వార్డ్ సభ్యులు జట్గొండ మహాదేవి 7వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలు వేసే నివాళులర్పించడం జరిగింది అదేవిధంగా ఏడవ వర్ధంతి సందర్భంగా ఏడు సిమెంట్ చేర్లు ఏర్పాటు చేయడం జరిగింది వివిధ స్థలంలో మహాత్మా బొంగొండేశ్వర్ మందిర్ మెహబూబ్ సుభాని దర్గాహ్ పాండురంగ మందిర్ బేతాళ స్వామి సాయిబాబా మందిరం శ్రీ నవనాథ సిద్దేశ్వర ఆలయం శ్రీ మల్గి మల్లన్న ఆలయం దగ్గర ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి యువజన నాయకులు వినోద్ దత్తు మారుతి నగేష్ సునీల్ మహేష్ సాయినాథ్ జట్గొండ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# నవదుర్గ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

## కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్, మాజీ జెడ్పీ చైర్మన్






జగిత్యాల పట్టణం నవంబర్17(తెలంగాణ పత్రిక):పట్టణంలోని నవదుర్గా పీఠ క్షేత్రంలో వైభవంగా నూతన ఆలయ నిర్మాణానికి కార్యక్రమం అంగరగవైభవంగా శ్రీమాన్ నంబి వేణుగోపాల చార్య కౌశిక ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు చేసి శంఖుస్థాపన నిర్వహించారు.శనివారం రాత్రి 9:32 నిం" లకు గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవచనం, నవగ్రహ మండప పూజ ,ప్రధాన కలశ పూజ ప్రారంభించారు. ఆలయ నిర్మాణం ఆదివారం ఉదయం 8:40 శంఖుస్థాపన చేశారు. ఆలయ పరిసరాల్లో భక్తులు, మహిళల అమ్మవారి నామస్మరణతో క్షేత్రం భక్త జన సంద్రంతో మార్మోగింది.జిల్లా కేంద్రంలో నవదుర్గా సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో గోవిందుపల్లిలో గత 29 ఏళ్లతరబడి కళగా ఉన్న ఆలయ నిర్మాణం నేడు ఆలయ నిర్మాణం చేపట్టాలనే సత్సంకల్పంతో భక్తులు భాగస్వామ్యంతో అమ్మవారి ఆలయ నిర్మాణానికి భక్తులు, దాతల సహకారంతో చేపట్టేదుకు ముందుకు వచ్చామన్నారు. అమ్మవారి ఆలయాన్ని కృష్ణశిలలతో నవదుర్గా పీఠ క్షేత్రం శతాబ్దాల పాటు మన్నిక ఉండేలా తరతరాలుగా నిలిచిపోయే పీఠ క్షేత్ర నిర్మాణం చేపడుతున్నట్లు నవదుర్గా సేవా సమితి ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు.అమ్మవారి ఆలయ అభివృద్ధిలో భక్తులు, దాతలు భాగస్వామ్యం కావాలనే సంకల్పంతో స్వయంగా శంఖుస్థాపన కార్యక్రమంలో ముత్యం,రాగి నాణెం వేసేందుకు తొలి అడుగు వేయించారు.జిల్లా కేంద్రంలో అమ్మవారి ఆలయ నిర్మాణం ఎన్నో యేండ్ల కళ భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుబోతుందని నవదుర్గా పీఠ క్షేత్రం అద్భుతమైన దివ్య క్షేత్రంగా అభివృద్ధి చేయడానికి తొలి అడుగు పడనుందని శ్రీమాన్ నంబి వేణుగోపాల చార్య కౌశిక అన్నారు.

**ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి**

**మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్**

నవదుర్గా పీఠ క్షేత్రం ఆలయ నిర్మాణ అభివృద్ధిలో భక్తులు , ప్రజలు భాగస్వామ్యం కావాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జిల్లా కేంద్రంలో నవదుర్గా పీఠ క్షేత్రం గోవిందు పల్లి అమ్మవారి ఆలయ నిర్మాణంలో ముత్యం, పగడం, రాగి నాణెం వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ప్రతి ఒక్కరూ భక్తిభావంతో ఉండాలి**

**మాజీ జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్**

ఆధ్యాత్మికత విరజిల్లే విధంగా అందరి సహకారంతో నవదుర్గా పీఠ క్షేత్రం ఆలయ నిర్మాణం సాగుతుందన్నారు. జిల్లా కేంద్రంలో నవదుర్గా పీఠ క్షేత్రం గోవిందు పల్లి అమ్మవారి ఆలయ నిర్మాణంలో ముత్యం, పగడం, రాగి నాణెం వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ జిల్లా జెడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూ, భక్తుల ఆధ్యాత్మిక శోభ విరాజల్లుతున్నా అమ్మవారి ఆలయ శంకుస్థాపన చేయడం అభినందనీయమని హర్షం వ్యక్తంచేశారు. పీఠ క్షేత్రంలో అనంతరం అన్న దాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బ్రమ్మ శ్రీ తిగుల్లవిష్ణు శర్మ , మృత్యుంజయం, సాంబయ్య శ్రీమాన్ నంబి వాసుదేవ చార్య కౌశిక, భారత్, భక్తులు, నవదుర్గా సేవా సమితి ట్రస్ట్ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం కౌన్సిలర్ కోలగాని సత్యం ప్రేమలత, తదితులున్నారు

# వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి







నవంబర్, 17 గద్వాల్ (తెలంగాణ పత్రిక) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండల కేంద్రానికి చెందిన కేశవరెడ్డికుమార్తె ( మానస %ఔవసం% ఉమాకాంత్ రెడ్డి ) ల వివాహ వేడుకకు "సి ఎస్ బి కళ్యాణ మండపం జమ్మిచేడు గద్వాలనందు హాజరై నూతన వధూవరులకు తలంబ్రాలు వేసి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఈనెల 20న వేములవాడలో సీఎం రేవంత్ పర్యటన



వేములవాడ నవంబర్ 17 తెలంగాణ దినపత్రిక రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో ఈ నెల 20న సీఎం రేవంత్ రెడ్డి పర్యటించను న్నారు.ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ ఏర్పాట్లను మంత్రి పొన్నం ప్రభా కర్, పర్యవేక్షణలో ఏర్పాటు చేస్తున్నారు. సిఎం సందర్శించే చైర్మన్ గెస్ట్ హౌజ్ ,శంఖు స్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసే ప్రాంతాలను పరిశీలించారు.ఆలయ పరిసరాలు శుభ్రంగా ఉండాలని ఆదేశించారు. సమావేశం జరిగే హాల్‌లో విద్యుత్ ఇబ్బందులు అదేవిధంగా మైక్ సౌండ్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారు లను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించే ఎన్టీఆర్ అతిథి గృహంలో మార్పులు చేయాల్సిన అంశాల పై పలు సూచ నలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతా లపై ప్రత్యేక బద్రత చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ ని కోరారు మంత్రి పొన్నం ప్రభాకర్.

# బైక్ షోరూం ప్రారంభించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ...



రాయికల్ నవంబర్ 17(తెలంగాణ ప్రతిక)రాయికల్ పట్టణ కేంద్రంలో అయోధ్య మాజీ ఎంపీటీసీ గంగాధర్ ఎలక్ట్రానిక్ బైక్ షోరూం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యాన్ని పెట్రోల్ ధరలను పరిగణలోకి తీసుకొని వాహన దారులు ఎలక్ట్రికల్ వాహనాల వైపు ఆలోచించి కొనుగోలు చేస్తున్నారు ఎలక్ట్రికల్ బైక్ వాడే వారి సంఖ్య పెరుగుతుంది వాహన సేవ దారులకు సర్వీస్ తో పాటు ఛార్జింగ్ పాయింట్ ఏర్పాటు చేయా లని షోరూం యాజమాన్యానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సూచించా రు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు గోపి రాజిరెడ్డి , మహేందర్ గౌడ్ , రమేష్, షకీర్ , మహిపాల్ రెడ్డి , గంగాధర్ , రా కేష్ , దివాకర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# మండల పూజలో నాల్గోవ రోజు మహా అన్నదానం





నర్సంపేట నవంబర్ 17( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట పట్టణం యందు ఆది వారం17 నవంబర్ 2024 శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్ నర్సంపేట ఆలయ ప్రాంగణం యందు వ్యవస్థాపక చైర్మన్ సేవ రత్న అవార్డు గ్రహీత కీర్తిశేషులు శింగిరికొండ రామాంజనేయులు గుప్తా ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు కమిటీ బృందం కార్యనిర్వహణలో మహా అన్నదానంలో దాతలుగా చెన్నూరు చంద్రమౌళి సుమతి కూతురు పెళ్లి సందర్భంగా లక్ష్మీప్రసన్న లక్ష్మణ్ కొనుగోతు బాలకృష్ణ సంధ్యారాణి తేజస్విని సాన్విక్ లు ఆలయం అర్చకులు పూజా విధానంలో అధ్యక్షుల చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి స్వామివారి అభిషేకంలో పాత్రులు అయి పూజలు నిర్వహించగా స్వామివారి నైవేద్యం దాతలు శిరస్సుపై ధరించి శరణు ఘోష తో జ్యోతులు వెలిగిస్తూ మాలదార స్వాములకు నైవేద్యం సమర్పించగా అన్నదాత సుఖీభవతో భక్తులు ఆలయంలో మహానదం ఘనంగా నిర్వహించడం జరిగింది.పాల్గొన్న వారు చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు సైఫ సురేష్, చింతల కమలాకర్ రెడ్డి దొడ్డ రవీందర్ గుప్తా,మాదారపు చంద్రశేఖరం గుప్తా, శ్రీరామ్ ఈశ్వరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, రాజశేఖర్, శ్రీరాముల శంకరయ్య దొడ్డ వేణు మల్యాల రాజు తో పాటు ఆలయ గురుస్వాములు అర్చకులు గుమస్తా దేశి రాము, శ్రీధర్, మర్రి రాజు మాలదార స్వాములు భక్తులు పాల్గొన్నారు.

# నింబచలంను దర్శించుకున్న జిల్లా జడ్జ్ సునీతా...

### శ్రీలక్ష్మి నర్సింహాస్వామికి ప్రత్యేక పూజలను చేసిన ప్రధాన న్యాయమూర్తి..



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 16భీమ్ గల్ మండలంలోని నింబచలం (లింబాద్రి గుట్ట)పుణ్య క్షేత్రంను ఆదివారం జిల్లా జడ్జ్ కుంచలసునీతా ఆదివారం దర్శించుకొన్నారు. జిల్లా అడిషనల్ జడ్జ్ వేముల దీప్తితో కలిసి గర్భలయంలోని శ్రీలక్ష్మి నర్సింహాస్వామికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త నంబి పార్థసారథి వారిని సాధారంగా ఆహ్వానించి సంకల్పం చేసి వారికి హారతి, ఆశీర్వచనంలను అందించారు. అనం తరం వారికి తీర్థ ప్రసాధాలను అందజేసిన శేష వస్త్రంతో సత్కరించారు. వారి వెంట భీమ్ గల్ సీఐ నవీన్, ఎస్సై మహేష్ లు ఉన్నారు.

# ఇనుగుర్తి-ఫ్రెండ్స్ వెల్ఫేర్ కమిటీ ఎన్నిక



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 17: మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రం వద్ది రాజు నారాయణ పార్క్ లో ఆదివారం ఫ్రెండ్స్ వెల్ఫేర్ కమిటీ ఎన్నుకున్నారు.అధ్యక్షులు గా జాటోత్ హరిచంద్, ప్రధాన కార్యదర్శి మామిడి శోభన్, ఉపాధ్యక్షులు మలిశెట్టి రవి,కూటి కంటి మధు గౌడ్,మట్టపల్లి అశోక్, కోశాధికారి పింగిలి ప్రభాకర్, గౌరవ అధ్యక్ష-సలహాదారులుగా లింగాల నరసయ్య,బైరు అశోక్ గౌడ్ లను ఎన్నుకున్నారు.సహాయ కార్యదర్శులు సుంకరి రవి, గుగులోత్ నరేందర్, కార్యవర్గ సభ్యులుగా లకావత్ సంతోష్, మలిశెట్టి శోభన్, నూనవత్ బాలు, బానోత్ రామన్న,ఎండి రహీం, ఆడిట్ సభ్యులుగా శ్రీరామ్ చందర్, ఎండి పాష లను ఏకగ్రీవంగా ఎంపిక చేసుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు హరిచంద్ మాట్లాడుతూ.. కష్టసుఖాలలో ఒకరి కోసం అందరూ అందరి కోసం ఒకరు స్ఫూర్తితో ఆర్థిక అభివృద్ధి కోసం సహకరించుకోవడం మా ప్రాధాన్యత అన్నారు. కార్యక్రమంలో 50 మంది ఫ్రెండ్స్ పాల్గొన్నారు.

# నూతన జంటను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తి నవంబర్17(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండలంలోని మల్లంపల్లి గ్రామ యువజన నాయకుడు దయ్యాల అనిల్.. కవిత వివాహం శనివారం రోజు జరగగా ఆదివారం రోజు వారి ఇంటికి వెళ్లి నూతన వధూ వరు లను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.వారి వెంట పసునూరి నవీన్,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పుస్కూరి శ్రీనివాస రావు మాజీ జెడ్పిటిసి, పోశాల వెంకన్న మల్లంపల్లి బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు,భానోత్ మహేందర్ నా యక్ జిల్లా యువజన నాయకులు, లకావత్ నాగరాజు మండల యువజన నాయకులు,ఎడవెల్లి రమేష్ బీఆర్ఎస్ పార్టీసీనియర్ నాయకులు ,మల్లేష్,శ్రీశైలంతదితరులు పాల్గొన్నారు .

# సివిల్ సప్లస్ హమాలీల పెంచిన రేట్ల జీవోను వెంటనే విడుదల చేయాలి

### - గుంపెల్లి మునీశ్వర్ సివిల్ సప్లై హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు



నర్సంపేట నవంబర్ 17( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట పట్టణం యందు సోమవారం 18 నవంబర్ 2024 రోజున ఉదయం సివిల్ సప్లైస్ గోదాం ప్రాంగణం యందు హమలి కార్మికుల రేట్ల పెంపు పై జీవోను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర అధ్యక్షులు గుంపల్లి మునీశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తదుపరి మాట్లాడుతూ.. సివిల్ సప్లై హమాలీ కార్మికులకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి రేట్లో ఒప్పందం ప్రభుత్వంతో చేసుకునే ఆనవాయితీ ఉంటుంది కానీ ఒప్పందం అయ్యి తొమ్మిది నెలలు అయినా రేట్లో ఒప్పందం చేయక కార్మికులను శ్రమ దోపిడీకి గురిచేస్తుంది జేఏసీ ఆధ్వర్యంలో కమిషనర్ ముందు అక్టోబర్ 3 2024 నూతన రేట్ల ఒప్పందం చేసుకొనడం జరిగింది క్వింటాను 29 బైలు మరియు బోనస్ 7500 సీట్ బాక్స్ 900 బట్టల కుట్టుకూలీ 1600 హమాలీలకు ఇన్సూరెన్స్ వర్తింపచేయడం జరిగిందని ఇప్పటికి వరకు జీవోను విడుదల చేయలేదు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఈనెల 30 నవంబర్ వరకు జీవో విడుదల చేయని పక్షాన రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల పాయింట్ల దగ్గర గతంలో మాదిరిగా సమ్మెకు వెళ్లడం జరుగుతుందని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మిడ్ మానేరు నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లుమంజూరు.



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 17): రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మిడ్ మానేరు భూ నిర్వాసితులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుభ వార్త చెప్పింది. నవంబర్ 20వ తేదీ బుధవారం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ పట్టణంలో పర్యటిస్తున్న సందర్భంగా మిడ్ మానేరు భూ నిర్వాసితులకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. మిడ్ మానేరు ముంపు గ్రామాల నిర్వాసితులకు 4696ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఈరోజు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టులో మొత్తం 10683 కుటుంబాలు నిర్వాసితులు కాగా ఇప్పటికే 5987 మంది లబ్ధిదారులకు ఇల్లు కేటాయించడం జరిగింది. మిగిలిన వారికి తాజాగా ఇండ్లు మంజూరు చేయడంతో ముంపు గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# సోమవారము ప్రజావాణి రద్దు

నవంబర్, 17 గద్వాల్ తెలంగాణ పత్రిక:నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్ 3 పరీక్షలు నిర్వహించనున్నందున 18వ తేదీన సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని జోగులాంబ గద్వాల్ జిల్లాలో రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు అందరూ గ్రూప్- 3 పరీక్షల నిర్వహణలో ఉంటారని అందువల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులు తీసుకొని దూర ప్రాంతాలను నుండిపడకాకూడదని తెలిపారు.



# లెజెండరీ,ఎక్సలెన్సీ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం



జగిత్యాల జిల్లా నవంబర్ 17(తెలంగాణ ప్రతిక): భారతదేశ మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సమాజంలోని ప్రతీ రంగంలో నిత్యం అనేక మంది చేస్తున్న నిస్వార్థ సేవలకు గుర్తింపుగా లెజెండరీ, ఎక్సలెన్సీ అవార్డులను అందజేసి మరింత ప్రోత్సహించే ప్రధాన లక్ష్యం తో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎస్.సరోజనమ్మ తెలిపారు.ఈ సందర్భంగా సరోజనమ్మ మాట్లాడుతూ సామాజిక సేవలో పేరుగాంచిన పలువురు ప్రముఖుల పేర్లతో సామాజిక సేవకులు, ఎన్జీఓలు , పారిశ్రామిక వేత్తలు, నాయకులు,సంఘసంస్కర్త లు, రచయితలు, డైరెక్టర్లు, డాక్టర్లు , వివిధ కళాకారులు, విద్య, వైద్య, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, జ్యోతిష్య వాస్తు నిపుణులు, సినీ ఆర్టిస్టులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రికల్ మీడియా తదితర రంగాలకు చెందిన వారిని ఆహ్వానిస్తూ అందులో సుమారు మూడు వందల మంది విశిష్ట వ్యక్తులను ఎంపిక చేసి భారతదేశ మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం 93వ జయంతి, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని లెజెండరీ, ఎక్సలెన్సీ అవార్డులతో హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సినీ హీరోలు సుమన్, భాను చందర్, సమీర్, హీరోయిన్ గీతా సింగ్, జబర్దస్త్ చిట్టి బాబు వారి చేత అవార్డు గ్రహీతలను ఘనంగా సత్కరించుకొని ఉన్నారు. ఆసక్తిగల వారు ఈ పురస్కారాల కోసం తమ అర్హతలను పూర్తి వివరిస్తూ ఈ నెల 20 లోగా దరఖాస్తు చేసుకోవాలని , పూర్తి వివరాలకు మొబైల్ నెంబర్ 6302908528 సంప్రదించాలని ఆర్గనైజర్ డాక్టర్ సరోజనమ్మ కోరారు.

## మరోసారి దాతృత్వం చూపించిన బిజెపి దూలం కళ్యాణ్




గంగాధర తెలంగాణ పత్రిక నవంబర్ 17: గర్శకుర్తి గ్రామంలో గజిబిన్ కార్ లక్ష్మణ్ మరణించారు వారి కుటుంబ సభ్యులు దూలం కళ్యాణ్ కి ఫోను చేసి విషయం తెలుపగా వారికి ఫ్రీజర్ బాక్స్ బూరుగుపల్లి గ్రామంలో ఉంది అని చెప్పగా వారు అక్కడికి వెళ్లి ఫ్రీజర్ బాక్స్ ను తీసుకోవడం జరిగినది ఇలాగే గంగాధర మండలం లోనీ ఎవరు మరణించిన వారికి అవసరం ఉంటే ఉచితముగా ఫ్రీజర్ బాక్స్ అందిస్తున్నాము మండలంలో లిరెండు ఫ్రీజర్ బాక్స్ లు అందుబాటులో ఉన్నవి వాటిని వినియోగించుకోగలరు అని వారు తెలిపారు

## గంగాధర లో హిజ్రాల సందడి





గంగాధర మండలం. తెలంగాణ పత్రిక.నవంబర్ 17. కరీంనగర్ జిల్లా గంగాధర మండల కేంద్రంలోని శ్రీ శుభమస్తు గార్డెన్ లో జరిగిన కొడిమ్యాల మండలం కొండాపూర్,బొల్లెం చేరువు గ్రామనికి చెందిన భైరి నరేష్,రామడుగు మండలానికి చేందిన సమత పెళ్ళిలో హిజ్రా లు సందడి చేశారు.సరదాగా కాసేపు ఫోటోలకు ఫోజులు ఇచ్చారు. మేము కూడా మనుషులమే మమ్మల్ని కూడా గుర్తించాలని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. వధూవరులను ఆశీర్వదిస్తూ, ఆట పాటలతో అరగంట కు పైగా అలరించారు.

## వివాహ వేడుక లో పాల్గొన్న మాజీ కార్పొరేషన్ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్



తెలంగాణ పత్రిక నవంబర్ 17 జహీరాబాద్ పట్టణంలోని పివిఆర్ గార్డెన్ హాల్ లో హుగ్గేల్లి మాజీ సర్పంచ్ ప్రస్తుత మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిషన్ రాథోడ్ కుమార్తె వివాహ వేడుక లో పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేషన్ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ గారు వారితో పాటు కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ కుతుబుద్దిన్ మహమూద్ తాజుద్దీన్ మాజీ సర్పంచ్ ముల్లాని మాజీ ఎంపిటిసి శంకర్ పటేల్ మాజీ కౌన్సిలర్ మోతిరాం రాములు నేత జాంగిర్ బిజి సందీప్ అక్రమ్ నవీద్ తదితరులు ఉన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల వరకు తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తాం- మోతె రాజిరెడ్డి టీడీపీ వేములవాడ నియోజకవర్గ అడ్ హాక్ కమిటీ సభ్యులు

సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 17:తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు %ు% ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు 2024-2026 సంవత్సరానికి గాను సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఈరోజు వేములవాడ నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రారంభించినా వేములవాడ నియోజకవర్గ అడ్ హాక్ కమిటీ సభ్యులు మోతె రాజిరెడ్డి, గడ్డం రణధీర్ రెడ్డి.

ఈ సందర్భంగా మోతె రాజిరెడ్డి మాట్లాడుతూ ఆనాడు1982 లో అన్న ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల రాజకీయ అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ స్థాపించారని ప్రజలకు ఎన్టీఆర్ ,చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయాంలో ఎన్నో పథకాలను అందించి అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల వరకు వేములవాడ నియోజకవర్గంలో అత్యధిక సభ్యత్వాలను చేపించి పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బైరగొని ప్రవీణ్ గౌడ్, ఆరే మల్లేష్ తదితరులు పాల్గొన్నారు....



# 19న సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటనను విజయవంతం చేయాలి

### -పార్టీ శ్రేణులకు, నాయకులకు పిలిపించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి
### -సీఎం సభకు భారీ జనసమీకరణ చేయాలి



హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 17 (తెలంగాణ పత్రిక) 19న తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన, హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహిస్తున్న మహిళా సదస్సు బహిరంగ సభను దిగ్విజయం చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజకవర్గ ప్రజలకు పిలుపు నిచ్చారు. ఘనపూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలాల వారీగా నియమించిన ఇన్‌చార్జీలు, స్థానిక కాంగ్రెస్ ముఖ్య నేతలతో ఎమ్మెల్యే సమావేశమై పలు అంశాలపై చర్చించారు. నియోజకవర్గం నుండి పదివేల మందిని సభ స్థలికి చేరే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా కొనసాగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటి బడ్జెట్లో రైతుల కోసం రూ. 72000 కోట్లను కేటాయించగా ఇప్పటికే రూ. 18 వేల కోట్లతో రుణమాఫీ చేశామని, మిగిలిన 13 వేల కోట్లు డిసెంబర్ వరకు విడుదల చేస్తామన్నారు. రైతు భరోసాను కూడా త్వరలోనే ఇస్తామని చెప్పారు. ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 రైతుల ఖాతాలో జమచేస్తున్నామన్నారుకాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారెంటీలను అమలు చేశామని తెలిపారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే వంట గ్యాస్, రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై బిజెపి కాంగ్రెస్ పార్టీలు సభ్యత సంస్కారం లేకుండా రాజకీయ అక్కస్సుతో మితి మీరిన విమర్శలు చేస్తున్నాయంటు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,,,



తెలంగాణ పత్రిక: పానుగల్ మండలం ప్రతినిధి: ఈరోజు పానుగల్ మండలంలో వివిధ గ్రామాలలో కేతేపల్లి గ్రామంలో రాజ్ కుమార్ ,, రాజేశ్వరి , చిక్కేపల్లి గ్రామంలో .. ముంత అశోక్ కుమార్ ..అర్చన .. కుందేళ్ళ మహేష్ యాదవ్.. లక్ష్మి.. మాదరావుపల్లి గ్రామంలో.. మండ్ల సాయి కృష్ణ .. నందిని ..జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పానుగల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. టిడిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి. వనపర్తి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్ . మాజీ ప్రజా ప్రతినిధులు వెంకటేష్ నాయుడు. కేతేపల్లి రవి. క్లాస్ 1 కాంట్రాక్ట్. తిరుపతయ్య సాగర్ . నాయకులు ముంత భాస్కర్ యాదవ్.రామయాదవ్. వెంకట యాదవ్. జూపల్లి యువసేన నాయకుడు విష్ణు. నరసింహ్మ రెడ్డి. రాముచందర్.జన్న నాయుడు. చిన్న హనుమంతు. బీరయ్య. శ్రీకాంత్. డబ్బ వెంకటయ్య. మల్లి. రాజు. వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు.కాంగ్రెస్ పార్టీ నాయకులు.జూపల్లి యువసేన నాయకులు. కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

## అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టం తేవాలి

### పెరిగిన ధరలగలుగునంగా కార్మికుల వేతనాలు పెంచాలి

### - ఏ, ఐ, ఎఫ్, టి, యు (న్యూ) రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోదెమ్ మల్లేశం,



నర్సంపేట నవంబర్ 17(తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండల కేంద్రంలోని శ్రీనివాస రైస్ మిల్ వద్ద సంఘం నాయకులు చిన్న పెళ్లి పోశాలు అధ్యక్షతన జరిగిన కానాపురం ఏరియా మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ సమావేశం లో హమాలీ కార్మికులను ఉద్దేశించి ఏ. ఐ.ఎఫ్.టి.యు (న్యూ) రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోదెమ్ మల్లేశం ఈ క్రింది విధంగా మాట్లాడటం జరిగింది. దేశంలో రాష్ట్రంలో అసంఘటిత రంగంలో కోట్లాది మంది కార్మికులు పని చేయడం జరుగుచున్నది. ఆ అసంఘటిత రంగంలో పనిచేయుచున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కావటంలేదు, పనిచేసే ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కానీ, యాజమాన్యాల ద్వారా కార్మికులకు ఎలాంటి సౌకర్యాలు లేకుండా శ్రమదోపిడికి గురి కావడుతున్నారు. ఈ అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టం తెచ్చి కనీస వేతనాలను అమలు చేయాల్సిన పాలకులు, యాజమాన్యాలకు, పెట్టుబడిదారి వర్గాలకు దాసోహం అంటూ అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సవరిస్తూ కార్మికుల శ్రమను మరింత దోచుకొనుట కు పాలకులు అవకాశం కల్పిస్తున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ఒక దిక్కు కరోనా వైరస్ మూలంగా కోట్లాది మంది కార్మికులు తమ ఉపాధిని కోల్పోయి. చేస్తామన్న పనులు లేక ఆకలితో అలమటిస్తూ ఉన్నప్పటికీ ఆ కార్మికులను పాలకులు ఆదుకోకుండా రోడ్లపై వదలేసి మరింత దుర్భరమైన పరిస్థితులను కల్పించారు. ఆ కార్మికుల యొక్క ప్రయోజనాలను కాపాడటానికి ముందుకు మాత్రం రాలేదు. అదే పెట్టుబడిదారి వర్గాలకు మాత్రం నష్టాలలో కూరుకు పోయారని అప్పులను రద్దుచేసి పెట్టుబడిదారీ వర్గాలకు, యాజమాన్యాల కి అండగా ఉన్నారు తప్ప కార్మిక వర్గ ప్రయోజనాల్ని కాపాడటకు ముందుకు రావడం లేదు. కావున కార్మిక వర్గం కేంద్ర రాష్ట్ర పాలకులు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సి అవసరం ఎంతైనా ఉన్నది. 22 డిసెంబర్ 2024లో యజమానులతో కార్మిక వర్గం చేసుకున్న గత ఒప్పందము ముగుస్తున్నందున, కార్మికుల వేతనాలను పెరిగిన నిత్యవసర వస్తువుల సరుకుల ధరలకు అనుగుణంగా పాత రేట్లపైన 50 శాతం పెంచి ఇవ్వాలి. కార్మికులకు పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు మెరుగుపరచాలి. 50 సంవత్సరములు నిండిన హమాలీ కార్మికులకు ప్రభుత్వం నెలకు 5000 రూపాయల పింఛన్ సౌకర్యం కల్పించాలి. ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలి, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడలను రద్దుచేసి గత కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలి, మరింత కార్మిక పక్షం కోసం కా ర్మిక చట్టాలను మెరుగుపరచాలి, మహిళా కార్మికులు పనిచేసే ప్రాంతాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి, మహిళా కార్మికులకు రక్షణ కల్పించాలి, పబ్లిక్ రంగ సంస్థల ప్రవేటీకరణను ఆపివేయాలి, రైస్ మిల్లులలో ధాన్యం దిగుమతికి ఉపయోగించుతున్న ప్లాస్టిక్ సంచులను నిషేధించాలి, అలాగే కార్మికులకు సమగ్రమైన చట్టం తెచ్చి కనీస వేతనాలు అమలు చేసే వరకు ఐక్యంగా పోరాడాలని కార్మికవర్గానికి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చిన్న పెళ్లి పోశన్న, పుల్లన్న, వెంకటేశ్వర్లు,కొమురయ్య, గుగ్గిళ్ళ రాజు, ఆ దొంద శ్రీను, యాకూబ్, రమేష్, యాకయ్య భూలక్ష్మి, రాణి, మంగమ్మ, రాజమ్మ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థిని -ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్.

సుల్తానాబాద్,నవంబర్-17 (తెలంగాణ పత్రిక) : ఈనెల 14 గురువారం కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఎస్ జి ఎఫ్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో జరిగిన 17 సంవత్సరాల బాలికల బేస్ బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థిని పి లిఖిత ఈ నెల 17,18వ తేదీలలో నిర్మల్ జిల్లా జరిగే రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మా పాఠశాల విద్యార్థిని రాష్ట్రస్థాయికి ఎంపికవడం చాలా హర్షనీయమని, లిఖితను అభినందించారు.క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, కేవలం చదువుతోనే కాకుండా క్రీడల్లో సైతం అత్యుత్తమ ప్రతిభ కనబరిస్తే ఉన్నత ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందని అన్నారు.



## మతిపోయి మాట్లాడుతున్న కేటీఆర్ మండల అధ్యక్షులు నవీన్



చేగుంట నవంబర్ 17 (తెలంగాణ పత్రిక): చేగుంట మండల కేంద్రంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నవీన్ ఆదివారం పత్రిక సమావేశంతో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వాక్యాలు చేస్తున్నారు, కేటీఆర్‌కి మతిభ్రమించింది, అందుకే ఆయన ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారన్నారు, ఇప్పటికైనా కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఆశితుచి మాట్లాడితే మంచిది లేని పక్షంలో మిమ్మల్ని పిచ్చి ఆసుపత్రికి తరలిస్తామని ఆయన హెచ్చరించారు, ఇప్పటికైనా సీఎంపై త వృదు మాటలు మాట్లాడితే సహించమని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మండల జనరల్ సెక్రెటరీ కొండి,శ్రీనివాస్, మహేష్, ఎస్సి సెల్ అధ్యక్షులు నర్సిములు, ఎస్టీ సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వినర్ మోహన్ నాయక్, సీనియర్ నాయకులు కాషాబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదలకు అండగాసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



ఎల్లారెడ్డిపేట, తెలంగాణ పత్రిక నవంబర్ 17:ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అంటే సతీష్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కదిరే శ్రీనివాస్ గౌడ్. మండల్ బీసీ సెల్ అధ్యక్షులు అన్నవేని రవి. మొగుళ్ళ మధు. గుంటి ఆగయ్య. కానాపురం. అంజయ్య. గుర్రం మహేష్ కట్రోజులవ్. లక్ష్మణ్. కదగగంర అంజయ్య. చేటుకూరి రాజు. రామిండ్ల శ్రీనివాస్. ఉల్లి దేవయ్య. ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు. లబ్దిదారులు .పాందెల శ్రీనివాసు 29000 రూ ,సోమరపు నర్సవ్వ 60000 రూపాయలు,ఉల్లి శ్రీనివాస్ 60000,ఉల్లి ఎల్లయ్య 40000 రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది. లబ్దిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి తెలిపారు ఈ యొక్క కార్యక్రమాల్లో పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గొల్ల కురుమ మండల యూత్ ప్రెసిడెంట్ అంజి కుర్మా



తెలంగాణ పత్రిక నవంబర్ 17 ప్రతినిధి జహీరాబాద్ ప్రతినిధి రాయికోడ్ మండల పరిధిలోని షాపూర్ గ్రామానికి చెందిన తాటిపల్లి శ్రీనివాస్ టీచర్ గారి కుమార్తె వివాహ వేడుకలు పాల్గొనడం జరిగింది కురుమ సంఘం రా యికోడ్ మండల యువత అధ్యక్షులు అంజి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి రవి అబ్బుల్ సిద్దు తదితరులు పాల్గొనడం జరిగింది

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత బిపి డయాబెటిక్ పరీక్షలు

ఎల్లారెడ్డిపేట, తెలంగాణ పత్రిక నవంబర్ 17 :లయన్స్ క్లబ్ ఆఫ్ ఎల్లారెడ్డిపేట మండలంలోని గొల్లపల్లి గ్రామంలో మార్కండేయ టెంపుల్ వద్ద 106 మంది స్థానికులకు ఉచితంగా బిపి మరియు షుగర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగింది. 8 మంది షుగర్ ఎక్కువగా ఉన్నవారికి మరియు ఆరుగురు బిపి ఎక్కువగా ఉన్నవారికి గవర్నమెంట్ హాస్పిటల్ కు రిఫర్ చేయడం జరిగింది. షుగర్ మరియు బిపి పట్ల ప్రజలలో అవగాహన కల్పించడం జరిగింది. లయన్ మద్దిలేని లక్ష్మణ్ వెయ్యి మందికి పరీక్ష చేయడానికి సరిపడా షుగర్ కిట్లను లయన్స్ క్లబ్ కు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ నాయిని భాస్కర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ పయ్యావుల రామచంద్రం, ఇతర లయన్స్ క్లబ్ బాధ్యులు బోయిని మహాదేవ్, పాటి దేవయ్య, పెం జర్ల దేవయ్య, పెంజర్ల రవి, మద్దివేణి లక్ష్మణ్ పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలకు ఎంపికైన జశ్వంత్



చిన్నకోడూరు/ సిద్దిపేట, నవంబర్ 17 (తెలంగాణ పత్రిక): తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాల ఇబ్రహీంనగర్ విద్యార్థి పన్నీరు జశ్వంత్ రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలకు ఎంపికయ్యారు. జశ్వంత్ సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం ఇబ్రహీం నగర్ ఆదర్శ కళాశాలలో సిఇసి మొదటి సంవత్సరం చదువుతున్నాడు. గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్ లో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్లో మంచి క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి మెదక్ జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. ఎంపికైన క్రీడాకారుడు ఈనెల చివరి వారంలో మహబూబ్నగర్ జిల్లాలో జరిగే ఎస్ జి ఎఫ్ అండర్ 19 వాలీబాల్ టోర్నమెంట్ లో పాల్గొంటారు. రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన జస్వంత్ ను కళాశాల ప్రిన్సిపల్ పోష వేణి సతీష్ కుమార్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ గుండి ప్రవీణ్, ఉపాధ్యాయులు శ్రీకాంత్, నాగరాజు, చంద్రశేఖర్, శ్రీనివాస్, విజయ్, గ్రామ పెద్దలు విద్యార్థులు అభినందించారు.

## సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన

### టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ...



జగిత్యాల జిల్లా నవంబర్ 17(తెలంగాణ ప్రతిక): మెట్ పల్లి పట్టణంలోని సుజిత్ రావు నివాసం లో సీఎం సహాయ నిధి చెక్కుల ను ఆరుగురు లబ్ధిదారులకు ?2,36500 రూపాయల విలువ గల చెక్కులను టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు అందజేశారు. ఈ కార్యక్రమం లో మెట్ పల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,టీపీసీసీ ఫిషర్మాన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్,మొగిలి రాజేందర్,అమ్ముల పవన్, యండి మాజీద్,సమీర్ సర్కార్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడకలలో పాల్గొన్న గాదెల సుధారాణి రత్న ప్రభాకర్ రెడ్డి



తెలంగాణ పత్రిక: కొల్లాపూర్ మండలం ప్రతినిధి కొల్లాపూర్ మడలం మొల్లచింలపల్లి గ్రామనికి చెందినశ్రీమతి గండి చెన్నమ్మ గండి – నరసింహ ఆహ్వానం మేరకు నేడు నిహారిక – నరేష్ వివాహానికి హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆయురారోగ్యలతో.. అష్టైశ్వర్యా లతో.. సుఖసంతోషాలతో.. నిండునూరేళ్లు చల్లగాఉండాలని ఆశీర్వదించి జరిగింది

## మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన కాంటెస్ట్ కార్పొరేటర్

హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 17(తెలంగాణ పత్రిక)హన్మకొండ జిల్లా కాజిపేట మండలం 47 వ డివిజన్ డిజిల్ కాలనీ బాలాజీ నగర్ కు చెందిన వల్లెపు రవి అమ్మ వల్లెపు సాలమ్మ అనారోగ్యంతో మృతి చెందారని తెలుసుకొని ఆమె భౌతిక కాయానికి పూల మాలవేసి నివాళులర్పించి ఆ కుటుంబాన్ని పరామర్శించి న 47 వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్య వరం మధుకర్, చిన్నా, అంజి రెడ్డి, మాచర్ల శేఖర్, సమ్మయ్య, మున్నా మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఏఎన్ఎం పోస్టులు పెంచాలి, వయసు మీరిన వారికి 10 లక్షల గ్రాట్యుటీ ఇవ్వాలి

### తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి. యూసుఫ్ డిమాండ్

### -28 న కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా






రంగా రెడ్డి బ్యూరో / నవంబర్ (తెలంగాణ పత్రిక ) తెలంగాణ రాష్ట్రంలో 1931 ఏఎన్ఎం పోస్టులకు మరో 3000 పోస్టులను పెంచాలని, వయసు దాటిన వారు పరీక్ష రాయడానికి అర్హత లేకపోతే, వారికి 100% గ్రాస్ శాలరీతో పాటు రిటైర్మెంట్ సమయంలో 10 లక్షల రూపాయల లైఫ్ గ్రాట్యుటీ ఇవ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి. యూసుఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎంల రాష్ట్ర ప్రథమ మహాసభను జక్కుల పద్మా, బోయిని శ్యామల అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటగా, ఎఐటీయూసీ జెండాను రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహా ఆవిష్కరించారు. ఈ మహాసభలో యూసుఫ్ మాట్లాడుతూ, రెండవ ఏఎన్ఎం ల సమస్యలు పరిష్కరించేందుకు గతంలో ఏఐటీయూసీ సమ్మె చేసినప్పటికీ, గత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని తెలిపారు. 17 సంవత్సరాలుగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, లేకపోతే 5000 కొత్త పోస్టులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వయసు కారణంగా పరీక్ష రాయలేని వారికీ 100% గ్రాస్ శాలరీతో పాటు 10 లక్షల రూపాయల లైఫ్ టైమ్ గ్రాట్యుటీ, హెల్త్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని కోరారు. అలాగే, పీహెచ్ సి లలో 2500, యూపీహెచ్ సి లలో 5000 జనాభా మించకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి, పానుగంటి పర్వతాలు, కే రామస్వామి, సామిడి శేఖర్ రెడ్డి, సక్రు నాయక్, రామావత్ వాణి, శ్యామల, జయ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పట్టించుకోని అధికారులు స్పందించని ప్రభుత్వం



తెలంగాణ పత్రిక, కన్నాయిగూడెం నవంబర్ 17:– కన్నాయి గూడెం మండలం ఐలాపూర్ షెడ్యూల్డ్ తెగ గ్రామపంచాయితీ రోడ్డు విషయంలో ములుగు జిల్లా కలెక్టర్.ఎంఎల్ఎ. ఎస్ సి.డి ఎఫ్ ఓ.ఆర్%డ%బి డి ఈ. ఏటూరునాగారం పి ఓ గ్రామానికి రావాలి. రోడ్డు విషయంలో స్పష్టత ఇవ్వాలి గ్రామస్తులతో చర్చ నిర్వహించాలనీ డిమాండ్ చేశారు. గ్రామంలోని పెద్దమనుషులు సమావేశమై మాజీ సర్పంచ్ మల్లెల లక్షుమయ్య మీడియాతో మాట్లాడుతూ మా గ్రామానికి తార్ రోడ్డు నిర్మించాలని 60 సంవత్సరాల నుండి జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి. అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు ఇస్తున్నాము కానీ ఆ రోజు నుండి ఈ రోజు వరకు మా గూడెం ఆదివాసి ప్రజల గోడు వినే నాదుడే కరువైనారు. ఎన్నికలు రాగానే వివిధ పార్టీల రాజకీయ నాయకులు మా గ్రామానికి వచ్చి మేము అధికారం లోనికి రాగానే మీ గూడెం మౌలిక సమస్యలను పరిస్కారం చేస్తామని చెప్పి మా గుడెం ప్రజల ఓట్లు గుద్దించుకొని గద్దెలెక్కి రాజభోగమేలుతు మా గ్రామానికి రోడ్డు విషయాన్ని మరిచిపోవటం మమ్ములను కలచి వేస్తుంది. రాజ్యాలు మారిన రాజులు మారిన మా గ్రామానికి రోడ్డు రాదని తెలుసుకున్నా ఐలాపూర్ గ్రామ పెద్దలు సమావేశమై మనమే మారాలని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జన కుల గణ సర్వేను బహిస్కరించి 10 రోజులు గడుస్తున్నా స్పందించని అధికారులకు రాజకీయ ప్రభుత్వ అధికారులకు సరైన బుద్ధి చెప్పాలని సామావేశమై అధికారులు స్పందించే వరకు విడుతలవారీగా భగవాన్ బిర్సా ముండా మరియు కొమరం భీమ్ స్ఫూర్తితో ఆదిశక్తులు సమ్మాక్కా సారక్కల ఆశీసులతో మా గూడెంకి రోడ్డు నిర్మించే వరకు ఉద్యమాన్ని బలోపేతం చేసి తిరుతామని డిమాండ్ చేస్తున్నామని అదేవిదంగా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు స్పందించకుంటే మండలం, జిల్లా ముఖ్య కేంద్రాలను ముట్టడిస్తాము అవసరమైతే అమరాణ నిరాహార దీక్షలు చేస్తూ ఒక బలమైన ఉద్యమాన్ని నిర్మిస్తామని ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాము. ఆదివాసి కోయకుల పెద్దమనుషులు పటేల్ మల్లెల నాగయ్యా, సుధాకర్, రామచంద్రయ్య బాలయ్య, మల్లేష్, దొర వెంకటయ్యా, లక్షుమయ్యా, సమ్మయ్య, నర్సయ్యా. యూత్ –సమ్మయ్య సదానందం యాదగిరి, నాగేష్ రాంబాబు, కాంతారావు, లింగయ్యా, లచ్చం పెసా కమిటీ అటవీ హక్కుల కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ గుంపును సృష్టిస్తున్న పాఠశాలలు

### సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షులు, న్యాయవాది రాజలింగు మోతె



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 17 (తెలంగాణ పత్రిక):– జాతికి మూల స్తంభాల్లాంటి విద్యార్థులను తయారు చేసుకోవాల్సిన పాఠశాలలు నిరుద్యోగుల గుంపును సృష్టిస్తున్నాయని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షులు, న్యాయవాది రాజలింగు మోతె అన్నారు. ఆదివారం ప్రపంచ విద్యార్థుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లో చదవడం, రాయడం, కనీస గణిత ప్రక్రియల్లో అవగాహన లేనివారు కోట్ల సంఖ్యలో ఉన్నారన్నారు. విద్య వ్యవస్థను కార్పొరేట్ వ్యవస్థ కబ్జా చేసిందన్నారు. ధనవంతుల పిల్లలు స్టేటస్ కోసం కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుతుంటే, ఇప్పటికీ కనీస మౌలిక వసతులు, మరుగుదొడ్లు కూడా లేని నిత్య నరక కూపాలాంటి పాఠశాలల్లో, హాస్టళ్లలో పేద పిల్లలు మగ్గుతున్నారన్నారు. విద్యలో సంస్కరణలు అనగానే ఉపాధ్యాయులను దోషులుగా చూపడం సరికాదన్నారు. వారిని బోధనేతర వ్యవహారాల్లో భాగస్వామ్యం చేయడం వల్ల, జాతికి మూల స్తంభాలాంటి విద్యార్థులను నైపుణ్యం గల వ్యక్తులుగా తీర్చిదిద్దే పాఠశాలలు నిరుద్యోగుల గుంపును సృష్టిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఓరగంటి వెంకన్న, ఆసంపల్లి నరేష్, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

## అందరూ కలిసి సహకార రంగాన్ని అభివృద్ధి చేయాలి

### :రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 17:పాలకవర్గాలు, ఉద్యోగులు, అధికారులు కలిసి సహకార రంగాన్ని అభివృద్ధి చేయాలని రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి సూచించారు. 71వ అఖిలభారత సహకార వారోత్సవాల సందర్భంగా ఆదివారం నిజామాబాద్ జిల్లా ఐడీసీఎంఎస్ కార్యాలయంలో ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ అధ్యక్షతన నిర్వహించిన సహకార సంస్థలను వ్యాపార అభివృద్ధి సంస్థలుగా మార్చడంపై అవగాహన సదస్సు కార్యక్రమంలో రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సహకార రంగాన్ని అభివృద్ధి చేస్తూ ముందు తరాలకు అందించాలంటే అందరం కలిసి సంస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో కామన్ సర్వీసింగ్ సెంటర్ ద్వారా సంస్థను వ్యాపార రంగంలో ముందుకు తీసుకెళ్లకపోతే సంస్థ మనుగడకే ఇబ్బంది ఉంటుందని అన్నారు. సహకారరంగ అభివృద్ధికి అధికారులు, ఉద్యోగులు, సంఘ సభ్యులు కలిసి ముందుకు వెళ్లాలని అందరూ కంకణ బద్ధులై పని చేయాలని సూచించారు. సహకార సంస్థలు, డిసిఎంఎస్ ప్రస్తుతం వరి కొనుగోలు పై ఆధారపడి నడుస్తున్నాయని, గతంలో సహకార సంస్థలు వరి కొనుగోలు చేయకముందు ఉద్యోగుల జీతాలు తీసుకోవడానికి ఇబ్బందిగా ఉండేదని అన్నారు. భవిష్యత్తులో కూడా ఒకవేళ ఏమైనా అనివార్య కారణాలవల్ల ప్రభుత్వం వరి కొనుగోలు ఆపివేస్తే సంస్థ యొక్క ఉద్యోగుల మనుగడ ఏంటిదని అన్నారు. సంస్థ భవిష్యత్తు ఏలా ఉంటుందో ఒక్కసారి ఊహించుకొని ఇతర ఏమైనా వ్యాపారాలు చేసే అవకాశాలను ఆలోచించుకోవాలని, దానికి తగ్గ కార్యాచరణ చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా డీసీఎంఎస్ మనుగడ కొనసాగాలంటే ఎరువుల పంపిణీ ప్రారంభించాలని అన్నారు. అదేవిధంగా డిసిసిబికి ఉన్న పని మాదిరిగాని మార్కెడ్, డిసిఎంఎస్ లకు కలిపి అనుసంధానం చేసి మార్కెట్ చేసే పనులను డీసీఎంఎస్ ద్వారా కూడా చేయించాలని మార్క్ఫెడ్ ను రాష్ట్రవ్యాప్తంగా డీసీఎంఎస్ ను జిల్లా వ్యాప్తంగా కార్యాచరణ సూచించి డిసిఎంఎస్ మనుగడకు దోహదపడాలని రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి విజ్ఞప్తి చేశామని తెలిపారు. భవిష్యత్తులో సంస్థకు నష్టం వాటిల్లకుండా ఉండాలంటే దీర్ఘకాలిక ప్రాణాలికను సిద్ధం చేసుకోవాలని, ఉద్యోగులు సంతోషంగా ఉండాలంటే సంస్థ మనుగడ ముఖ్యమని మానాల అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, సహకార సంస్థల సీఈఓ లు, చైర్మన్ లు, డీసీఎంఎస్ ఉద్యోగులు అధికారులు, పాల్గొన్నారు.





## మాదక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహన



జమ్మికుంట: కరీంనగర్ నవంబర్ 17(తెలంగాణ పత్రిక)జమ్మికుంట పట్టణంలోని చాణిక్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సై గమాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలు వాడటం వల్ల పలుఅసాంఘికకార్యకలాపాలకు పాల్పడుతున్నారని,ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటానని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉన్నప్పుడే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దబ్బేట విజయ-రవీందర్ ,డైరెక్టర్లు ప్రభాకర్, శ్రీనివాస్,విజేందర్ రెడ్డి, చిరంజీవి, శివ కళాశాల ప్రిన్సిపల్ వంశీకృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సాయికృష్ణ,సతీష్ అగ్నిమాపక సిబ్బంది, అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడికి గాయాలు



రాయికల్ నవంబర్ 17(తెలంగాణ ప్రతిక):రాయికల్ పట్టణానికి చెందిన బొల్లపల్లి రాములు (54) ఆదివారం ఉదయం తాటి చెట్టు ఎక్కుతుండగా కాలుజారి ప్రమాదవశాత్తు కింద పడటంతో తీవ్ర గాయాలుఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రభుత్వ బాధితున్ని ఆదుకోవాలని కోరుతున్నారు.

## ఎస్సై రాజేష్ రెడ్డి వివాహానికి హాజరైన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట నవంబర్ 17( తెలంగాణ పత్రిక ప్రతినిధి) హనుమకొండ ఎర్రగట్టు బాలాజీ గార్డెన్లో జరిగిన చెన్నారావుపేట మండల పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తున్న రాజేష్ రెడ్డి–సృజన రెడ్డి వివాహ మహొత్సవానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.నియోజకవర్గ కాంగ్రెస్ పార్టి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి



నర్సంపేట నవంబర్ 17( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నెక్కొండ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు తోకల అనిత–రాజు గార్ల కుమార్తెల సారీ ఫంక్షన్ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి, మరియు నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, నెక్కొండ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు సంఘని సూరయ్య, అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, నెక్కొండ మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, మాజీ ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, రేగుల అశోక్, కొట్టం దేవేందర్, బండారి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 19న వరంగల్లో ప్రజా పాలన విజయోత్సవ సభ సభకు రానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



నర్సంపేట నవంబర్ 17( తెలంగాణ పత్రిక ప్రతినిధి) ఈనెల 19న వరంగల్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రజాపాలన సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నారని ఆ సభకు పదివేల మంది కార్యకర్తలు నాయకులు నర్సంపేట నియోజకవర్గం నుండి తరలి వచ్చి ఈ సభను విజయవంతం చేయాలని ముఖ్య కార్యకర్తలతో సమావేశాన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ.. ఆరు మండలాలతో పాటు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సభకు హాజరుకావాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆదివాసీల స్వయంపాలన ఏర్పాటు చేయాలి

## .జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర



వెంకటాపురం( తెలంగాణ పత్రిక) నవంబర్ 17 ములుగు జిల్లా వెంకటాపురం మండలకేంద్రం లోని ఆదివారం దానవాయిపేట గ్రామంలో ఆదివాసి యువతతో సమావేశం నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర పాల్గొని మాట్లాడుతూ మా ఊర్లో మా రాజ్యం అనే నినాదంతో పీసా చట్టం ప్రకారంగా ఐదో షెడ్యూల్ భూభాగం అంత కలిపి ఆదివాసులకు ప్రత్యేకంగా స్వయం పాలన ఏర్పాటు చేయాలని అన్నారు. ఆదివాసీ సమాజం కోసం ఆదివాసి యువకులు, ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.పార్లమెంటు చట్టమైన పీసా యాక్టును ఏజెన్సీ ప్రాంతంలో అమలు కాకుండా అడ్డుపడేది రాజకీయ పార్టీలేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివాసీలు బ్రిటిష్ హాయం నుండి ఎన్నో పోరాటాలు చేసినప్పటికీ నేటికీ ఆదివాసీలు ద్వితీయ పౌరుల గానే జీవిస్తున్నారని అన్నారు.ఆదివాసీలకు పార్లమెంటు చట్టాలు ఉన్నప్పటికీ వలస గిరిజనేతరులు ఆదివాసి చట్టాలను లాగా వాడుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అదిలాబాదు నుండి శ్రీకాకుళం వరకు విస్తరించి ఉన్న ఆదివాసి గుడాలను కలిపి ఆదివాసులకు ప్రత్యేకంగా స్వయంపాలన ఏర్పాటు చేస్తే ఆదివాసులు అభివృద్ధికి దగ్గరలో ఉంటారని లేదంటే ద్వితీయ పౌరులు గానే ఉంటారని ఆయన అన్నారు. ఆదివాసీలను అడ్డం పెట్టుకొని గిరిజనేతరులు రాజకీయంగా ఎదుగుతున్నారని అమాయకమైన ఆదివాసుల ను అడ్డుపెట్టుకొని కోట్లాది రూపాయలు దండుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఐదవ షెడ్యూల్ భూభాగంలో వలస నిరోధక చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి వలస గిరిజ నేతలు ఏజెన్సీ ప్రాంతం నుండి మైదాన ప్రాంతానికి తరలించాలని ఆయన డిమాండ్ చేశారు.ఆదివాసి గుండెల్లో పీసా గ్రామ సభలను నిర్వహించి ఆదివాసి గుడాలన్నీ కలిపి మా ఊర్లో మా రాజ్యం స్వయం పాలన ఏర్పాటు చేసుకుంటామని ఆయన అన్నారు. పీసాచట్టం,1/70 చట్టాలను షెడ్యూల్ ఏరియాలో పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివాసి నాయకులు బిర్సా ముండా పోరాట ఫలితంగా 150 సంవత్సరాల కుపీసా చట్టం అమల్లోకి వచ్చిందనిపీసా చట్టం ప్రకారంగా ఆదివాసి భూములకు రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.లేదంటే ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో చేలే పవన్ రాజు అట్టం లక్ష్మయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బల్లార్షా ఎన్నికల ప్రచారంలో మంచిర్యాల జిల్లా బిజెపి నాయకులు



బెల్లంపల్లి, అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక):త్వరలో జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బల్లార్షా బిజెపి అభ్యర్థి సుధీర్ మునగంటివార్ ను గెలిపించాలని మంచిర్యాల జిల్లా బిజెపి నాయకులు ఆదివారం మహారాష్ట్ర బల్లార్షా లో ప్రచారం నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముల్కల్ల మల్లారెడ్డి, కొయ్యల ఏమాజి ఆధ్వర్యంలో బల్లార్షా లో ఇంటింటికీ వెళ్లి బిజెపి అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందని నాయకులు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో బిజెపి సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ప్రతని రామకృష్ణ, సీనియర్ నాయకులు మున్నారాజా సిసోడియా, జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, అశోక్ వర్ధన్, రాజేశ్వర్, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, సీనియర్ నాయకులు కేశవరెడ్డి, దూది ప్రకాష్, మోహన్, తిరుపతి రెడ్డి, మల్లేష్, శ్రీనివాస్, రాములు, సుదర్శన్, నర్సయ్య, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూ వరులను ఆశీర్వదించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక ప్రతినిధి,నవంబర్17(తెలంగాణ పత్రిక)తోగుట మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన కొంగరి సాయి-శ్రావణి వివాహానికి ఆదివారం దిలాల్ పూర్ లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాయి తదితరులు పాల్గొన్నారు.

## మానవత సదన్లో ఆరోగ్య శిబిరం



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 17 ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో డిచ్పల్లిలోని మానవత సదన్లో ఆదివారం ఆరోగ్యశిబిరం నిర్వహించారు. తొమ్మిది సంవత్సరాల వయస్సు ఉన్న 54 మంది పిల్లలకి డాక్టర్ బండారు ఉష హెచ్పీవీ వ్యాక్సిన్ ఇచ్చారు. ఈ సందర్భంగా బండారు ఉష మాట్లాడారు. సదన్ పిల్లల కోసం మరిన్ని కార్యక్రమాలను చేపడుతామన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మానవత సదన్ కేర్ టేకర్ అందే రమేష్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్ష, కార్యదర్శులు సునీత జైన్, తేజస్విని, కవిత అగర్వాల్ పాల్గొన్నారు.

## రాజు-స్వర్ణ కళ్యాణం..శతమానం భవతి.. ఆశీర్వదించిన కౌండిన్య గౌడ సంక్షేమ సంఘం.



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 17: మండల కేంద్రం ఇనుగుర్తి కి చెందిన కౌండిన్య గౌడ సంక్షేమ సంఘం సభ్యులు గండు రాజు గౌడ్ కళ్యాణం స్వర్ణతో ఆదివారం అన్నారం ఫంక్షన్ హాల్ లో జరిగింది. దీనికి కౌండిన్య గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు కూటికంటి మధు గౌడ్ ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు హాజరయ్యారు.వివాహాలకు అందజేసే రూ.2500 పారితోషికం వధూవరులకు అందజేసి శతమానం భవతి అని ఆశీర్వదించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు మధు గౌడ్, వేముల శ్రీనివాస్ గౌడ్,కన్న సాంబయ్య సార్,గండు అజయ్,ఉమ్మగాని సురేందర్,వేముల వీరేష్,తాల్ల పెల్లి అనిల్, పాల సంపత్, దుబ్బాక రఘు,కూటికంటి చిన్న మధు, శ్రీను,బుర్ర సందీప్, ఉమ్మగాని దిలీప్,యుగేందర్ లు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించి ఎమ్మెల్యే

నవంబర్, 17 గద్వాల్ (తెలంగాణ పత్రిక) హైదరాబాద్ లో హైటెక్స్ హాల్ నందు నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి తనయుడు శశీధర్ రెడ్డి అక్షిత ల వివాహం వేడుకలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరు నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదిం చడం జరిగినది ముందుగా గద్వాల మండలం పరిధిలోని వీరా పురం గ్రామంలో నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన ఎమ్మెల్యే వెంటనే మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు, మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి,మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరి పంట అవశేషాలు కాల్చడం వల్ల భూమిలో సారం తగ్గిపోతుంది

-మండల వ్యవసాయ అధికారి పి. సాయి కిరణ్



వెల్గటూర్/ నవంబర్ 17 (తెలంగాణ పత్రిక) రైతులు వరి పంట కోసిన తరువాత వరి కొయ్యలను కల్చవద్దని ,దాని వల్ల భూమిలో ని సారం తగ్గి,నత్రజని,ఫాస్పరస్,పొటాషియం,కోల్పోయి పంటకు ఉపయోగపడే బాక్టీరియా,సూక్ష్మ జీవులు చనిపోయి కాలుష్యం పెరిగి మళ్ళీ వేసే పంటలో చీడ పీడ సమస్యలు ఎక్కువ అవుతాయని కావున వీటిని దృష్టి లో ఉంచుకుని రైతులు వరి కొయ్యలను కాల్చవద్దని, మండల వ్యవసాయ అధికారి పి.సాయి కిరణ్ ప్రకటనలో తెలియజేశారు.మండలంలో సుమారుగా11,914 ఎకరాల్లో వారి సాగు జరిగిందని కావున వాటిని కాల్చి పర్యావరణ నష్టం,భూసార నష్టం కలిగించొద్దని వారు కోరారు

## సదర్ ఉత్సవాలతో దద్దరిల్లిన

సదర్ ఉత్సవాలతో దద్దరిల్లిన



జహీరాబాద్ తెలంగాణ పత్రిక నవంబర్ 17 సదర్ పండుగను నిర్వహిస్తుంది దీనిలో భాగంగా ఆదివారం నిర్వహించిన సదర్ ఉత్సవాలతో సంగారెడ్డి జిల్లా దద్దరిల్లింది యాదవుల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సదర్ పండుగను యాదవులందరూ కలిసి సంగారెడ్డి జిల్లాలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లా కోలాహలంగా మారింది యాదవులందరూ కోలాటాల నడుమ ఆడుతూ పడుతూ వైభవంగా సదర్ పండుగను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేషన్ చైర్మన్ లు నిర్మల జగ్గారెడ్డి. శ్రీను యాదవ పిసిసి సభ్యులు జగ్గారెడ్డి జిల్లా అధ్యక్షులు జిల్లా కురుమ కార్యదర్శి మలేష్ యాదవ కమిటీ సభ్యులు కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ములుగు జిల్లా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక



ఏటూరునాగారం నవంబర్17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో: హాజరైన రాష్ట్ర నాయకులు భానోత్ వెంకన్న నేడు ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం టిడబ్ల్యూజేఏ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉంటూ కలం ను నమ్ముకుని జర్నలిస్టుగా కొనసాగుతున్న మిత్రులందరికీ రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను అందరికీ అందే విధంగా ఈ యూనియన్ ఏర్పాటు చేయడం రాష్ట్ర అధ్యక్షులు అన్నారు. ఆదివారం రోజున వనదేవతల సన్నిధిలో జిల్లా కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది ములుగు జిల్లా అధ్యక్షులుగా బానోత్ వెంకన్న,ప్రధాన కార్యదర్శిగా చిరంజీవి, కార్యదర్శిగా శరత్, కోశాధికారిగా తురస చంటి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా నేతావత్ సుధాకర్, గౌరవ అధ్యక్షులుగా,భూఖ్య సునీల్, గౌరవ సలహాదారులుగా శ్రావణ్ నాయకులను, వైస్ ప్రెసిడెంట్లను పూణెం ప్రతాప్, పోరిక సునీల్, లను మరియు కార్యవర్గ సభ్యులుగా యుగేందర్, తెల్లం ఆనంద్, పాయం అజయ్, వాసం నరేందర్ లను ఎన్నుకోవడం జరిగింది. కమిటీ నిర్ణయాల మేరకు యూనియన్ అభివృద్ధి కోసం మరియు జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# తూతూ మంత్రంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు !

- ఫ్లెక్సీలు ఏర్పాట్లు చేసారే కానీ సిబ్బందిని మరిచిన వైనం?
- ఆదివారం ధాన్యం కొనుగోలు కేంద్రంలో కనిపించని సిబ్బంది
- ఆదివారం ధాన్యం కొనుగోలు సెంటర్స్ కి సెలవు ఇచ్చిన సొసైటీ సీఈఓ
- కేంద్రానికి తరలించలేక రోడ్లపై ధాన్యం ఆరబోత ?
- రైతులకు కనీస అవసరాలను తీర్చలేని నారాయణపురం సొసైటీ
- ఎవరికి చెప్పుకోవాలో తెలియని స్థితిలో అమాయకపు గిరిజన రైతులు
- గన్ని బ్యాగులు సైతం రైతులకు అందుబాటులో లేని వైనం
- ఫిర్యాదులు చేస్తే కక్ష సాధింపు లంటూ విమర్శలు
- ఏజెన్సీ గ్రామాల్లో సొసైటీ రైతుల గూడు వర్ణతీతమేనా !













అశ్వారావుపేట ఆర్సి నవంబర్ 17 (తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్రంలో వరి పంట పూర్తిస్థాయిలోకి అందుబాటులోకి వచ్చింది పంట కొనుగోలు కోసం ప్రభుత్వం ఇప్పటికే డ్వాక్రా సంఘాలు మరియు సొసైటీల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం వారు మండల స్థాయి సిబ్బంది తాసిల్దారులకు ఆదేశాలు ఇవ్వటం అలాగే సొసైటీల సీఈఓ లకు అధికారికంగా ఆదేశాల ఇవ్వటంతో సొసైటీల పరిధిలోని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు అన్ని వసతులు సమకూర్చే విధంగా సొసైటీ సిబ్బంది ఏర్పాట్లు చేసే విధంగా కార్యక్రమాలను అమలు చేయాలి కానీ మండలాలలో సొసైటీ పరిధిలోని ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూతూ మంత్రంగా ఏర్పాట్లు చేయటం ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి సిబ్బందిని సైతం మరిచారని ఆదివారం తప్పనిసరిగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సొసైటీలకు సంబంధించిన అధికారులు విధులు నిర్వహించే విధంగా చర్యలు కొనసాగించాలి కానీ లేకపోవడంతో కొందరు రైతులు ధాన్యాన్ని రహదారులపైనే ఆరబోత పోస్తూ కనిపించిన దృశ్యాలు అందర్నీ భయాందోళన గురి చేస్తున్నాయి కనీస అవసరాలు తీర్చలేని సొసైటీలు పేరుకే తప్ప విధులు నిర్వహించడం విఫలమవుతున్నాయని ఎవరికి చెప్పుకోవాలో తెలియని స్థితిలో సొసైటీ సభ్యులు ఉన్నట్లు పిశాసనీయ సమాచారం ఏది ఏమైనా వాతావరణానికి ఉత్పత్తులకు దీటుగా అధికారులు పనిచేసే విధంగా రైతులకు బరకాలు గన్ని బ్యాగులు వంటి అన్ని వసతులు విఫలమయ్యారన్నది నగ్న సత్యం ఇటువంటి సొసైటీలపై అధికార యంత్రాంగం చర్యలు చేపడుతుందా లేక ప్రజాప్రతినిధులు మంతనాలతో సరిపెడుతుందా ఏది ఏమైనా నష్టపోయేది మాత్రం అమాయకపు రైతన్న అని చెప్పుకోవాలి.

- ది.ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సొసైటీ ఆధ్వర్యంలో రైతన్నకు అందుబాటులో కొన్ని సౌకర్యాలు

1. కొనుగోలు కేంద్రం సమీపంలో విద్యుత్తు మరియు గుడారాలను ఏర్పాట్లు చేయాలి
2. వాతావరణానికి అనుకూలంగా రైతులకు బరకాలు ఏర్పాటు చేయాలి
3. సొసైటీ సీఈవో కేంద్రాలకు అతి సమీపంలో ఉండాలి
4. ధాన్యం కొనుగోలు సొసైటీ ఇన్చార్జి కచ్చితంగా ఉండాలి
5. గన్ని బ్యాగులు మరియు వాటర్ సదుపాయం రైతన్నకు అందుబాటులో ఉంచాలి
6. సొసైటీ సభ్యుల నమోదు రిజిస్ట్రార్ కార్యక్రమాన్ని అధికారులు తప్పనిసరిగా జరపాలి
7. ఎలక్ట్రికల్ కాటాలను రైతులకు అందుబాటులో ఉంచాలి
8. ఆదివారం సైతం రైతులకు అందుబాటులో అధికారుల ఉండాలి
9. ధాన్యం కొనుగోలు కేంద్రానికి తరలించే ముందు రైతులకు అగ్రికల్చర్ అధికారులు కొపెన్ అందించాలి

ఇటువంటి సదుపాయాలను రైతులకు అందుబాటులో ఉంచే విధంగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం( సొసైటీ) ఆధ్వర్యంలో రైతులకు అందించాలి. మండల పరిధిలోని నారాయణపురం సొసైటీ అతి సమీపాన కొందరు రైతన్నలు రహదారి పైన ధాన్యాన్ని ఆరబోసిన దృశ్యాలు అందర్నీ భయాందోళనలకు గురి చేసింది ఏజెన్సీ గ్రామాలైన గుమ్మడవెల్లి నారాయణపురం బచ్చువారిగూడెం అసుపాక వంటి గ్రామాలలో తూతూ మంత్రంగా కేంద్రాలను ఏర్పాటు చేసి కనీస సౌకర్యాలను ఆదమరిచారని విమర్శలు లేకపోలేదు ఖమ్మంపాడు వంటి గిరిజన ప్రాంతంలో కొందరు రైతులు బహిరంగ ప్రదేశంలో స్వయంగా ధాన్యాన్ని నిల్వ కేంద్రంగా ఏర్పాట్లు చేసుకొని నిల్వ చేసుకోవటం అందర్నీ ఆశ్చర్యకరంగా గురిచేసింది కోట్ల రూపాయల నిధులను వినియోగించి సొసైటీల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ కొందరు అధికారుల నిర్లక్ష్యంతో రైతులు కేంద్రానికి ధాన్యాన్ని తరలించడంలో సుముఖంగా లేరని తేటతెల్లమవుతుంది నారాయణపురం సొసైటీ నందు చెప్పుకోలేని అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎవరికి చెప్పుకోవాలో తెలియక తికమక పడుతున్నారని ఎవరికన్నా ఫిర్యాదు చేస్తే సొసైటీ సిబ్బంది బెదిరింపులకు పాల్పడుతున్నారని గతంలోని ఇటువంటి ధాన్యం కొనుగోలు కేంద్రం లో జరిగిన మోసాలకు కొందరు రైతులు మీడియా ముఖంగా తెలపడంతో ధాన్యం కొనుగోలు సమయంలో వారిని వేధించటం జరిగిందని అందువల్ల ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ చెప్పుకోలేని పరిస్థితిలో ఉంటున్నారని విశ్వసనీయ సమాచారం ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిబంధనలను తూచా తప్పకుండా అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని తూతూ మంత్రంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంటున్న సొసైటీ సీఈఓ మరియు సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అశ్వరావుపేట మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# నాడు హామీ నేడు మౌనం ఆగని పోరాటం !

## - ఎన్నికల ముందు నేనున్నానంటూ భరోసా !- గత రెండేళ్ల నుండి నిరంతరం గుడు కోసం యుద్ధం- నాడు గూడు కోసం ప్రయత్నిం నేడు చెదిరిన గుడారాలు- ఫారెస్ట్ అధికారులకు గిరిజన కుటుంబాల మధ్య ఘర్షణ- అదుపులోకి ఐదుగురు చరవాణీలు టు వీలర్లు స్వాధీనం- కుటుంబ సభ్యులను వదిలే దాకా విస్మరించేది లేదు... ఆదివాసులు

అశ్వారావుపేట ఆర్సి నవంబర్ 17 (తెలంగాణ పత్రిక ) ఏ ప్రభుత్వం అయినా ఎన్నికల ముందు హామీలు ఇచ్చి అమాయకుల చేత ఓట్లు వేయించుకొని గెలుపు పొంది పదవులు వచ్చిన తర్వాత వారు గోడును పట్టించుకునే పరిస్థితి లేదు అనేక హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి నేనున్నానని భరోసా కల్పించి నేడు కనీసం వారు గోడు పట్టించుకున్న పాపాన లేదు గత రెండేళ్ల నుండి నిరంతరం యుద్ధ ప్రాథమిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న కన్ని ఎత్తు చూసిన దాఖలాల్ లేదు నాడు గోడు కోసం ప్రయత్నించగా నేనున్నానంటూ భరోసా ఇచ్చి నేడు ఆ గుడిసెలను తొలగించిన పట్టించుకున్న నాథుడు లేదు గత రెండు సంవత్సరాలుగా ఫారెస్ట్ అధికారులకు గిరిజన కుటుంబాలకు మధ్య ఘర్షణ వాతావరణాన్ని శుక్రవారం తలపెట్టి శనివారం ఐదుగురు గిరిజనులను సైతం అరెస్టులు చేసి చిత్రికిస్తున్న చరవాణిలను సైతం గుంజుకొని టు






వీలర్లను స్వాధీనం పరుచుకొని పోలీస్ స్టేషన్కు తరలించిన కుటుంబ సభ్యులను వదిలేదాకా విస్మరించేది లేదంటూ ఆదివాసుల రోడ్ ఎక్కిన ఘటన గ్రామంలోని ఎర్రగుంట సమీపంలో చోటుచేసుకుంది. అశ్వారావుపేట మండలంలోని వినాయకపురం గ్రామ సమీపంలో ఎర్రగుంట సమీపంలో ఫారెస్ట్ అధికారులకు అమాయక అడుగు బిడ్డలకు గత రెండు సంవత్సరాల నుండి ఇంటి స్థలాల కోసం అనేక మార్లు ఘర్షణలు జరిగినప్పటికీ విస్మరించేది లేదంటూ ఆదివాసులు అధికారులను సైతం లెక్కపెట్టేది సందర్భం కనిపించడం లేదు. గ్రామ పరిధిలోని కార్పొరేషన్ నెంబర్.298 లోని తిరుమల కుంట సెక్టార్ పరిధిలో దమ్మపేట ఫారెస్ట్ రేంజ్ ఆనుకొని ప్రభుత్వ భూములు కూడా కలిగి ఉండటం ఇటువంటి భూముల్లో 2020- 21,2021-22 సంవత్సరంలో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో వినాయకపురం, మావుళ్ళవారిగూడెం, ఆసుపాక, తిరుమల కుంట. గ్రామ లోని కొందరికి గిరిజనులు అట్ట భూమి లో ఇంటి స్థలాల నిర్మించాలని గత పది రోజుల నుండి 15 రోజుల వరకు నాలుగు ఎకరాల భూమిలో వందల కొద్ది గిరిజన కుటుంబాలు నిరాహార దీక్ష కొనసాగించడం జరిగింది అటువంటి సందర్భంలో ప్రస్తుతం నియోజకవర్గ ఎమ్మెల్యే జారీ ఆదినారాయణ( పదవి రాక ముందు) సంఘటన స్థలానికి చేరుకొని నిరాహార దీక్ష చేపట్టిన గిరిజనులకు నేనున్నానంటూ భరోసా కల్పించి గెలిచిన పెమట ఇదే ప్రదేశంలో గిరిజనులకు ఇంటి స్థలాలు నిర్మిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. నాడు శుక్రవారం మరల దమ్మపేట మరియు అశ్వారావుపేట ఫారెస్ట్ అధికారులకు మరియు గిరిజనులకు యుద్ధ వాతావరణం ఏర్పడటం వేసిన గుడారాలను కోల్పటం అమాయక గిరిజనులను సంఘటన స్థలాల నుండి ఖాళీ చేయించడం వంటి కార్యక్రమాలు కొనసాగించడంతో ఆగ్రహించిన గిరిజనులు శనివారం నాడు వినాయకపురం - మావుళ్ళవారిగూడెం ప్రధాన రహదారిపై ధర్నా కార్యక్రమాన్ని కొనసాగించారు ఈ సందర్భంగా దమ్మపేట రేంజర్ కరుణాకర్ చారి అశ్వరావుపేట రేంజర్ మురళి తమ సిబ్బంది సుమారు 80 మంది తో సంఘటన స్థలానికి చేరుకొని స్థానిక పోలీసుల సహకారంతో అమాయక గిరిజనులను ఐదుగురును అదుపులోని తీసుకొని ఘర్షణ వాతావరణాన్ని చిత్రకిస్తున్న చరవాణీలు( సెల్ ఫోన్) టూవీలర్లను సైతం స్వాధీనం చేసుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించడం ఆగ్రహించిన గిరిజనలు సంఘటన స్థలానికి స్థానిక ఎమ్మెల్యే జారీ ఆదినారాయణ కదిలి రావాలంటూ నినాదాలతో కుటుంబ సభ్యులను వెంటనే విడుదల చేయాలని స్వాధీనం పరుచుకున్న చరవాణి లు మరియు టు వీలర్ లోను విడుదల చేయాలంటూ భారీ నినాదాలతో పోలీసుల మరియు ఫారెస్ట్ అధికారులు మధ్య గిరిజనులకు తోపులాట వాతావరణాన్ని నెలకొంది సుమారు గంటల అయినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే అనుచరుల నుండి ఎలాంటి స్పందన రాకపోవడం సంబంధిత అధికారుల నుండి స్పందన కరువైనప్పటికీ గిరిజనుల సైతం సంఘటన స్థలాల్లో భారీ నినాదాలతో అట్టుగించినారు ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం గెలవక ముందు ఇచ్చే హామీలను నెరవేర్చటంలో పూర్తిగా విఫలమైందని గెలవక ముందు అమాయక గిరిజనలు వద్ద హామీలు ఇచ్చిన ప్రజాప్రతినిధులే మాటలను తప్పుతున్నారని గెలిచిన తర్వాత కనీసం ఓ సమాచారాన్ని సైతం ఇవ్వకుండా మౌనం వహించడం వెనక అంతర్గత రహస్యం ఏమిటో తెలియాలని గిరిజనుల సైతం మండిపడ్డారు ఇటువంటి వాతావరణం శనివారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు ఘర్షణ వాతావరణం నెలకొన్న ఎటువంటి హామీలు లేకపోవడంతో గిరిజనుల సైతం మండిపడుతున్నారు గెలవము ముందు ఓట్లు కోసం అనేక హామీలు ఇచ్చి ఇప్పుడు తమ గోడును తమ వారే మర్చిపోయారని ఇది ఏ మాత్రం తగదని రాబోయే పంచాయితీ ఎన్నికల్లో మా సత్తా ఏంటో చూపిస్తామంటూ వాగ్దానాలు సైతం గిరిజనులు చేయటం కోసమేరుపు

## బి ఆర్ ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న అధ్వర్యంలో నల్గొ విడత కంటి వైద్య శిబిరం

### ముఖ్య అతిధిగా పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి.



ఏటూరునాగారం నవంబర్17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో: కేసీఆర్ ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమానికి ఆదర్శంగా తీసుకొని ఈ క్యాంప్ నిర్వహించడం జరిగింది అన్ని అన్నారు. కంటి శిబిరాని నిర్వహించి నాలుగు నెలల కావస్తుంది ప్రజల నుండి విశేష స్పందన రావడం చాలా సంతోషంగా ఉంది అన్ని అన్నారు ప్రజలకు సేవా చేయడమే తమ అంతిమ లక్ష్యం నా ఊపిరి ఉన్నంత వరకు ప్రజలకు సేవా చేస్తూనే ఉంటా పేదరికం నిర్మూలనకై ముందడుగు వేస్తా ప్రజాక్షేమం కొరకు మరెన్నో కార్యక్రమాలు రాబోయే రోజుల్లో చేస్తానని అన్నారు. కంటి ఆపరేషన్ కొరకు 400 మందికి పరీక్షలు నిర్వహించగా 120 మంది ఎంపిక కావడం జరిగింది అన్ని అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి



చిన్న శంకరంపేట నవంబర్ 17: తెలంగాణ పత్రిక చిన్న శంకరంపేట్ మండలంలోని గవ్వలపల్లి గ్రామానికి చెందిన తోట దశరథం కూతురు వివాహానికి అనంతరం సూరారం గ్రామానికి చెందిన కుమ్మరి సత్యనారాయణ కూతురు నవ్య గార్ల వివాహాలకు హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి రాజు, మండల నాయకులు కొల్కూరి లక్ష్మారెడ్డి, సూరారం అయ్యోరీ లక్ష్మణ్, చిలుక నాగరాజు, రామ్ రెడ్డి, తోట లింగమూర్తి, చిలుక నాగరాజు, తోట రమేష్, గోవర్ధన్ రెడ్డి, మాణికుమార్, రాజశేఖర్, ప్రవీణ్, ఇమ్మడి నరేష్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వారసత్వంగా వచ్చిన భూమిని కబ్జా చేసే కుట్ర చౌడూరులో న్యాయం చేయాలని బాధితుడి వేడుకోలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి 18 మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండల పరిధిలోని చౌడూర్ గ్రామంలో లో సర్వే నంబర్.340,341 లో ఉన్న 12.17 గుంటల భూమి సుంకరి విద్యావతి కుమారుడు చంద్రశేఖర్ తమకుఈ భూమి వారసత్వంగా వచ్చిన ఈ భూమిని మేమే వ్యవసాయం చేస్తున్నాము,అని కొందరు కబ్జా చేసేందుకు వస్తున్నారు అని అన్నారు.తమ పొలం కబ్జాకు గరువుతందనే ముందస్తుగా మా గ్రామానికి చెందిన కొందరికి అప్పుజెప్పామని అన్నారు.తమ పొలంలో ఉన్న పాత కడీలు ఇంతకుముందు ఉండినవి కాబట్టి మేము ఇప్పుడు కొత్త కడీలు నాటాము మాకు ఉన్న ఈ రెండు సర్వే నెంబర్లు ఎంతైతే మాకు భూమి ఉందో అంత భూమికి మేము ఖడీలు పాతుకున్నాము .మేము హైదరాబాద్ లో ఉంటాము మాకు ఏ పార్టీకి సంబంధం లేదు మాకు ఈ భూమి వారసత్వంగా 1954 నుండి ఇప్పటివరకు మాకే ఉంది, మా భూమి కి మేమే ఖడీలు నాటించుకుంటున్నాము ఈ విషయం ఇలా ఉండగా కొత్త కడీలను వేసుకునేందుకు వెళ్ళగా కొందరూ కబ్జా కోసం డిస్టర్బ్ చేస్తున్నారు అని వారిపై నవాబ్ పేట పోలీసు స్టేషన్లో ఫిర్యాదు కూడా ఇచ్చామని తెలిపారు.కబ్జా చేయడానికి వస్తున్న వాళ్లకు సర్వేనెంబర్ 340, 341 లో వాళ్లకు భూమి లేదు కాబట్టి వాళ్లపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశామని తెలిపారు.గతంలో ఈ సర్వే నంబర్ లలో మూడు సార్లు సర్వే అధికారులు సర్వే చేసి హద్దులు చూపించారని పేర్కొన్నారు.తమ భూమిని దౌర్జన్యం చేసి లాక్కుని మాకు కాకుండా చేయాలని చూస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదే సర్వే నంబర్ లలో పట్టా లేకుండా కబ్జా చేసుకున్న వారిని ఏమనకుండా పట్టా ఉన్న తమపై దౌర్జన్యం చేసి భూమిని లాక్కునే ప్రయత్నంలో కుట్ర జరుగుతోందని ఆయన అన్నారు.ఈ భూమి యజమాని చంద్రశేఖర్ తండ్రి మాకు గత కొన్ని సంవత్సరాలుగా అప్పుజెప్పి హద్దులు చూపించి పంటకు ,భూమికి రక్షణ కోసం ఉండాలని చెప్పారు ఆ నాటి నుండి నేటి వరకు తామే భూమిలోకి ఎవరూ రాకుండా చూసుకుంటున్నాము అని చౌడూర్ గ్రామస్థులు గోపాల్ యాదవ్,అమరేష్ లు తెలిపారు.ఈ భూమి వారిదే అని అన్నారు.



తెలంగాణ ప్రభుత్వము
పట్టాదారు పాసు పుస్తకం
భూమి యాజమాన్య హక్కు పత్రం
True Copy

1

జిల్లా : మహబూబ్ నగర్ — డివిజన్: మహబూబ్ నగర్
మండలం: నవాబ్ పేట — గ్రామం: చౌడూర్
పాస్ బుక్ టైప్ : Individual
పాస్ బుక్ నెం. : T01240050166
ఖాతా నెం. : 194

1. పట్టాదారు పేరు ఇంటిపేరుతో :సుంకరి వీరబద్రయ్య
2. తండ్రి / భర్త పేరు :భద్రప్ప
3. స్త్రీ / పురుషుడు :Male
4. చిరునామా :చౌడూర్
5. కులము :BC-D
6. ఆధార్ / పాస్ పోర్ట్ /CIN సంఖ్య : XXXXXXXX8435
7. పట్టాదారు సంతకం ఎడమ / కుడి చేతి వేలిముద్ర

01

తహశీల్దార్ సంతకం

Scanned with OKEN Scanner

02

తెలంగాణ ప్రభుత్వము
జిల్లా :మహబూబ్ నగర్ — డివిజన్: మహబూబ్ నగర్
మండలం :నవాబ్ పేట — గ్రామం: చౌడూర్

వ్యవసాయ భూమి వివరములు — తేది:03-04-2018

| క్ర.సం. | సర్వే నెం. / సబ్ డివిజన్ నెం. | విస్తీర్ణము ఎ.గు. | భూమి పొందిన పద్ధతి | రిమార్కులు | తహశీల్దార్ సంతకం |
|---|---|---|---|---|---|
| 1. | 340/అ | 6.3425 | పట్టాదారుడు | పట్టా | |
| 2. | 94 | 2.1700 | పట్టాదారుడు | పట్టా | |
| 3. | 341/ఈ | 5.2400 | పట్టాదారుడు | పట్టా | |
| పూర్తి విస్తీర్ణం | | 14.3525 | | | |

T01240050166

## ఎర్ర జెండా నీడలో అమరులైన మహనీయులకు జోహార్ జోహార్ లుములుగు జిల్లా ప్రతినిది మహా రది

తెలంగాణ పత్రిక నవంబర్ 17=,ములుగు జిల్లా ప్రతినిధి ) ములుగు జిల్లా కేంద్రంలో అమరవీరుల స్థూపం వద్ద యాది చేసుకుంటూమాట్లాడిన తెలంగాణ యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి కోరే రవి యాదవ్, పెత్తం దార్ల ఆగడాలు అణిచివేత లకు అగాయిత్యాలకు భరించ లేక ఎందరో అమాయకులు బలైనారు వారి ఆగడాలను ఎదిరించిన దోడ్డి కొమురయ్య చాకలి అయిలమ్మ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య చంద్ర పుల్లారెడ్డి మారోజు వీరన్న భూమికోసం భుక్తి కోసం ప్రజల విముక్తికోసం ఎర్ర జెండా నీడలో ప్రజల కోసం నిరంతరం అలుపెరుగని పోరాటం చేసి అసువులు భాషారు దున్నే వాడిదే భూమి అని నినదించిన పోరుబాటనడిపిఅమరులైనారు దేశం లో వందకు 90 %మంది కనీసం ఒక గజం భూమి లేక ఉండడానికి నివాస గృహాలను లేకుండా పోయింది 10% మంది కార్పొరేటర్ల చేతిలో భూమి బంది గా మారింది వారి ఆగడాలను ఎదుర్కొనేందుకు తుపాకి గొట్టం ద్వారా రాజ్యాధికారం సాధిస్తామని ఎర్ర జెండా సాక్షి గా పోరుబాట పట్టి ఎందరో వీరులు అమారులైనారు పోరు బాట ద్వారా సాధించలేనిది అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కు అనే ఆయుధం తో ప్రజా స్వామ్యం ద్వారా రాజ్యాధికారం సాధించ వచ్చు అని అంబేద్కర్ తెలిపారు దేశం లో 80% మంది ఎస్సీ



ఎస్టీ బీసీ లు ఉన్నారని మారోజు వీరన్న భావించారు సమా సమాజ సమ న్యాయం కోసం తుడం దెబ్బ మోకు దెబ్బ గుతుప దెబ్బ డోలు దెబ్బ ఎమ్మార్పియస్, ఎల్ హెచ్ పి యస్,లాంటి సంఘాల ను బలోపేతం చేసి రాజ్యాదికారం సాధించాలని ఎర్ర జెండా సాక్షి గా మారోజు వీరన్న కోరు కున్న సమా సమాజ నిర్మాణానికి పూనుకుందామని రవి యాదవ్ అమరుల కుటుంబాలకు హితవు పలికారు ఈ కార్యక్రమం లో అశోక్ చిన్న అశోక్ , రెడ్డి , తది తరులు పాల్గొన్నారు,

## నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక నవంబర్ 17 :తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ (టోని) ఆధ్వర్యంలో నలుగురు లబ్ధిదారులైన విశ్వనాధుల నాగమణి 23,500 అందే దేవయ్య 21,000 పెరుమండ్ల లలిత 60,000 ఎల్లం ఉమాకాంత్ 60,000 లకు సుమారు ఒక లక్ష 65 వేల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు రావడానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులకు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ నేరళ్ళ నరసింగం



గౌడ్,జిల్లా నాయకులు లింగాల భూపతి,మచ్చ శ్రీనివాస్,గ్రామ మాజీ ఉప సర్పంచ్ పెద్దురి తిరుపతి,మండల నాయకులు సుద్దాల శ్రీనివాస్,బండి పరుశురాం,సుద్దాల కరుణాకర్,చుక్క రాజశేఖర్,ఎండీ హామీద్,సలీం, గణాది కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## పాన్ గల్ వరి ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి

### సిపిఎం మండల నాయకులు భీమయ్య

తెలంగాణ పత్రిక: పానుగల్ మండలం ప్రతినిధి పాన్ గల్ మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిపిఎం పార్టీ మండల నాయకులు భీమయ్య ఆధ్వర్యంలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో వందల ఎకరాలలో వరి పంటను రైతులు సాగు చేశారు. గత కొద్ది రోజుల నుండి ఖరీఫ్ సీజన్ లో వేసిన వరి పంట చేతికి వచ్చింది, ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలను పేరుకు మాత్రమే వారం క్రితం ప్రారంభించారు. తేమా,తాలు తదితర కారణాలతో రోజులు గడుస్తున్నా వరి ధాన్యం కొనుగోలు చేయడం లేదన్నారు.వడ్ల రైతులు వర్ణనాతీత సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వరికి క్వింటాలుకు 500 బోనాస్ ఇస్తామని చెప్పారు. కొనుగోలు కేంద్రాలలో మంచినీటి సౌకర్యం కలిగించాలని, టెంటు సౌకర్యం కల్పించాలని కోరారు. రేపటి నుంచి వరి ధాన్యాన్ని కొనుగోలు చేయకుంటే రైతులను ఐక్యం చేసి కల్లాల దగ్గరనే ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సూర్యవంశం రాము. కమలాకర్. రైతులు పాల్గొన్నారు



## కార్మిక సమస్యలు పరిష్కరించకుంటే పోరుబాటే

### ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ

మందమర్రి, నవంబర్ 17 (తెలంగాణ పత్రిక):-సింగరేణి కార్మికుల సమస్యలు యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో ఏఐటీయూసీ సింగరేణిలో గుర్తింపు సంఘంగా ఉన్నప్పటికీ పోరు బాటలోకి వెళ్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ స్పష్టం చేశారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి గనులు, విభాగాలలో కార్మికులకు నాణ్యమైన పనిముట్లు యాజమాన్యం ఇవ్వడంలేదని, చేతికి గ్లౌజులు, షూస్ తదితర రక్షణ పనిముట్లు సైతం నాణ్యమైనవి అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా చలికాలం చలి తీవ్రరూపం దాల్చిందని, యాజమాన్యం కార్మికులకు గరం కోట్లు వచ్చాయంటున్నారే తప్ప వాటిని విడుదల చేయడం లేదని, వెంటనే గరం కోట్లను కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా డిస్పెన్సరీలో వైద్యానికి సరిపడా సిబ్బంది లేదని, ఆ లోటును భర్తీ చేయాలన్నారు. ఏరియాలోని కేకే ఓసిపి ఉద్యోగులకు హెచ్ఆర్ఏ చెల్లించాలని అనేకమార్లు యాజమాన్యానికి విన్నవించిన యాజమాన్యం




నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, ఏరియా నాయకులు పెద్దపల్లి బానయ్య, ట్రేడ్ మెన్స్ ఇంచార్జ్ టేకుమట్ల తిరుపతి, కోశాధికారి సుదర్శన్ రెడ్డి, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ఎం వెంకటేశ్వర్లు, యాదవ్, ఫిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్, మర్రి కుమార్, ప్రభాకర్ శర్మ, కల్వల శ్రీనివాస్, కే ఓదెలు పాల్గొన్నారు.

# చిన్నాలింగాపూర్ లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక నవంబర్ 17తంగళ్ళపల్లి మండలం చిన్న లింగాపూర్ గ్రామంలో ఆదివారం గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రం రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను

లబ్ధిదారులైనచిన్నలింగాపూర్ గ్రామానికి చెందిన బొలవేణి సత్తవ్వకు 22.500 రూపాయల %జవీ=ఖీ% చెక్కును స్థానిక నాయకులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నిరుపేదల కుటుంబాల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో అండగా ఉంటుందని పేర్కొన్న నాయకులు.తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ,రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ %�a% జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ (టోని),మాజీ ఎంపీటీసీ బైరినేని రాము లకు లబ్ధిదారులైన బోలవేణి సత్తవ్వ, కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాసిని మదు ,గుర్రం రామిరెడ్డి, పిట్ల తిరుపతి, అభి తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**-నిరుపేదలకు అండగా బాధిత కుటుంబంలలకు భరోసా**
**-సర్పంచ్ బరి లో ఓడినా ఎల్లప్పుడు ప్రజలతోనే**
**-గ్రామ ప్రజల సమస్య లు తీర్చడమే తన బాధ్యత అంటున్న యువకుడు**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 17. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- కొత్తగూడ మండలం లోని గుంజేడు గ్రామానికి చెందిన, తోలేం అనంతరావు, గత సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి, అతి తక్కువ మెజారిటీ ఓటమి పాలయ్యారు. అయినా క్రుంగి పోలేదు, తను ఓటమి పాలయైన ప్రజలతోనే మమేకమై, వారి కష్టాలను పాలుపంచుకుంటున్నాడు. గుంజేడు గ్రామ పంచాయతీ పరిధిలో, ఏ ఒక్క వ్యక్తికి కష్టం వచ్చిందని తెలిస్తే, తక్షణమే ముందుకు వచ్చి తనకు తోచిన విదంగా సహాయ, సహకారలు అందిస్తున్నారు. అందులో భాగంగా గుంజేడు గ్రామంలోని ఇటీవల అనారోగ్య సమస్యలతో, మృతి చెందిన గంధసిరి వరమ్మా కుటుంబం ను పరామర్శించి, వారి కుటుంబం సభ్యులకు, 50 కిలోల బియ్యం అందించారు. ఈ సందర్భంగా తోలేం అనంతరావు మాట్లాడుతూ, గ్రామం లోని ప్రతి పేద కుటుంభానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది. అని బాధిత కుటుంబం సమస్యలను ములుగు నియోజకవర్గం అభివృద్ధి ప్రధాత తెలంగాణ రాష్ట్ర పంచాయతి రాజ్ శాఖ మంత్రి వ ధనసరి సీతక్క దృష్టి కి తీసుకువెళ్లి, బాధిత కుటుంబం ను ఆదుకుంటుమని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పెద్దకాసు మల్లేష్, మాజీ ఎంపీటీసీ బుర్కా నరేందర్, వార్డ్ సభ్యులు సిరబోయిన కళ్యాణ్, సతీష్, తోలేం నవీన్, గుంజేడు గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సోమన్న ఆలయంలో కార్తీక దీపోత్సవం



పాలకుర్తి,నవంబర్17 (తెలంగాణ పత్రిక): శ్రీసోమేశ్వర లక్ష్మీన ర్సింహస్వామి ఆలయంలో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం కార్తీక దీపోత్సవం వైభవంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పాల్గొన్న మహిళలకు తాంబూలం, స్వామివారి ప్రసాదం వాయినంగా అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ సల్వాది మోహన్ బాబు సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు డీవీఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, నాగరాజు, సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

# నిరుపేద మహిళ అపన్న హస్తం కోసం ఎదురుచూపు

జగిత్యాల రూరల్ నవంబర్17( తెలంగాణ పత్రిక) జగిత్యాల రూరల్ మండలంలోని బాలపెల్లి గ్రామానికి చెందిన మేడపట్ల పోచయ్య అంజలి దాంపతులకు ముగ్గురు చిన్న పిల్లలు అన్నారు. నిత్యం కూలీ నాలి చేసుకుంటే గానీ బుక్కెడు బువ్వ నోటిలోకి రాని ధీనా పరిస్థితిలో ఉన్న వీరిపై ఆ దేవుడికి కరుణ కరువైందనే చెప్పాలి. కూలీ పని చేసుకొనే మేడపట్ల అంజలికి 35 సం" మహిళకు ఇటీవల ఆరోగ్యం బాగాలేక జగిత్యాల ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించగా మెదడులో ప్రాబ్లం వుందని హైదరాబాద్ లోని నిమ్స్ కు పంపించారు. నిమ్స్ హాస్పిటల్ లో వైద్యులు పరీక్షించి మెదడులో గడ్డ వుందని ఆపరేషన్ కు ఐదు లక్షలు ఖర్చు అవుతుంది అని చెప్పడంతో రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కుటుంబం దిక్కు తోచని స్థితిలో ఉండిపోయారనిబలపెల్లి గ్రామస్తులు చెప్తున్నారు. ఈ నిరుపేద కుటుంబానికి దాతలు వైద్యానికి, పై ఖర్చులకు కూడా డబ్బులు లేకపోవడంతో ఆ కుటుంబం ఎవరైనా దయతలచి చిన్న పెద్ద మొత్తం అనేతేడా లేకుండా ఆర్థిక సహాయం అందించి అంజలి ప్రాణాలు కపాడాలని కోరుతున్నారు. సహాయం చేయదలచిన దాతలు మెడపట్ల పోచయ్య ఫోన్ పే 7287954572 కు ఆర్థిక సహాయం చేయాలని అంజలి భర్త పోచయ్య, చిన్నపిల్లలు వేడుకోవడం పలువురిని కంటతడి పెట్టించింది. జగిత్యాల రాజకీయ ప్రముఖులు ఎం.ఎల్.సి జీవన్ రెడ్డి, ఎం.ఎల్.ఎ సంజయ్ కుమార్, ఎం.ఎల్.సి ఎల్.రమణ, తొలి జెడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి, ప్రజాప్రతినిధులు స్పందించి అంజలి వైద్యానికి తోచిన సహాయం చేసి అంజలి ప్రాణాలను కాపాడాలని బలపెల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# సర్వే నమూనాలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని పూరించాలి



మందమర్రి, నవంబర్ 17 (తెలంగాణ పత్రిక):-ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియలో కుటుంబ సభ్యుల వివరాల సేకరణ కొరకు నిర్దేశించిన నమూనాలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని పూరించాలని మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ సూచించారు. ఆదివారం ఆయన మండలంలోని పొన్నారం గ్రామ పంచాయతీలో కొనసాగుతున్న సర్వే ప్రక్రియ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన బ్లాక్లలోని అన్ని కుటుంబ సభ్యుల వివరాలను పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. సర్వే కొరకు ప్రభుత్వం నిర్దేశించిన నమూనాలోని ప్రతి అంశానికి సంబంధించి వివరాలు సేకరించాలని తెలిపారు. సామాజిక, ఆర్థిక, విద్య, వైద్య, రాజకీయ, కుల సర్వే ప్రక్రియలో భాగంగా పూర్తి స్థాయిలో కుటుంబ సభ్యుల వివరాలు సేకరించాలని తెలిపారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని ప్రతి ఇంటికి ఎన్యుమరేటర్లు వచ్చి, సర్వే నిర్వహిస్తారన్నారు. గ్రామస్థులు తమ ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ధరణి పాస్ పుస్తకాలు అందుబాటులో ఉంచుకోవాలని, ప్రజలందరూ సర్వేకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

# రాష్ట్ర వాలీబాల్



**- క్రీడాలను సందర్శించిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

చేగుంట నవంబర్ 17 (తెలంగాణ పత్రిక) మెదక్ జిల్లా చేగుంట మండలం కేంద్రంలో నిర్వహిస్తున్న 68వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి, సెలక్షన్ క్రీడలను సందర్శించిన దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, అనంతరం వాలీబాల్ మెదక్ జిల్లా అధ్యక్షులు అయిత పరంజ్యోతి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పిటి రమేష్ గంగాల, శాలువాతో సన్మానించి మెమోంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ ,మొజామిల్, మహేష్,ఒబీసీ సెల్ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు,ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు,ఎస్టీ సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్,సోషల్ మీడియా మోహన్ నాయక్,కిసాన్ సెల్ చౌదరి శ్రీనివాస్,సీనియర్ నాయకులు కాశబోయిన శ్రీనివాస్ మద్దూరి రాజు జూకంటి రాజా గౌడ్ జిల్లా నాయకురాలు కురుమ లక్ష్మి తదితరులు యువకులు విద్యార్థులు ఉపాధ్యాయులు పిటిలు కోచ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ను సందర్శించిన-ఎస్పీ జానకి షర్మిల



నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-17-తెలంగాణ పత్రిక:- మహారాష్ట్ర సాధారణ ఎన్నికల సందర్భంగా సారంగాపూర్ మండలములోని రాంసింగ్ తండా దగ్గరి సిర్పల్లి చెక్ పోస్ట్ ని సందర్శించారు. అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ను ఆదివారం ఆకస్మికంగా సందర్శించి చెక్ పోస్ట్ లలో సిబ్బంది తనిఖీల విధులను ఎస్పీ పరిశీలించారు. అందులో భాగంగనే అయా చెక్ పోస్ట్ లలో ఇప్పటికీ వరకు సీజ్ చేసిన నగదు, లిక్కర్, ఇతర వస్తువుల వివరాలను చెక్ పోస్ట్ అధికారులు ఎస్పీ కీ వివారించారు. ఈ సంధర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఎన్నికలలో ప్రజలను ప్రభావితం చేయడానికి డబ్బు, మద్యం ఇతర సామాగ్రి చేరవేయటాన్ని చెక్ పోస్టుల ద్వారా వివిధ శాఖల సమన్వయంతో సమర్ధవంతంగా నియత్రించాలని తెలిపారు. మహారాష్ట్ర నుండి మన రాష్ట్రంలోకి తిరిగే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. వాహనాల తనిఖీల సమయంలో వీడియోగ్రఫీ తీసుకోవాలని అన్నారు. చెక్ పోస్ట్ లలో విధులు నిర్వర్తించే సిబ్బందికి అవసరమైన సదుపాయాల గురించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ ఎస్ఐ శ్రీకాంత్ , పోలీస్ సిబ్బంది, చెక్ పోస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ పై పట్టింపేది



**-చెత్తాచెదారంతో అపరిశుభ్రంగా ఆర్టీసీ బస్టాండ్..**
**- బస్టాండ్ ఉన్న వసతులు సున్నా..**
**- మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలంటున్న ప్రయాణికులు..**
**- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆర్టీసీ అధికారులు..**

చిగురుమామిడి,నవంబర్17(తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ చెత్త చెదారంతో,అపరిశుభ్రతకు నిలియంగా మారుతుంది.నిత్యం వందలాది మంది ప్రయాణికులు వస్తు పోయే చిగురుమామిడి బస్టాండ్ లో కనీస సౌకర్యాలు లేకపోవడంతో బస్టాండ్ లోకి ప్రయాణికులు రావాలంటే జంకుతున్నారు.బస్టాండ్ కు కలర్లు వేసారే తప్ప పేరు మాత్రం రాయలేకపోయారు.చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు ఎంతోమంది ప్రయాణికులు ప్రజలు వస్తూ వెళ్తుంటారు.త్రాగునీరు లేకపోవడం,కనీసం బస్టాండ్ లో మరుగుదొడ్ల వంటి సౌకర్యాలు సరిగా లేకపోవడంతో ఆర్టీసీ అధికారులు తీరిపై ప్రయాణికులు మండిపడుతున్నారు. ఆదాయంపై దృష్టి పెట్టె ఆర్టీసీ అధికారులు ప్రత్యేకదృష్టి సారించి మరుగుదొడ్లు,మూత్రశాలలను వినియోగంలోకి తీసుకురావాలని,బస్టాండ్ లో ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.చిగురుమామిడి బస్టాండ్ కు బోర్డు రాయకపోవడంతో ప్రయాణికులు ఎక్కడ దిగాలో తెలియక అయోమయానికి గురవుతున్నమని చెబుతున్నారు. అపరిశు భ్రతతో చాలామంది ప్రయాణికులు బస్టాండులోకి వెళ్లకుండా దుకాణాల వద్ద నిలుచుండాల్సిన పరిస్థితి నెలకొంటుందని చెబుతున్నారు. నిత్యం బస్టాండ్ ముందు ఇతర ప్రైవేట్ వాహనాలు నిలిపి ఉంచడంతో బస్టాండ్ ప్రైవేట్ వాహనాలకు అడ్డగా నిలిచిపోతుందని పలువురు ఆవేదన వ్యక్తం.

# గ్రూప్ 3 పరీక్ష కేంద్రాలను పరిశీలించిన డిసిపి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 17 (తెలంగాణ పత్రిక):- మంచిర్యాల జోన్ పరిధిలోని మంచిర్యాల పట్టణ కేంద్రంలోని ఆర్బిహెచ్వి పాఠశాల, సివి రామన్ డిగ్రీ కళాశాల, నస్పూర్ లోని ఆక్స్ ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్ 3 పరీక్ష కేంద్రాలను ఆదివారం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్ పరిశీలించారు. గ్రూప్ 3 పరీక్షల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల గురించి, పరీక్ష అనంతరం ఎగ్జామ్స్ షీట్ లను స్ట్రాంగ్ రూం తరలింపు గురించి పోలీస్ అధికారులకు, సిబ్బందికి సలహాలు, సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమల్లో ఉన్నందున పరీక్ష కేంద్రాలకు 500 మీటర్ల లోపు ఎవరు గుమిగూడ వద్దని సూచించారు.

# పేద ప్రజలకు సేవ చేయడానికే కాంగ్రెస్ సేవాదళ్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 17 (తెలంగాణ పత్రిక):- పేద ప్రజలకు సేవ చేయడానికే కాంగ్రెస్ సేవాదళ్ ఏర్పడిందని, సేవల పేరుతో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామని సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఎండి హఫీస్ ఉర్ రెహమాన్ తెలిపారు. తెలంగాణ ప్రదేశ్ సేవాదళ్ ఏర్పాటు చేసి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నవంబర్ 20న హైదరాబాద్ గాంధీ భవన్ లో నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మధ్యల జితేందర్ ఆదేశాల మేరకు జిల్లాలోని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామికి, సీనియర్ నాయకుడు సోత్కు సుదర్శన్ ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి నిజాం, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సమాజంలో మంచి వారితో స్నేహం చేస్తే అంతా మంచి జరుగుతుంది



**-ఏదైనా సాధించాలంటే ఓపిక చాలా అవసరం**
**-చిన్ననాటి నుంచి చిన్నారులకు ఆధ్యాత్మిక వైపు నడిపించండి**
**సైకాలజిస్ట్ శ్రీనివాస్ రెడ్డి**

బాన్సువాడ ఆర్ సి నవంబర్ 17 తెలంగాణ పత్రిక సమాజంలో మంచి వారితో స్నేహం చేస్తే అంతా మంచి జరుగుతుందని, ఏదైనా సాధించాలంటే ఓపిక చాలా అవసరమని,చిన్నారులకు చిన్ననాటి నుంచి ఆధ్యాత్మిక వైపు నడిపించాలని హైదరాబాద్ కు చెందిన సైకాలజిస్ట్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం బీర్కూరు మండలం కిష్టాపూర్ గ్రామంలో గ్రామస్తులు,తదితరులకు ఉచితంగా అవగాహన సదస్సు నిర్వహించి,పలు అంశాలు, విషయాలపై వివరించారు.కింగ్స్ యూత్ ఆధ్వర్యంలో ఈ అవగాహన సదస్సు నిర్వహించడంతో పలువురు కింగ్స్ యూత్ యువకులను అభినందించారు.ప్రతి ఒక్కరూ ఆనందకరమైన జీవితం గడపడానికి సమాజంలో ఎలా నడుచుకోవాలి,విద్యార్థులు ఎలాంటి లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలి,చిన్నారులకు సెల్ ఫోన్లకు దూరంగా ఎలా ఉంచాలి,సమయాన్ని ఎలా చదివినగం చేసుకోవాలి అనే తదితర విషయాలపై కులం కుశంగా అందరికీ అర్థమయ్యే రీతిలో సైకాలజిస్ట్ వివరించారు. మధ్య మధ్యలో ఉదాహరణలు చెబుతూ మరివివరించడంతోగ్రామస్తులుమంత్రముగ్ధులయ్యారు.నిరంతరం నీకు తోడు ఉండేది భగవంతుడని, సమయాన్ని వృధా చేస్తే మళ్లీ తిరిగి రాదని, మంచి లక్ష్యాన్ని ఎన్నుకొని ప్రతిరోజు పుస్తక పఠనం చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో గ్రంథాలయాలు ఉండేలా స్థానిక యువకులు, పెద్దలు కృషి చేయాలన్నారు. మంచి మంచి ఉన్నత స్థానాల్లో ఉన్నవారు సైతం ఆధ్యాత్మిక వైపు దృష్టి సారిస్తున్నారని, పలువురు సమయాన్ని కేటాయించి హిమాలయాల్లో నెలరోజుల పాటు సెల్ ఫోన్లకు దూరంగాఉండిభగవంతునినామస్మరణలోనిమగ్నమవుతున్నారన్నారు. కుటుంబానికి మూల స్తంభం కుటుంబ పెద్ద అని అతను మంచి మార్గంలో నడిస్తే అందరూ మంచి మార్గంలో నడుస్తారన్నారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏదైనా విషయం ఎవరికైనా చెప్పే సమయంలో ప్రేమగా చెబితే అర్థమవుతుందన్నారు. మన జీవితం మన చేతిలోనే ఉంటుందన్నారు. ప్రపంచంలో అత్యంత విలువైనది సమయం అన్నారు.గ్రామస్తులు సైకాలజిస్ట్ చెప్పిన విషయాలను శ్రద్ధగా విన్నారు.అనంతరం కింగ్స్ యూత్ సభ్యులు సైకాలజిస్ట్ శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కింగ్స్ యూత్ అధ్యక్షులు విజయ జట్టి, ఉపాధ్యక్షులు మారిశెట్టి హనుమాన్లు,సభ్యులు భాస్కర్, సాయి,రాజు,నర్సారెడ్డి,శ్రీధర్, శ్రీకాంత్,మాజీ సర్పంచ్ పులెన్ బాబు రావు,సాయిలు భారతి, కిషోర్,గ్రామ పెద్దలు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సండ్ర



**-ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం విఫలం..**
**-తక్కువ ధరకే దళారులు కొంటున్నారు.**
**-నష్టపోయిన ప్రతి రైతుకి బోనస్ 500 ప్రకటించాలి..**
**-మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి /ఖమ్మంతల్లాడ మండల పరిధిలోధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు పై రాష్ట్ర ప్రభుత్వం పూర్తి విఫలమైందని మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ఆదివారం తల్లాడ మండలం పర్యటించినారు. ఆయన సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుపై దృష్టి కేంద్రకరించి రైతులకు మద్దతి ధర ప్రకటించాలని అలాగే వర్షాలు పడక నష్టపోయిన రైతులు దిక్కుతోచని స్థితిలో రైతుల అయామయంలో ఉన్నారని దళారులకు ధాన్యాన్ని అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని. సకాలంలో రాష్ట్ర ప్రభుత్వం మిల్లుల యాజమాన్యులతో చర్చలు జరపకపోవడం ఎవరైతే గ్రామాల్లో కొనుగోలు కేంద్రాన్ని ఆలస్యమై అమ్మకానికే వర్షాలతో ఇబ్బంది పడ్డారో ఆ రైతులకు కూడా బోనస్ 500 ప్రకటించాలని ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఇప్పటికైనా కొనుగోలు వేగవంతం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం.అలాగే ప్రతి రైతులు ఈ సంవత్సరం వర్షాలు రావడం వల్ల దిగుబడి మూడు క్వింటాలు కూడా రాకపోవడం సీసీఐ కేంద్రాల వద్ద తేమ శాతం పేరుతో కొనకపోవడం రైతులు ఏ దిక్కుతోచని పరిస్థితిలో దళారులకు విక్రయించడం ద్వారా పూర్తిగా నష్టపోతున్నారు కాబట్టి సీసీఐ కొనుగోలు కేంద్రం రైతాంగానికి ప్రయోజనం కాకుండా దళారులకు ప్రయోజనంగా ఉంటుందని కేంద్ర ప్రభుత్వం సిసిఐ కేంద్రాలను జోక్యం చేసుకొని తేమశాతం పేరుతో లేకుండా కొనుగోలు జరపాలని మిర్చి రైతుల కూడా సరైన గిట్టుబాటు ధర ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,సొసైటీ చైర్మన్ రెడెం మోహన్ రెడ్డి, దుగ్గిదేవర వెంకట లాల్, కేతినేని చలపతిరావు,బద్దం కోటిరెడ్డి, రుద్రాక్ష బ్రహ్మం, దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, దగ్గుల రాజశేఖర్ రెడ్డి,కటికి నరసింహారావు, సిపిఎం మండల నాయకుడు గుడిపల్లి వెంకటయ్య, సంఘసాని శ్రీనివాసరావు,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లగచర్ల రైతుల భూములకు బదులుగా భూములు ఇవ్వాలి




**-ఎం సి పి ఐ (యు) పార్టీ రాష్ట్ర కమిటీ కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి డిమాండ్ చేశారు**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 17. (తెలంగాణ దినపత్రిక):-వికారాబాద్ జిల్లా, లగచర్లలో భూసేకరణ పై నిర్వహించిన అభిప్రాయ సేకరణలో అధికారులకు, భూములు కోల్పోయిన రైతుల మధ్య జరిగిన సంఘటన, రాజకీయ కోణంగా చూడకుండా, బాధిత రైతుల పక్షాన పోరడాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. రైతులు తమ భూములు కోల్పోతున్నాయని ఆవేదనతో ఆ సంఘటన జరిగిందని, దీనిని అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ పరస్పరం ఆరోపణ చేసుకోవడం సమస్యను పక్కదారి పట్టించడం మేనని, వాస్తవంగా ఫార్మా కంపెనీ కోసం లగచర్ల, పులిచెర్లకుంట, రోటిబండ తండాల్లో భూములను బలవంతంగా లాక్కొని, ఫార్మా కంపెనీ నిర్మించాలని ఉద్దేశం సరైంది కాదని, మొదటగా రైతులను కూర్చోబెట్టి వారితో మాట్లాడి, వారికి భూమికి బదులు భూమినే కేటాయించి, రైతుల అంగీకారం మేరకే ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయాలని, ఎంసిపిఐ (యు) పార్టీ రాష్ట్ర కమిటీ కార్యదర్శి కామ్రేడ్ గాధగోని రవి డిమాండ్ చేశారు. ఈరోజు గూడూరు మండల కేంద్రంలో పార్టీ ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో, కేవలం ఉచిత బస్సు సౌకర్యం మాత్రమే పూర్తిగా సక్సెస్ అయిందని, మిగతావి అసంపూర్తిగానే అమలు చేశారని, రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా కొత్తగా వివాహాలు జరిగిన జంటలకు, రేషన్ కార్డులు లేక, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టబోయే సంక్షేమ పథకాలు అమలుకు నోచుకోలేని పరిస్థితి ఉందని, అర్హులైన ప్రతి వాళ్లకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని, ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రకటించిన నియామకాలలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన, ఈ డబ్ల్యూ ఎస్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకొచ్చిన 29 జీవో వల్ల, రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ నిరుద్యోగ యువకులకు తీవ్ర అన్యాయం జరిగిందని, జీవో నెంబర్ 29 ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎం సిపిఐ( యు) పార్టీ మహబూబాద్ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ యాదవ్, గూడూరు మండల పార్టీ కార్యదర్శిబందెల వీరస్వామి, జిల్లా నాయకులు కటకం బుచ్చిరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దేశం తిరస్కరించిన కాంగ్రెస్ పార్టీని మరాఠాలు బొంద పెట్టాలి



**-ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ**

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 17 దేశం మొత్తం తిరస్కరించిన కాంగ్రెస్ పార్టీని మరాఠ ప్రజలు ఇక్కడ కూడా బొంద పెట్టాలని,మహాయుతి కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ కోరారు.మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ రావు చౌహన్ తో కలిసినిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్సూర్యనారాయణ బటల, బోర్గం గ్రామాలలోఆదివారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతు..మరాఠ ప్రజలు మహాయుతి కూటమికి పట్టం కట్టడం ఖాయం అన్నారు. బిజెపి అధికారంలోకిరాగానే లాడ్ కి బేహన్ పథకం కింద 21 సంవత్సరాలనుండి 65 సంవత్సరాల వయస్సు గల ఆడబిడ్డలకు ప్రేమతో ఇచ్చే రూ.1500లను రూ.2100కు పెంచుతాం అని అన్నారు. బిజెపి అంటేనే రైతు పక్ష పార్టీ అని అన్నారు.కిసాన్సన్మాన్ నిధి ద్వారా ఇప్పటికేరూ.12వేలుంరైతులకుచెలించడంజరుగుతుందని తెలిపారు.అధికారంలోకి రాగానే పెంచుతామని హామీ ఇచ్చారు.రూ.15వేలకు రైతులకు వ్యవసాయానికి 7.5హెచ్ పీ కరెంటు ఉచితంగా అందిస్తామని తెలిపారు. పత్తి, సోయా పంటలకు హెక్టార్ కి ఐదు వేలు అదనంగా ఇచ్చి రైతులను ఆదుకోవడం జరిగిందన్నారు.అన్ని మతాల వయో వృద్దులు తీర్థయాత్రలకు వెళ్లేందుకు రూ.30వేల ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. వృద్ధాప్య పెన్షన్ కూడా అధికారంలోకి రాగానే రూ.1500లకు పెంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాదు బిజెపి నాయకులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, ఇల్లేందుల ప్రభాకర్, ఆనంద్, పవన్ ముందడ, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కుట్రలతో అక్రమ అరెస్టులు చేస్తే చూస్తూ ఊరుకోం.




**-సీఎం రేవంత్ ది నియంత పాలన.**
**-కాంగ్రెస్ నేతలది రాక్షస ఆనందం.**
**-ప్రజలు తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి.**
**-నిర్బంధాలతో ప్రతిపక్షాల గొంతు నొక్కలేరు.**
**-త్వరలో వచ్చేది భారాస పాలనే.**
**-బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ స్పష్టం.**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 17, (తెలంగాణ పత్రిక)తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నియంత పాలన కొనసాగిస్తున్నారంటూ భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ప్రజా పాలన అంటూనే అక్రమ అరెస్ట్ లు, నిర్బంధాలను కొనసాగిస్తున్నారంటూ మండిపడ్డారు. నియంతృత్వ పోకడలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతలను అణిచివేసే ధోరణి మంచిది కాదన్నారు. అక్రమంగా అరెస్ట్ లు చేసేందుకు కుట్రలు పన్నుతున్నారన్నారు. అర్ధరాత్రిళ్లు ఎవరిని ఎలా అరెస్ట్ చేయాలని అంటూ సీఎం చర్చలు జరుపుతున్నారని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనపై దృష్టి పెట్టితే మంచిదన్నారు. ప్రభుత్వాన్ని గాలికి ఒదిలేసి.. ఎవరిని అరెస్ట్ చేయాలి, ఎలా అణిచి వేయాలనే చూస్తున్నారన్నారు. ప్రజలు గెలిపించింది పరిపాలన సరిగా చేయాలని మాత్రమేనని సూచించారు. రేవంత్ రెడ్డి తీరుతో పోలీసులు సైతం నరకం చూస్తున్నారని వెల్లడించారు. అధికారులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్పష్టం చేశారు. లగచర్లలో ప్రజలను పోలీసులతో దాడులు చేయిస్తూ, అర్ధరాత్రిళ్లు కరెంట్ కట్ చేసి ఆడవాళ్లపై అఘాయిత్యాలకు పాల్పడేలా ప్రోత్సహించడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రజా పాలనలో స్వేచ్ఛ ఉంటుందని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. అక్రమ కేసులతో బీఆర్ఎస్ నేతలను అణిచివేయాలని చూస్తున్నారన్నారు. ప్రశ్నించే ప్రజలను కూడా పోలీసుల లాఠీ దెబ్బలతో వారి కుటుంబాలను చిత్రహింసలు చేయడమే కాంగ్రెస్ చెప్పిన ప్రజా పాలనా..? అని ప్రశ్నించారు. ప్రజలు రేవంత్ రెడ్డిని తరిమి తరమి కొట్టే రోజులు దగ్గరే ఉన్నాయన్నారు. రానుంది భారాస పాలనే అంటూ రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు..

# గ్రీన్ హెల్త్ (108) సంస్థ నందు ఈఎంటి ఎమర్జెన్సీ

**-మెడికల్ టెక్నీషియన్ ఉద్యోగాల కొరకు ఆసక్తి గల అభ్యర్థుల దరఖాస్తులు**

బాన్సువాడ ఆర్ సి నవంబర్ 17 తెలంగాణ పత్రికకామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ (108)సంస్థ నందు ఉద్యోగ నియామకాలుతేది:-18-11-2024 నుండి 20-11-2024 వరకు వరుసగా మూడు రోజులు ఈఎంఆర్ఐగ్రీన్ హెల్త్ (108) సంస్థ నందు ఈఎంటి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఉద్యోగాల కొరకు ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుంది కావున ఆసక్తి గల అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను మరియు ఒక జిరాక్స్ సెట్ ను వెంట తీసుకొని ఇంటర్వ్యూకి హాజరుకాగలరు. ఈ ఎంపీ అర్హత:-అర్హతలు:ఎం ఎల్ టి,డి ఎం ఎల్టి,జిఎన్ఎమ్,ఏఎన్ఎంబీఎస్సీ(బీ జెడసి),బి.ఎస్సీ నర్సింగ్వయస్సు:30 సంవత్సరాల లోపుపనిచేయు ప్రదేశం: కామారెడ్డి జిల్లా ఇంటర్వ్యూ టైమింగ్ : 10:00 ఉదయం %శీ% 15:00సాయంకాలంఇంటర్వ్యూనిర్వహించుప్రదేశం:పాతఎమ్మార్వోఆఫస్కామారెడ్డిఏ ఇతర సమాచారం కొరకైన ఈ క్రింది నెంబర్ ను సంప్రదించగలరు.

ఫోన్ నెంబర్ %అశీ.: 9100799153
%తిరుపతి (జిల్లా మేనేజర్)
కామారెడ్డిజి

# గామ ఫౌండేషన్ ఆర్థిక భద్రత భరోసా



తెలంగాణ పత్రిక నవంబర్ 17: గంగాధర మండలం పలు గ్రామాలలో మంగపేటలో10 కుటుంబాలకి నిత్యావసర సరుకుల పంపిణీ మరియు గర్శకుర్తి, ముప్పిడిపల్లి, హిమ్మత్ నగర్, ఓద్యారం గ్రామాల్లో ఆర్థిక భద్రత భరోసా లో భాగంగా ఒక్క కుటుంబానికి 1000 చొప్పున మొత్తం 70 కుటుంబాలకి 70000 రూపాయలు ఆర్థిక భరోసా అందించడం జరిగింది ఈకార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గ ప్రాజెక్ట్ డైరెక్టర్ జోగు నర్సయ్య గారు మాట్లాడుతూ గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ వారు అందిస్తున్న ప్రయోజనాలను ఫౌండేషన్ వాళ్ళు అందిస్తున్న భద్రతలను ప్రజలకి వివరిస్తూ గ్రామాల్లో ఉన్న తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబం వినియోగించుకోవాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గ సెక్రటరీ పొత్తూరి సురేష్ చొప్పదండి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గజ్జెల సతీష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# డబుల్ బెడ్ రూం ఇళ్ళకు మంజూరు అయినా చెక్కులను పంపిణీ చేసిన పోచారం



బాన్సువాడ ఆర్ సి నవంబర్ 17 తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండలం బీర్కూర్ గ్రామం 12 డబుల్ బెడ్ రూం ఇళ్ళకు మంజూరు అయిన 18 లక్షలు మరియు నసురుల్లబాద్ మండలం దుర్కి గ్రామం 10 డబుల్ బెడ్ రూం ఇళ్ళకు మంజూరు అయిన 8 లక్షల61 వేలు టు బిహెచ్కె లబ్ధిదారులకు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి పాల్గొన్న ఉమ్మడి బీర్కూర్ మండల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శ్యామల శ్రీనివాస్ బీర్కూర్,నసురుల్లాబాద్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు,లబ్ధిదారులు.

# నేడు ప్రజావాణి రద్దు

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ -17జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం (రేపు) ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20 వ తేదీన జిల్లా పర్యటనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా, అలాగే ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే కొనసాగుతున్నదని పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా స్థాయి అధికారులు నిమగ్నం అవుతున్న సందర్భంగా ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రజలు గమనించ గలరని కోరారు.

# మహంకాళి నగర్ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



**-శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్.**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 17(తెలంగాణ పత్రిక)ఆల్విన్ కాలనీ డివిజన్, ఉజ్జయిని మహంకాళి నగర్ లో సమావేశాలు, వేడుకలు, నిర్వహించుకోవడానికి వీలుగా కాలనీ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అందరి సహకారంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాలనీ వాసులు ఆహ్వానం మేరకు సీనియర్ నాయకులు నర్సింగ్ యాదవ్ తో కలిసి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని భవన నిర్మాణం చేపట్టినందుకు అభినందనలు తెలియజేశారు, కాలనీ ప్రజలు అందరూ శుభ్రంగా ఉంచుకుంటూ , ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు చోటివ్వకుండా వేడుకలకు, సమావేశాలకు, వినియోగించుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో రాము ,వెంకట్, ఆంజనేయులు, పాండు, శ్రీనివాస్, రమణ, చండయ్య, చాంద్, సైదులు,అశోక్ మరియు స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు..

# మున్సిపల్ కమీషనర్ ని కలిసిన ఏక్తా సంఘ సభ్యులు



నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-17-తెలంగాణ పత్రిక:- నిర్మల్ మున్సిపాలిటీ కమీషనర్ గా నూతన బాధ్యతలు చేపట్టిన ఖమర్ ఉద్దీన్ ను ఏక్తా సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం పట్టణంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా మురికి కాలువలు, పేరుకుపోయిన చెత్త చెదారం వల్ల చాలా చోట్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నట్లు మరియు కోతులు, కుక్కల బెడద ఎక్కువగా ఉన్నందున చర్యలు తీసుకోవాలని కోరినట్లు సంఘ అధ్యక్షుడు షేక్ ముజాహిద్ కోరారు. అందుకు మున్సిపల్ కమిషనర్ అలాంటి అంశాలను యహమా దృషికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మినహజ్, సాజిద్, అలమాస్, ఫాజిల్ హష్మి, ఇమ్రాన్, అజహర్, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ,షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన పోచారం శ్రీనివాసరెడ్డి





బాన్సువాడ ఆర్ సి నవంబర్ 17 తెలంగాణ పత్రికకామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ మరియు బాన్సువాడ గ్రామీణ,బీర్కూర్,నస్రుల్లాబాద్ మండలాల కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ 181లబ్ధిదారులకు చెక్కులను పంపిణీచేసినతెలంగాణరాష్ట్రవ్యవసాయసలహాదారులు,బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి పాల్గొన్న బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి బాన్సువాడ పట్టణ,బాన్సువాడ గ్రామీణ,నసురుల్లాబాద్,బీర్కూర్ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికారులు, లబ్ధిదారులు.మండలాల వారిగా లబ్ధిదారులవివరాలు.బాన్సువాడపట్టణంలోని28మందిలబ్ధిదారులకు రూ.28,03,248,బాన్సువాగ్రీణమండలం36మందిలబ్ధిదారులకురూ .36,04,176,బిర్కూర్మండలం 51మంది లబ్ధిదారులకు రూ.51,05,916,నసురుల్లబాద్ మండలం 66 మంది లబ్ధిదారులకు రూ.66,07,656/-మొత్తం 181 లబ్ధిదారులకు రూ.1 కోటి 81లక్షల 20వేల 996 రూపాయలు

## లగచర్ల రైతుల భూములకు బదులుగా భూములనే ఇవ్వాలి



### -ఎం సి పి ఐ (యు) పార్టీ రాష్ట్ర కమిటీ కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి డిమాండ్ చేశారు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 17. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- గూడూరు మండల కేంద్రంలో ఎం సి పి ఐ (యు) పార్టీ ముఖ్యుల సమావేశంలో, పార్టీ రాష్ట్ర కమిటీ కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ.. వికారాబాద్ జిల్లా, లగచర్లలో భూసేకరణ పై నిర్వహించిన అభిప్రాయ సేకరణలో అధికారులకు, భూములు కోల్పోయిన రైతుల మధ్య జరిగిన సంఘటన, రాజకీయ కోణంగా చూడకుండా, బాధిత రైతుల పక్షాన పోరడాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. రైతులు తమ భూములు కోల్పోతున్నాయని ఆవేదనతో ఆ సంఘటన జరిగిందని, దీనిని అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ పరస్పరం ఆరోపణ చేసుకోవడం సమస్యను పక్కదారి పట్టించడం మేనని, వాస్తవంగా ఫార్మా కంపెనీ కోసం లగచర్ల, పులిచెర్లకుంట, రోటిబండ తండాల్లో భూములను బలవంతంగా లాక్కొని, ఫార్మా కంపెనీ నిర్మించాలనే ఉద్దేశం సరైంది కాదని, మొదటగా రైతులను కూర్చోబెట్టి వారితో మాట్లాడి, వారికి భూమికి బదులు భూమినే కేటాయించి, రైతుల అంగీకారం మేరకే ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయాలని, ఎంసిపిఐ (యు) పార్టీ రాష్ట్ర కమిటీ కార్యదర్శి కామ్రేడ్ గాధగోని రవి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో, కేవలం ఉచిత బస్సు సౌకర్యం మాత్రమే పూర్తిగా సక్సెస్ అయిందని, మిగతావి అసంపూర్తిగానే అమలు చేశారని, రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా కొత్తగా వివాహాలు జరిగిన జంటలకు, రేషన్ కార్డులు లేక, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టబోయే సంక్షేమ పథకాలు అమలుకు నోచుకోలేని పరిస్థితి ఉందని, అర్హులైన ప్రతి వాళ్లకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని, ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రకటించిన నియామకాలలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన, ఈ డబ్ల్యూ ఎస్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకొచ్చిన 29 జీవో వల్ల, రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ నిరుద్యోగ యువకులకు తీవ్ర అన్యాయం జరిగిందని, జీవో నెంబర్ 29 ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎం సిపిఐ( యు) పార్టీ మహబూబాద్ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ యాదవ్, గూడూరు మండల పార్టీ కార్యదర్శిబందెల వీరస్వామి, జిల్లా నాయకులు కటకం బుచ్చిరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పంట అవశేషాలను కాల్చడం వలన గాలి కాలుష్యం జరుగుతుంది



ప్రజలు శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొంటారు
పర్లపెల్లి జ్యోతి మండల వ్యవసాయశాఖ అధికారిని

కోడిమ్యాల మండల సమస్త రైతులను పార్లపల్లి జ్యోతి వ్యవసాయ శాఖ అధికారిని. మాట్లాడుతూ ఏమనగా వరికోత తరువాత పంట అవశేషాలు కాల్చవద్దని దీనివలన కలిగే నష్టాలను వివరించే ప్రయత్నం చేస్తున్నాము.కాల్చడం వల్ల గాలి కాలుష్యం జరుగుతుంది గాలిలో సి ఓ.2 శాతం, మీథేన్ లాంటి విషవాయువులు వెలువడుతాయి దీనివల్ల ప్రజలు శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొంటారు.కల్లుమండటం నీరు కారడం దగ్గుతో బాధపడతారు.ఉత్తర భారత దేశంలో పంజాబ్ రాష్ట్రంలో పంట అవశేషాలను కాల్చడం వల్ల దేశ రాజధాని ఢిల్లీ ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటుందో ప్రజలు కనీసం ఊపిరి పీల్చుకోలేనంతగా వాయువు కాలుష్యం ఉంది. ఇక రైతు భూమిలో కాల్చడం వల్ల కలిగే నష్టాలు 1) భూమిలో నత్రజని బంధం బలహీన పడుతుంది.2) ఉపయోగపడే బ్యాక్టీరియా సూక్ష్మజీవులు చంపబడుతాయి.3) ఉపయోగకర సూక్ష్మజీవులు చంపబడ్డప్పుడు హానికరమైన చీడపీడలు అభివృద్ధి చెందుతాయి.4) అవశేషాలు కాల్చినప్పుడు అవశేష స్థలాల్లో ఉన్న నత్రజని బాస్వరం ఆర్గానిక్ కార్బన్ పొటాషియం ఆవిరి అయిపోయి భూమికి అందుబాటులో ఉండవు.5) కాల్చిన భూమి నిర్జీవంగా మారుతుంది మరలా జీవం రావడానికి చాలా సమయం పట్టొచ్చు పరిష్కారం: పంట అవశేషాలను కాల్చకుండా ఒక తడిని ఇచ్చి కొంత సూపర్ చెల్లి కొద్ది రోజులు ఆగి పద్ధతి ప్రకారం దున్నడం వల్ల భూమి ఆరోగ్యంగా ఉంటుంది పర్యావరణం కూడా బాగుంటుంది కావున రైతన్నలందరూ ఈ యాసాంగి నుండి మా సూచనలు పాటించగలరని ప్రార్థన.

## నూతన ఉపాధ్యాయురాలుకు ఘన సన్మానం.



తెలంగాణ పత్రిక కోటగిరి నవంబర్ 17.నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని పోచారం కాలనీకి చెందిన దివంగత జర్నలిస్ట్ హంగర్గా గంగాధర్ మాజీ సర్పంచ్ స్వరూప కుమార్తె హంగర్గా వినీల ఇటీవల విడుదలైన డీఎస్సీ 2024 ఫలితాలలో జిల్లాలో మూడో ర్యాంకు సాధించి ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం పొందడంతో పోచారం కాలనీ వాసుల ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో సుద్దులం గంగామణి, గంగాసాగర్, సుజాత ,మమత,కళావతి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## ఇసుక లారీలతో మిర్చి పంటలు నాశనం

వాజేడు మండల ప్రతినిధి తెలంగాణ పత్రిక న్యూస్ నవంవాజేడు మండల కేంద్రంలో పేరూరు గ్రామపంచాయతీ పరిధిలో రాంపురం ఇసుక ర్యాంపు ఇసుక లారీలు ధర్మవరం గ్రామం రైతులు మిర్చి పంటల దారివైపు ఇసుక లారీలు రావటం వలన రైతులకు రాకపోకలు ఇబ్బంది కలుగుతుంది మిర్చి పంటలకు భారీ నష్టం కలుగుతుందని మిర్చి పంట రైతులు ఆదోలన చెందుతున్నారు. ఇసుకతోలకాలు పంట కాల పూర్తయిన తర్వాత ఇసుక లారీలను నడపాలని చెప్పడానికి వెళితే ధర్మవరం గ్రామానికి చెందిన రైతు గౌరవరపు చంద్రశేఖర్ అనే రైతు పై మా ఇష్టం వచ్చినట్టు నడుపుకుంటాము అడగడానికి మీరు ఎవరు అని ఇసుక కాంట్రాక్టు సిబ్బంది ఇష్టం వచ్చినట్లు మాట్లాడిందని అలాగే బెదిరింపులకు పాల్పడుతున్నారని. కాబట్టి నిబంధనలకు విరోధంగా ఇసుక తోలకాలను నిలిపివేయాలని ఆయా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని మా మిర్చి పంట లా కు నష్టము కలగకుండా మా కు న్యాయం చేయాలని అధికారులు కోరుచున్నాము.

## కుల గణన సర్వేకు అందరూ సహకరించాలి.

### -తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కేశంపేట్ మండల మాజీ జెడ్పిటిసి

తెలంగాణ పత్రిక, రంగారెడ్డి జిల్లా,నవంబర్ -17రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్రసామాజిక,ఆర్థిక,విద్య,ఉద్యోగ, రాజకీయ,కులాల సర్వేను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని,ఇందుకు అందరూ సహకరించాలని కోరారు కేశంపేట మండల మాజీ జడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు.అదివారం పాపిరెడ్డిగూడ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వేలో భాగంగా వారి గృహంలో కులగనన సర్వే జరిగింది.ఈ సందర్భంగా విశాల మాట్లాడుతూ,, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సర్వేలో తెలంగాణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

## బిజెపి పార్టీ బీసీ కుల గణనను ఎందుకు వ్యతిరేకిస్తున్నారు..?

### - తెలంగాణకో న్యాయం,బీహార్ రాష్ట్రానికో న్యాయమా..?-
### -బిసి కులగణన చేస్తే దాన్ని వ్యతిరేకించడం బీసీలను మోసం చేయడమే..
### - మీడియా సమావేశంలో బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్..



చిగురుమామిడి,నవంబర్ 17(తెలంగాణ పత్రిక): భారతీయ జనతా పార్టీ నాయకులు బీసీ కులగణనను ఎందుకు వ్యతిరేకిస్తున్నారని,బీసీ కుల గణనను వ్యతిరేకించడం బీసీలను మోసం చేయడమేనని బహుజన సమాజ్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ప్రశ్నించారు.ఆదివారం చిగురుమామిడి మండల కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పచ్చిమట్ల రవీందర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే,కుల గణనను సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టడం జరుగుతుందన్నారు.రోజుకు 80వేల మంది ఏన్యుమినేటర్లతో రాష్ట్రంలో కుల గణన చేయడం జరుగుతుందన్నారు.ఈ కుల గణన సర్వేలతో బీసీ,ఎస్సీ,ఎస్టీ అనగారిన వర్గాలకు న్యాయం జరిగే పరిస్థితి ఉంటుందన్నారు.బీసీలకు సబ్ ప్లాన్ నిధులు కచ్చితంగా కేటాయించవలసి ఉంటుందని,తెలంగాణ వచ్చిన తర్వాత బీసీలకు ఎంత బడ్జెట్ కేటాయించారని,ఎన్ని ఉద్యోగాలు వచ్చాయో అని వారు ప్రశ్నించారు.బిసి రిజర్వేషన్లు కూడా 21శాతంనుండి2శాతానికిపెరిగేఅవకాశాలుంటాయన్నారు.భవిష్యత్తు లో బీసీల జనాభా ప్రకారం ఎమ్మెల్యే,ఎంపీ స్థానాలను అన్ని పార్టీలు కేటాయించవలసిన పరిస్థితి ఉంటుందన్నారు.కావాలనే బిజెపి పార్టీఈకులగననపైతప్పుడుప్రచారంచేస్తుందన్నారు.బీహార్లో నితీష్ కుమార్ ప్రభుత్వం బీసీ కుల గణన చేస్తే శభాష్ అన్న ప్రధానమంత్రి మోడీ తెలంగాణలో బీసీ కుల గణన చేస్తే వ్యతిరేకించడం బీసీలను మోసం చేయడమేనని బీఎస్పీ పార్టీ పార్టీ పక్షాన అడగడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం డిసెంబర్ 9నాటికి సంవత్సరం అవుతుందని ఎంతోమంది కొత్త పెన్షన్ల కొరకు వృద్ధులు వికలాంగులు ఎదురుచూస్తున్నారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ వాగ్దానంలో భాగంగా పెన్షన్ల పెంపు 2వేల నుండి 4వేలకు పెంచాలని,నిరుద్యోగ భృతి ఇవ్వాలని బిఎస్పి పార్టీ పక్షాన డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలగందుల శంకర్,పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు వేల్పుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుపై సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ విఫలం..



### -నష్టపోయిన ప్రతి రైతుకి బోనస్ 500 ప్రకటించాలి..
### -సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య..

(తెలంగాణ పత్రిక ఖమ్మం:తల్లాడ నవంబర్ 17) ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు పై రాష్ట్ర ప్రభుత్వం పూర్తి విఫలమైందని మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ఆదివారం తల్లాడ మండలం పర్యటించినారు. తల్లాడ సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుపై దృష్టి కేంద్రకరించి రైతులకు మద్దతి ధర ప్రకటించాలని అలాగే వర్షాలు పడక నష్టపోయిన రైతులు దిక్కుతోచని స్థితిలో రైతుల అయామయంలో ఉన్నారని దళారులకు ధాన్యాన్ని అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని. సకాలంలో రాష్ట్ర ప్రభుత్వం మిల్లుల యాజమాన్యులతో చర్చలు జరపకపోవడం ఎవరైతే గ్రామాల్లో కొనుగోలు కేంద్రాన్ని ఆలస్యమై అమ్మకానికే వర్షాలతో ఇబ్బంది పడ్డారో ఆ రైతులకు కూడా బోనస్ 500 ప్రకటించాలని ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఇప్పటికైనా కొనుగోలు వేగవంతం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం.అలాగే ప్రతి రైతులు ఈ సంవత్సరం వర్షాలు రావడం వల్ల దిగుబడి మూడు క్వింటాలు కూడా రాకపోవడం సీసీఐ కేంద్రాల వద్ద తేమ శాతం పేరుతో కొనకపోవడం రైతులు ఏ దిక్కుతోచని పరిస్థితిలో దళారులకు విక్రయించడం ద్వారా పూర్తిగా నష్టపోతున్నారు కాబట్టి సీసీఐ కొనుగోలు కేంద్రం రైతాంగానికి ప్రయోజనం కాకుండా దళారులకు ప్రయోజనంగా ఉంటుందని కేంద్ర ప్రభుత్వం సిసిఐ కేంద్రాలను జోక్యం చేసుకొని తేమశాతం పేరుతో లేకుండా కొనుగోలు జరపాలని మిర్చి రైతుల కూడా సరైన గిట్టుబాటు ధర ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,సొసైటీ చైర్మన్ రెడెం మోహన్ రెడ్డి, దుగ్గిదేవర వెంకట లాల్, కేతినేని చలపతిరావు,బద్దం కోటిరెడ్డి, రుద్రాక్ష బ్రహ్మం, దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, దగ్గుల రాజశేఖర్ రెడ్డి,కటికి నరసింహారావు, సిపిఎం మండల నాయకుడు గుడిపల్లి వెంకటయ్య, సంఘసాని శ్రీనివాసరావు,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ను పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట నవంబర్ 17( తెలంగాణ పత్రిక ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఇటీవల హెర్నియా ఆపరేషన్ చేయించుకున్న విషయాన్ని తెలుసుకున్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నర్సంపేట పట్టణంలోని వారి స్వగ్రామానికి వెళ్లి పరామర్శించడం జరిగింది..ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు భూంపెల్లి దేవేందర్ రావు, వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, దుగ్గొండి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నూరి కిరణ్ రెడ్డి, ఒలిగే నర్సింగరావు, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ రాజేశ్వరరావు, నర్సంపేట బ్లాక్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీరం భరత్ రెడ్డి, కీసరి వెంకటేశ్వర్లు, పట్టణ పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు బిట్ల మనోహర్, జన్ను మురళి, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కే షఫిక్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొంత రంజిత్, నర్సంపేట పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గద్ద అఖిల్, తదితరులు పాల్గొన్నారు..

## .మా అనాథ వృద్ధాశ్రమ స్థాపన నుండి నివాసముంటున్న వాసి రవీందర్ మృతి..



### -అన్ని తానై అంతిమ కార్యక్రమాలు నిర్వహించిన మల్లుగారి నర్సయ్య గౌడ..

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 17:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మల్లుగారి నర్సయ్య గౌడ్ మా అనాథ అభాగ్యుల కోసం వృద్ధాశ్రమం నిర్మించారు ఏ దిక్కు లేని వాళ్ళకి ఆ దేవుడే దిక్కని నమ్మి వచ్చిన అనాథ వృద్ధాశ్రమ వాసి రవీందర్ అనారోగ్యంతో ఆదివారం రోజున మృతి చెందాడు. మా అనాథ వృద్ధాశ్రమం నెలకొల్పి 18 సంవత్సరాలు కాగా అప్పటినుండి వృద్ధాశ్రమంలో నివాసం ఉంటున్న రవీందర్ కు అన్ని తానై స్వయంగా అంత్యమ సంస్కారాలు నిర్వహించి మానవతా మూర్తికి మరో ప్రతిరూపంగా మా అనాథ అభాగ్యుల వృద్ధాశ్రమ నిర్వాహకులు నర్సయ్య గౌడ్ ఆదర్శంగా నిలిచారు. మండల కేంద్రంలో గత 18 సంవత్సరాల నుండి ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం పొందకుండా విరాళాలు సేకరించకుండా ఆత్మీయల సహకారంతో స్వయంగా అన్నీ తానే అనాథ వృద్ధులను ఆదరించి అక్కున చేర్చుకుని ఆశ్రయం కల్పిస్తూ స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న మా అనాథ అభాగ్య వృద్ధాశ్రమంలో గత 18 సంవత్సరాల నుండి నివాసముంటున్న రవీందర్ కు 15 సంవత్సరాల నుండి బీపీ షుగర్ రావడంతో అప్పటినుండి ఇప్పటివరకు అన్ని రకాల సేవలు స్వయంగా నిర్వాహకులు నిర్వహించారు.గత మూడు నెలల నుండి బిపి షుగర్ ఎక్కువ కావడంతో మంచానికే పరిమితం కాగ కాలుకి గాయం అవ్వడంతో ఎల్లారెడ్డిపేట అశ్విని హాస్పిటల్ డాక్టర్ సత్యనారాయణ కామారెడ్డి లోని డాక్టర్ మక్బూల్ డాక్టర్ ప్రవీణ్ డాక్టర్ శ్రావణ్ మండల కేంద్రంలోని ఆర్ఎంపి మల్లేశం యాదవ్ లు పలు రకాల వైద్య సేవలుఉచితంగా అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న రవీందర్ కు వైద్య సేవలతో పాటు నర్సయ్య గౌడ్ స్వయంగా అంతిమ శ్వాస వరకు సేవలు అందించారు. మానవతా సంబంధమే పవిత్రమైనదిగా భావించి స్వయంగా రవీందర్ కు అంతిమ సంస్కారాలు లాంఛనంగా నిర్వహించారు. ఇప్పటి వరకు ఆశ్రమంలో 27 మంది చనిపోగా నరసయ్య గౌడ్ స్వయంగా దహన సంస్కారాలు నిర్వహిస్తూ వస్తున్నాడు. ఈ సందర్భంగా రవి మృతి పట్ల నిర్వాహకులు నరసయ్య గౌడ్ స్పందిస్తూ1000 అశ్వమేధ యాగాల కన్నా లక్ష దేవాలయాలు దర్శన భాగ్యం కన్నా అనాథ శవం అంతిమ సంస్కారం వల్ల కలిగే పుణ్యం పవిత్రమైందని అన్నారు అభాగ్యులను ఆదుకోవడం ఆదరించడం సామాజిక బాధ్యతగా భావించాలన్నారు రవి మృతి పట్ల వృద్ధాశ్రమంలోని వృద్ధులందరూ శోకసముద్రంలో మునిగిపోయారు రవి దూరపు బంధువులు రోధిస్తూ చిన్నప్పటినుండి మాకు ఎన్నో సేవలు చేశారు గాని నరసయ్య గౌడ్ కి మాత్రమే సేవ చేసే అదృష్టం కలిగిందని శోకసముద్రంలో మునిగిపోయారు నరసయ్య గౌడ్ సేవా భావానికి పలువురు మానవతావాదులు ప్రశంసలు అందిస్తూ ఆదర్శమూర్తిగా అభినందించారు ఈ అంత్యక్రియలో పాల్గొని మానవతావాదులు ఎడబోయిన రాజు ఏగదండి స్వామి మహమ్మద్ హమీద్ చేపూరి సంతోష్ చారి బొంగు మల్లేశం యాదవ్ గుడికాడి మహేష్ యాదవ్ కొత్తపల్లి నర్సింలు గుడి కాడి కుమార్ ప్రభాకర్ సింగారం హెల్పింగ్ హాండ్స్ నాగరాజ్ రాజు శ్రీహరి లతో పాటు పలువురు పాల్గొన్నారు

# 2026 దాకా న్యాచురల్ స్టార్ బిజీ..!



టాలీవుడ్ లో వరుస సినిమాలు చేస్తూ వాటిని సూపర్ హిట్లుగా మలుస్తూ సూపర్ ఫాం లో ఉన్నాడు న్యాచురల్ స్టార్ నాని అదేంటో ఇతర హీరోలు అదే మీడియం రేంజ్ హీరోలు కొత్త వారితో చేసే సినిమాలు దారుణంగా పోతుంటే నాని ఇంట్రడ్యూస్ చేస్తున్న దర్శకులు మాత్రం అదరగొట్టేస్తున్నారు. లాస్ట్ ఇయర్ దసరా, హాయ్ నాన్న సినిమాలతో టాలీవుడ్కి శ్రీకాంత్ ఓదెల,శౌర్యువ్ అనే ఇద్దరు దర్శకులను పరిచయం చేసిన నాని ఈ ఇయర్ సరిపోదా శనివారం అంటూ వివేక్ ఆత్రేయతోమరో సూపర్ హిట్ అందుకున్నాడు. అయితే వివేక్ ఆత్రేయ ఆల్రెడీ3 సినిమాలు చేశాడు. నానితో అంటే సుందరానికీ చేసినా అది కమర్షియల్ గా వర్క్ అవుట్ కాకపోవడంతో సరిపోదా శనివారం తో లెక్క సరి చేశాడు. ఇక ఇలా హిట్ కొట్టాడో లేదో అలా మరో సినిమా షురూ చేశాడు. శైలేష్ కొలను డైరెక్షన్ లో హిట్ 3 చేస్తున్నాడునాని. ఈ సినిమాను హిట్ ఫ్రాంచైజ్ లో భాగంగా భారీ స్కేల్ లో తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా 2025 మే రిలీజ్ ఉంటుందని తెలుస్తుంది. ఈ సినిమా చివరి దశలో ఉన్నప్పుడే సుజిత్ డైరెక్షన్ లో సినిమా సెట్స్ మీదకు తీసుకెళ్లే ప్లాన్ లో ఉన్నాడునాని. సో సుజిత్ సినిమాఎలా లేదన్నా 6నెలలు టైం పడుతుం ది. దానితో పాటుగా నాని శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్ లో సినిమా కూడా నెక్స్ట్ ఇయర్ రాబోతుంది.ఇక నానితో నెక్స్ట్ సినిమా చేయాలి అంటే అది 2026 లోనే కుదురుతుంది. ఓపక్క బడా హీరోలంతా కూడా పాన్ ఇండియా సినిమాలతో రెండు మూడేళ్లు టైంతీసుకుంటుంటే ఇటు నాని కూడావరుస సినిమాలతోక్యలెండర్ ఫిల్ చేసుకు న్నాడు.నాని సినిమాఅంటే మినిమం గ్యారెంటీ అనిపించేలా చేసుకు న్నాడు.దసరా, సరిపోదా శనివారం సినిమాలతో మాస్ హిట్లు కూడా అందుకున్నాడు. సో ఇక మీదట నాని ఎలాంటి సినిమా అయినా చేసే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు.నానికొత్త సినిమాచేయాలంటే మరో రెండేళ్లు వెయిట్ చేయాల్సిందే అని చెప్పొచ్చు. టైర్2 హీరోల్లో నాని మాత్రం సూపర్ జోరు కొనసాగిస్తున్నాడు. సరిపోదా శనివారంతో టైర్1కి ప్రమోట్ అయినట్టు చెబుతున్నా దసరా తర్వాత 100 కోట్లు కొట్టి తన బాక్సాఫీస్ స్టామినా ఇది అని ప్రూవ్ చేసుకునేలా చేస్తున్నాడు నాని.

# రాశీ ఖన్నా దుమారం



టాలీవుడ్ టు బాలీవుడ్ రాశీఖన్నా జర్నీ గురించి తెలిసినదే. ఇక్కడ అడపాదడపా అవకాశాలు అందుకుంటున్న రాశీ ఇటీవల హిందీ చిత్రసీమపైనా గురి పెట్టింది. అక్కడ షాహిద్ లాంటి స్టార్ సరసన నటించింది. పెద్ద తెర, ఓటీటీ రెండు చోట్లా అవకాశాలు అందుకుంటూ కెరీర్ ని బ్యాలెన్స్ చేస్తోంది. మరోవైపు తమిళంలోను ఈ బ్యూటీ నటిస్తోంది. హిందీలో వరుసగా ప్రయోగాలు చేస్తోంది ఈ బ్యూటీ. ప్రస్తుతం ట్వల్త్ ఫెయిల్ నటుడు విక్రాంత్ మాస్సేతో కలిసి మరో ప్రయోగాత్మక చిత్రంలో నటిస్తోంది. ఇది నిజ ఘటనల ఆధారంగా రూపొందుతోంది.గుజరాత్ అల్లర్లు, గోద్రాలో సబర్మతి ట్రెయిన్ దహనం నేపథ్యంలో రూపొందుతున్న సబర్మతి రిపోర్ట్ తన కెరీర్ లో పెద్ద మలుపునిస్తుందని రాశీ భావిస్తోంది. గోద్రా సంఘటన, గుజరాత్ అల్లర్ల ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. గతంలో ఖ్రూ ఆఫీసర్ మనోజ్ శర్మగా నటించిన విక్రాంత్ మాస్సే ది సబర్మతి రిపోర్ట్లో హిందీ జర్నలిస్ట్గా నటిస్తున్నాడు. విక్రాంత్- రాశితో పాటు, జవాన్ నటుడు రిద్ధి డోగ్రా కూడా ఈ చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్రలో కనిపించబోతున్నారు. యాటిట్యూడ్ స్టార్ మరోవైపు తెలుగులో తెలుసు కదా, తమిళంలో మేధావి చిత్రాల్లోను రాశీ నటిస్తోంది. టిఎంఇ అనే హిందీ చిత్రంలోను నటిస్తూ బిజీగా ఉంది. ఈ సినిమాలన్నీ రిలీజ్ లకు వచ్చే లోపు రాశీ వరుస ఫోటోషూట్లతో సోషల్ మీడియాల్లో అభిమానులకు టచ్ లో ఉంటోంది. ఈ భామ నిరంతర ఫోటోషూట్లు యువతరంలో గుబులు పుట్టిస్తున్నాయి. ప్రస్తుతం లండన్ ట్రిప్ నుంచి కొన్ని అరుదైన క్లిక్స్ ని షేర్ చేస్తోంది. అక్కడ మిట్ట మధ్యాహ్నం విహారంలో ఉన్నప్పటి ఫోటోగ్రాఫ్ ఒకటి అంతర్జాలంలోకి వచ్చింది. పూర్తిగా ఉలెన్ కోట్ తో కప్పుకుని, రాశీ స్టైలిష్ లుక్ లో కనిపించింది. లండన్ లో చలి వాతావరణాన్ని తట్టుకునేందుకు ఈ భామ స్పెషల్ కేర్ తీసుకుంటోందని అర్థ మవుతోంది. లండన్ లో రాశీ రియల్ క్వీన్ ని తలపిస్తోంద ంటూ అభిమానులు ఈ లుక్ కి కాంప్లిమెంట్లు ఇస్తున్నారు. ప్రస్తుతం ఈఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్గా మారుతోంది.

# పింక్ బ్యూటీలో శామా మెరుపు మురిపం..



బాలీవుడ్ హాట్ బ్యూటీ శామా సికిందర్ ఇన్ స్టా యాక్టివిటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. నిత్యం డిజైనర్ దుస్తుల్లో శామా సెగలు నెట్టింట చర్చకొస్తుంటాయి. ఎలివేషన్ లో తనదైన మార్క్ తప్పనిసరి ఎన్నోసార్లు ప్రూవ్ చేసింది. హీటెక్కించే ఘాటు ఫోజులతోకుర్రకారుని అలరించడం అమ్మడి ప్రత్యేకత. డిజైనర్ దుస్తులేసినా.. సంప్రదాయ దుస్తులైనా షామా అందానికి కుర్రాళ్లంతా ఫిదా అవ్వాల్సిందే. మార్కెట్ లో పోటీని తట్టుకుని నిలవాలంటే? ఆ మాత్రం తప్పదంటూ ముందుకు సాగిపోతుంది. సినిమా ఛాన్సులు తగ్గినా ఇంకా మీడియాలో ఫాంలో కనిపిస్తుందంటే? కారణం ఈ రకమైన ఎలి వేషన్లు అనడంలో ఎలాంటి సందేహం లేదు. తాజాగా అమ్మడు గులాబీ వర్ణం టైట్ ఫిట్ దుస్తుల్లో సెగలు పుట్టిస్తోన్న వైనానికి ఫిదా అవ్వాల్సిందే. పింక్ దుస్తులపై మ్యాచింగ్ యాక్సరసీస్..అమ్మడి అలంకరణ ప్రతీది శామిని మరింత అందంగా తీర్చిదిద్దాయి. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. ఈ ఫోటో పై ఇంట్రెస్టింగ్ కామెంట్ కూడా వదిలింది. మీరు నన్ను చూస్తున్నారా? లేదా? నేనుమీ ద్వారా చూస్తున్నానా! అంట చమత్కరించింది. మరి ఎవరు ఎవరి ద్వారా చూస్తున్నారా? కుర్రాళ్లంతా కామెంట్ బాక్స్లో చెప్పాల్సిన సమయం వచ్చే సింది. ఎలాంటి కామెంట్లు వస్తాయో చూద్దాం. కానీ శామా అందానికి కుర్రాళ్లంతా ఫిదా అవుతున్నారు. తమదైన శైలిలో ప్రపోజల్స్ గుప్పిస్తున్నారు. ఇక షామా కెరీర్ సంగతి చూస్తే ప్రేమ్ అగాన్ సినిమాతో బాలీవుడ్ లోఎంట్రీ ఇచ్చింది.ఆతర్వాత -మన్..ది డెడ్లీ పార్ట్..బస్తీ..దూమ్ ధడాకా..కాంట్రాక్ట్ ..సెక్సాహెూలిక్ లాంటి సినిమాల్లో నటించింది. బ్యూటీ చివరిసారిగా నటించిన బైపాస్ రోడ్ రిలీజ్ అయి మూడేళ్లు అవుతుంది. అప్పటి నుంచి కొత్త అవకాశాలేవి అందుకోలేదు.

# మెగాస్టార్ 'విశ్వంభర' సినిమాకు ఓటీటీ సమస్య..?




ప్రస్తుతం సినిమాలకు థియేట్రికల్ హక్కుల బిజినెస్తో సమానంగా జరుగుతుంది ఓటీటీ వ్యాపారం. ఓ సినిమా నిర్మాణంలో ఖర్చుపెట్టిన వ్యయంలో దాదాపు అరవై శాతం పైగా ఓటీటీ హక్కుల రూపంలో వస్తుందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. అయితే ఇది ఆ సినిమాలో నటీనటులు, దర్శకుడు ఇతర అంశాలపై ఆధారపడి ఉంటుంది. చిన్న సినిమాల ఓటీటీ హక్కులు తీసుకోవడంలో కాస్త బెట్టు చేసినా ఓటీటీ సంస్థలు ముఖ్యంగా అగ్రతారలు నటించే సినిమాల హక్కులు కొనడంలో పోటీ పడుతుంటాయి.

అయితే ఇప్పుడు అగ్రతారల విషయంలో కూడా హక్కులను కొనే ధర విషయంలో ఓటీటీ సంస్థలు అచితూచి అడుగులేస్తున్నాయట. ఇప్పుడు విశ్వంభర ఓటీటీ హక్కుల విషయంలో నిర్మాతలు కోట్ చేసిన అమౌంట్ను ఇవ్వడానికి ఓటీటీ సంస్థలు ఆలోచనలో పడ్డారని తెలుస్తోంది. మెగాస్టార్ చిరంజీవి హీరోగా వశిష్ట మల్లిడి దర్శకత్వంలో యూవీ క్రియేషన్స్ సంస్థ ఈ సినిమాను నిర్మిస్తోంది.

సినిమా నిర్మాణ వ్యయం పెరగడంతో విశ్వంభర హక్కుల కోసం పోటీపడుతున్న ఓటీటీ సంస్థలకు నిర్మాతలు అత్యధిక అమౌంట్ను కోట్ చేశారు. అయితే నిర్మాతలు ఆశిస్తున్న దానిలో సగం ధరకే ఓటీటీ సంస్థలు విశ్వంభర హక్కులు తీసుకోవడా నికి మొగ్గు చూపుతున్నారని సమాచారం.

ఓటీటీసంస్థలు ఇచ్చినా ఆఫర్ చూసి నిర్మాతలు మా సినిమాను ఇంత తక్కువకు అడగడం ఏమిటి అని ఆశ్చర్యపోతున్నారని తెలుస్తోంది. అయితే ఒకప్పుడు ఓటీటీ హక్కుల కోసం పోటీ పడిన సంస్థలు ఇప్పుడు కాస్త స్పీడును తగ్గిస్తూ.. ఓటీటీ రైట్స్ విషయంలో అచితూచి వెళ్లడమే అందుకు కారణమని తెలుస్తోంది..!

# సందీప్ వంగా.. జూనియర్ ఎన్టీఆర్.. ఏంటి మ్యాటర్?




యంగ్ టైగర్ ఎన్టీఆర్ దేవర మూవీ ట్రైలర్ రిలీజ్ కోసం ముంబై వెళ్లారు. అక్కడ ట్రైలర్ ఈవెంట్ జరగబోతోంది. ఈ ఈవెంట్ భారీగానే ప్లాన్ చేస్తున్నారు. ఇదిలాఉంటే ట్రైలర్ రిలీజ్ కి ముందు స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా జూనియర్ ఎన్టీఆర్ మీట్ అయ్యారు. ఎన్టీఆర్ స్టే చేస్తున్న హెూటల్ కి సందీప్ రెడ్డి వంగా వెళ్లి కలిసినట్లు తెలుస్తోంది. ఇద్దరు కొద్దిసేపు మాట్లాడుకున్నారంట అయితే వీరిద్దరూ ఏం మాట్లాడుకున్నారు అనేది మాత్రం బయటకి రాలేదు. దేవర మూవీ ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ కి సందీప్ రెడ్డి వంగా కూడా హాజరయ్యే అవకాశం ఉందనే టాక్ అయితే బిటౌన్ లో వినిపిస్తోంది. సందీప్ రెడ్డి వంగా అర్జున్ రెడ్డి మూవీ బ్లాక్ బస్టర్ తర్వాత బాలీవుడ్ వెళ్లిపోయారు. చాలా కాలంగా ముంబైలోనే ఉంటున్నారు. అర్జున్ రెడ్డి సినిమాని హిందీలో కబీర్ సింగ్ గా రీమేక్ చేసి సూపర్ హిట్ అందుకున్నారు. గత ఏడాది రణబీర్ కపూర్ తో యానిమల్ సినిమా తో ప్రేక్షకుల ముందుకొచ్చారు. ఈ సినిమా సెన్సేషన్ హిట్ అయ్యిం ది. దీని తర్వాత ప్రస్తుతం ప్రభాస్ తో స్పిరిట్ సినిమాని సెట్స్ పైకి తీసుకెళ్లడానికి రెడీ అవుతున్నాడు. బాలీవుడ్ బడానిర్మాణ సంస్థ టి-సిరీస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ ఏడాది ఆఖరులో మూవీ స్టార్ట్ అవ్వొచ్చని అనుకుంటున్నారు. స్పిరిట్ మూవీ ప్రీప్రొడక్షన్ వర్క్ ముంబైలోనే జరుగుతోంది. దేవర ట్రైలర్ లాంచ్ కి తారక్ అటెండ్ అవ్వడంతో సందీప్ రెడ్డి వంగా వెళ్లి కలిసారని తెలుస్తోంది. వీరిద్దరూ ఒకే ఫ్రేమ్ లో ఉన్న ఫోటో ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ఎన్టీఆర్ ఒక సినిమా చేస్తే చూడాలని ఈ ఫోటోచూసిన ఫ్యాన్స్కామెంట్స్ చేస్తున్నారు.

అయితే వీరిద్దరి కాంబినేషన్ లో సినిమా వచ్చే ఛాన్స్ అయితే ఇప్పట్లో సాధ్యం కాదని చెప్పొచ్చు. ఎన్టీఆర్ దేవర తర్వాత హిందీలో వార్ 2 మూవీ కంప్లీట్ చేయాల్సి ఉంది. అలాగే ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో డ్రాగన్ మూవీని సెట్స్ పైకి తీసుకొని వెళ్లబోతున్నాడు. ఈ రెండుసినిమాల తర్వాత మరలదేవర పార్ట్ 2స్టార్ట్ అయ్యే ఛాన్స్ ఉంది. మరోవైపు సందీప్ రెడ్డివంగా కూడా స్పిరిట్ తర్వాత యానిమ ల్ పార్క్, ఐకాన్ స్టార్ట్ మూవీ లైన్ అప్ లో పెట్టుకొని ఉన్నారు.

# అంతా నన్ను మలయాళీ అనుకుని అలా అడుగుతుంటే నవ్వొస్తుంది..



తన గురించి చాలామందికి తెలియని విషయాలను మీడియా సాక్షిగా బయటపెట్టేసింది జాతీయ ఉత్తమనటి నిత్యామీనన్. 'తిరుచిత్రాంబలం' చిత్రానికి గాను జాతీయ ఉత్తమనటిగా ఇటీవలే ఆమె ఎంపికైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన కుటుంబం గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది నిత్యమీనన్.'నా అసలు పేరు ఎన్.ఎస్.నిత్య. ఎన్.ఎస్ అనేది నా ఇంటిపేరు కాదు. 'ఎన్'అంటే నళిని.. మా అమ్మ పేరు. 'ఎస్' అంటే సుకుమార్.. మా నాన్నపేరు. వారి పేర్లలోని మొదటి అక్షరాలను తీసుకొని అలా పెట్టుకున్నా. మా ఫ్యామిలీలో ఇం టి పేర్లను వాడరు. కులాన్ని పేర్లతో ముడిపెట్టడం మా ఇంట్లో ఇష్టం ఉండదు. అయితే.. వృత్తి రీత్యా దేశవిదేశాలు తిరగాల్సిరా వడంతో తప్పనిసరై పాస్పోర్ట్లో నా పేరుకు'మీనన్'ని జత చేశా. అది కూడా న్యూమరాలజీ ఆధారంగా. ఈ'మీనన్'వల్ల నన్నందరూ మలయాళీ అనుకుంటారు. ప్రొడక్షన్ హౌస్ వాళ్లు ఫోన్ చేసి 'టికెట్ కొచ్చి నుంచి వేయమంటారా మేడమ్..' అని అడుగుతుంటారు. నాకు నిజంగా నవ్వొస్తుంటుంది. నిజానికి మేం బెంగళూర్ వాసులం. మూడు తరాలుగా మా కుటుంబం అక్కడే ఉంటుంది. స్కూల్లో నా సెకండ్ లాంగ్వేజ్ కన్నడ' అంటూ అసలు విషయాలు చెప్పి అందర్నీ ఆశ్చర్యానికి గురిచేశారు నిత్య మీనన్.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## అదుపుతప్పి ఎత్తిపోతల పంప్ గోడకి డీ కొని యువకుడి మృతి



వెల్గటూర్/నవంబర్ 17 (తెలంగాణ పత్రిక).నిన్న రాత్రి ఎండపల్లి మండలం అంబారిపేట గ్రామానికి చెందిన ఆరెల్లి విజ్ఞేష్,లింగపల్లి లక్ష్మణ్ ఇద్దరు బైక్ పై వారి స్వగ్రామానికి వెళ్తూ వెల్గటూర్ మండలం ముత్తునూర్ గ్రామ శివారులోని ముక్తేశ్వర ఎత్తిపోతల పథకం కుండీ(గోడ) కి అదుపు తప్పి డీ కొనడం వల్ల విజ్ఞేష్ అక్కడిక్కడే మృతి చెందాడు. లక్ష్మణ్ కి స్వల్ప గాయాలు కావడంతో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.తన కొడుకు మృతి పై ఆరెల్లి శంకరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు %వా×% ఉమాసాగర్ దర్యాప్తు చేస్తున్నారు.

## కిష్టాపూర్ తాండకు చెందిన కిషోర్ నాయక్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు



తెలంగాణ పత్రిక :పానుగల్ మండలం ప్రతినిధి: పానుగల్ మండల పరిధిలోని కిష్టాపూర్ తండా కు చెందిన పార్టీ గ్రామ అధ్యక్షులు పీర్య నాయకు కుమారుడు కిషోర్ నాయక్ రోడ్ ప్రమాదంలో అస్మితంగా మృతి చెందడం జరిగింది ఇట్టి విషయాన్ని తెలుసుకున్న పానుగల్ మండల మాజీ ఎంపీపీ యం.శ్రీధర్ రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు పరామర్శించిన వారిలో మాజీ సర్పంచులు వెంకటయ్య నాయుడు,,గోపాల్ రెడ్డి,,చంద్రునాయక్,, %దీ=వా% నాయకులు కుటుంబ సభ్యులను పరామర్శించారు..

## మధిరలో ప్రత్యక్షమైన అఘోరి.



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 17): ఓ ప్రైవేట్ హాస్పిటల్ ప్రారంభ పూజా కార్యక్రమాలకు హాజరైన అఘోరి.ఆ ప్రైవేట్ ఆస్పత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని.ఈ సందర్భంగా అఘోరి కాళ్లు మొక్కి ఆశీర్వాదం తీసుకున్న డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని

## గీత కార్మికుడిని పరామర్శించిన ఎమ్మెల్సీ



రాయికల్ నవంబర్ 17(తెలంగాణ ప్రతిక):రాయికల్ పట్టణానికి చెందిన బొల్లపల్లి రాములు (54) ఆదివారం ఉదయం తాటి చెట్టు ఎక్కుతుండగా కాలుజారి ప్రమాదవశాత్తు కింద పడటంతో తీవ్ర గాయాలు కాగా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గీత కార్మికుని పరామర్శించి మెరుగైన వైద్య చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. ప్రభుత్వపరంగా ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరారు.

## చారిత్రక సంపదపై నిర్లక్ష్యపు నీడ

అరుదైన, ఘనమైన చారిత్రక వారసత్వాన్ని కలిగిన జిల్లా జగిత్యాల. గోదావరినది పరీవాహకంగా అధికంగా ఉండి, మానవ కోటి నాగరికత అభివృద్ధి మూలాలు కలిగిన నేల. తొలి రాతియుగం, మలి రాతియుగం ఆనవాళ్లు, రాకాసి గూళ్లు, పురాతన పునాదులు ఉన్న ప్రాంతం. దక్షిణ భారత దేశాలను సమైక్యం చేసి పరిపాలించిన శాతవాహనుల తొలి రాజధాని అయిన కోటి లింగాలకు ఆలవాలంగా, అరుదైన కాకతీయుల త్రికుటాలయాలకు, చాళుక్యుల నిర్మాణాలకు కేంద్రంగా, పోలవాస మేదరాజులు పాలించిన ఈ క్షేత్రంలో చారిత్రక సంపద నిర్లక్ష్యపు నీడలో మగ్గుతున్నది. అధికారులు, ప్రజాప్రతినిధుల పట్టింపులేక ఆరుబయటే ఎండకు ఎండుతూ, వానకు తడిసిపోతున్నది. పురావస్తు అవశేషాలను నిర్లక్ష్యం చేయడంతో కాలక్రమంలో కాలగర్భంలో కలిసిపోగా, మరికొన్నింటిని కరీంనగర్, హైదరాబాద్ చారిత్రక, పురావస్తు ప్రదర్శన శాలలకు యంత్రాంగం తరలించింది. అయితే జగిత్యాల జిల్లాగా ఏర్పడ్డ నేపథ్యంలో గతంలో ఇక్కడి నుంచి వివిధ ప్రదర్శన శాలలకు తీసుకెళ్లి అరుదైన వస్తువులు, నాణేలను తిరిగి తెప్పించాలని, జిల్లాలోని చారిత్రక సంపదను కాపాడాలని డిమాండ్ వినిపిస్తున్నది.

# నేడే టిఆర్ఆర్ ఆర్థో, యాక్సిడెంట్ కేర్ యూనిట్ ప్రారంభం

### ముఖ్య అతిథులుగా ముగ్గురు మంత్రులు, ముగ్గురు ఎంపీలు, ఎమ్మెల్యేలు

### మీడియా సమావేశంలో డా.తోట లక్ష్మణ్ కుమార్ వెల్లడి

తెలంగాణ పత్రిక ప్రతినిధి/ ఖమ్మం:ఖమ్మం నగరంలో ఆధునిక వైద్య సేవలతో వైరా రోడ్డులోని పాత ఆరోగ్య హాస్పిటల్ భవనంలో టీ ఆర్ ఆర్ ఆర్థో, యాక్సిడెంట్ కేర్ యూనిట్ హాస్పిటల్ ను ప్రారంభిస్తున్నామని అధునాతన ఆర్థోపెడిక్ సర్జన్, ఖమ్మం 48వ డివిజన్ కార్పొరేటర్ దంపతులు తోట గోవిందమ్మ, తోట రామారావు దంపతుల తనయుడు డా. తోట లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఖమ్మం లోని 48వ డివిజన్లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తాను ప్రారంభించుకోనున్న నూతన హాస్పిటల్ గురించి డా లక్ష్మణ్ కుమార్ వివరించారు. ఈ సందర్భంగా డా.లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.... ఆర్థోపెడిక్ వైద్య విభాగానికి సంబంధించి రింగ్ రీ కన్ స్ట్ర క్టివ్ సర్జరీలో తాను ప్రావీణ్యం కలిగి ఉన్నానని, ఖమ్మంలోని ఓ ప్రఖ్యాతిగాంచిన ఆర్థోపెడిక్ యాక్సిడెంట్ కెర్ హాస్పిటల్ లో నాలుగు వేలకు పైగా సర్జరీలు విజయవంతంగా పూర్తి చేసినట్లు డాక్టర్ లక్ష్మణ్ కుమార్ మీడియా తెలిపారు. వైద్యరంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకొని ప్రజల కోసం సేవా భావంతో పనిచేస్తానని తెలియజేశారు. తన ప్రాంత ప్రజలకు తక్కువ ధరకే ఆధునిక వైద్యం అందించేందుకు కృషి చేస్తానని అన్నారు.

**నేడే నూతన హాస్పిటల్ ప్రారంభం...**

**హాజరుకానున్న రాజకీయ ప్రముఖులు**

నేడు ఖమ్మంలో నూతనంగా ప్రారంభించనున్న టీఅర్ ఆర్ ఆర్థో, యాక్సిడెంట్ కేర్ యూనిట్ హాస్పిటల్ ను ప్రారంభించేందుకు ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు రేణుక చౌదరి, రామ సహాయం రఘురామిరెడ్డి, బీఆర్ఎస్ రాజ్యసభ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్,



మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, కార్యక్రమంలో వీరితోపాటు మేయర్ పూనుకొల్లు నీరజ, మాజీ ఎమ్మెల్యే లు, కార్పోరేటర్లు, తదితరులు హాజరుకానున్నారని డా లక్షణ్ కుమార్ తెలిపారు. నేడు హాస్పిటల్ ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లాలోని ప్రజలకు తన వంతుగా సేవా భావంతో తాను వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని ఆర్థోపెడిక్ సర్జన్ తోట లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ కార్పొరేటర్, ఖమ్మం నగరానికి చెందిన మాజీ కార్పొరేటర్ తోట రామారావు ఆయన సతీమణి ప్రస్తుత 48వ డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ, మాజీ కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం, అయన సతీమణి 51వ డివిజన్ కార్పొరేటర్ శీలంశెట్టి రమ పాల్గొన్నారు.

## గ్రూప్ -3 పరీక్షలకు జగిత్యాల పోలీసుల ప్రత్యేక సర్వీస్

### ఉచిత వాహన సౌకర్యాలు

జగిత్యాల పట్టణం నవంబర్ 17( తెలంగాణ పత్రిక ) ఒక్క నిమిషం ఆలస్యంతో ఎందరో నిరుద్యోగులు ఉద్యోగార్హత పరీక్ష రాయలేక కన్నీళ్ల పాలయిన సంఘటనలతో స్పందించిన జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ గ్రూప్ 3 పరీక్షార్థుల కోసం చేసిన సేవలతో నిరుద్యోగులు హ్యాపీకి గురైన యదార్థమిది. గత ప్రభుత్వం, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ గ్రూప్ పరీక్షల సమయాల్లో ఎందరో నిరుద్యోగులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోలేక అర్హత పరీక్ష రాయలేక పోయారన్నది అందరికి తెలిసిందే. ఈ ఆదివారం, సోమవారాల్లో జరిగే గ్రూప్ 3 పరీక్ష రాయడానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే నిరుద్యోగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జగిత్యాల కు కరీంనగర్ నుండి ఆ రూట్లో వచ్చే పరీక్షార్థుల కోసం టి.ఆర్. నగర్ కెనాల్ వద్ద పోలీస్ హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాలకు రాసేవారిని తీసుకెళ్లెందుకు ద్విచక్ర వాహనాలతో పోలీసులను సిద్ధం చేసిన ఎస్పీ సారద్యంలోని డి.ఎస్పీ, సీఐ ల బృందం అక్కడే ఉచిత ఆటో సౌకర్యం కల్పించి అక్కడి నుంచే పరీక్షాకేంద్రానికి పంపించే ఏర్పాట్లు చేశారు. అలాగే కొత్త బస్టాండ్, జగిత్యాల పాత బస్టాండ్ ప్రాంతంలోనూ మరో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి వచ్చిన వారిని వచ్చినట్లే పరీక్ష కేంద్రాలకు సేఫ్ గా, సకాలంలో చేర్చే ఏర్పాట్లు చేశారు. అలాగే రోడ్ల మీద మొబైల్ పోలీస్ సిబ్బంది తో






సెంటర్ల కోసం వెతికే వారికి దారి చూపే ఏర్పాట్లు జరిగాయి. ఇలా సకాలంలో పరీక్షార్థులను తమ వంతు సేవలతో పరీక్షా కేంద్రాలకు దారి చూపడంతో ప్రశాంతంగా పరీక్షలను రాసి పోలీసుల సేవలతో హ్యాపీ గా ఫీలైనట్లు పలువురు పరిక్ష కు హాజరైన వారే అంటుండడం విశేషం

# ఖాకీ కాఠిన్యం మాటున కారుణ్యం

### మఫ్టీలో ఉన్న ఏఎస్ఐ మరియు ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ ల ఔదార్యం.

తెలంగాణ పత్రిక ప్రతినిధి 18 మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో గ్రూప్-3 పరీక్ష రాసెందుకు వచ్చిన ఓ విద్యార్థిని పరీక్ష సమయానికి కొన్ని క్షణాలు మాత్రమే ఉండటం తో పరుగులు పెడుతూ కేంద్రం సమీపం లో చేరుకొని శక్తి లేక నీరసంతో కేంద్రానికి పది అడుగుల దూరంలో కింద పడబోతుండగా.. ఆపన్న హస్తం లా ముఫ్తిలో ఉన్న స్పెషల్ బ్రాంచ్ ASI వెంకట్రములు ఆమెను కిందపడకుండా మెరుపువేగంతో కాపాడారు. మరోవైపు పరీక్ష కేంద్ర గేట్లు మూసివేస్తుడం తో ఆమెను కేంద్రంలో పంపించి మహిళా పోలీస్‌లతో మంచినీటిని అందించారు. ఇంకో అభ్యర్థిని కూడా ఒక పరీక్ష కేంద్రానికి బదులు ఇంకో పరీక్షా కేంద్రానికి వచ్చి టెన్షన్ పడుతుంటే అది గమనించిన ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ యాదయ్య %ఎఙ%1369 సకాలంలో పరీక్షా కేంద్రానికి చేర్చడం జరిగింది.ఒక్క క్షణం ఆలస్యం అయిన ఆ అభ్యర్తులు పరీక్ష రాసే అవకాశం కోల్పోయెవారూ. పరీక్షా కేంద్రం లోపలి వెళ్ళిన ఒక నిమిషం తేడాతో అధికారులు గేట్లు మూసి వేయడం జరిగింది. 9.30 గంటల తర్వాత వచ్చిన అభ్యర్థులను అధికారులు కేంద్రాల్లోకి అనుమతించలేదు. పోలీస్ లు అంటేనే కాఠిన్యం అంటారు..



కాని వారిలో కాఠిన్యం మాటున కరుణ దాగి ఉంటుందని ఈ ఘటన కళ్లకు కట్టింది. వీరి ఇరువురి సేవలు ప్రశంసనీయమైనవి. అభ్యర్థుల భవిష్యత్తు కోసం ఇలాంటి సహాయ చర్యలు అత్యంత ముఖ్యమైనవి. స్పెషల్ బ్రాంచ్ %ూూ×% వెంకట్రములు మరియు ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ యాదయ్య %ఎఙ% 1369 ను ప్రశంసించిన జిల్లా ఎస్పీ .

# గ్రూప్ -3 పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలి

### పరీక్ష కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన-కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-17-తెలంగాణ పత్రిక:- టీజీపీఎస్సీ గ్రూప్-3 పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం నిర్మల్ పట్టణంలోని చాణక్య, సెయింట్ థామస్ పాఠశాలల కేంద్రాలలో గ్రూప్-3 పరీక్షలను ఆమె ఆకస్మికంగా సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్ష సమయంలో ఏలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతించకూడదని అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే పరీక్ష కేంద్రంలోకి వెళ్లేలా చూడాలన్నారు. మొదటిరోజు ఉదయం జరిగిన గ్రూప్-3, పేపర్-1 పరీక్షకు జిల్లా కేంద్రంలోని 24 పరీక్ష కేంద్రాల్లో 8124 అభ్యర్థులకు గాను 4710 మంది అభ్యర్థులు పరీక్షకు(57.98) హాజరయ్యారని, 3414 మంది అభ్యర్థులు గైరాజరయ్యారని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట డిపార్ట్మెంట్ అధికారి రాథోడ్ సుదర్శన్, పట్టణ తహసీల్దార్ రాజు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







## విత్తన కొరత.. అధిక ధర



జగిత్యాల : 'రెండు సీజన్ల నుంచి సర్కారు రైతు భరోసా ఎట్లాగు ఇవ్వడం లేదు. కనీసం యాసంగి పంటలో విత్తనాలు, ఎరువుల కన్నా సబ్సిడీ ఇచ్చి పుణ్యం కట్టుకుంటే బాగుండేది. కానీ, అది జరగడం లేదు. వరి విత్తనాల కోసం సర్కారు సంస్థ అయిన టీజీఎస్‌డీసీ వద్దకు వెళితే బయట మార్కెట్ కంటే ఎక్కువ ధర పెట్టుడు అయితంది. ధర పెట్టినా, విత్తనాలు లేవనే అంటుండ్రు. ఇదేం కథనో అర్థం కావడం లేదు' అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో విత్తనాలు, ఎరువులు, పంట సాగుకు కావాల్సిన మౌలిక వసతులను కల్పించడంలో ప్రభుత్వం క్రమంగా విఫలం చెందుతున్నదని రైతులు ఆరోపిస్తున్నారు. లక్షలాది ఎకరాల్లో పంట సాగు చేసేందుకు సిద్ధమవుతుంటే తెలంగాణ సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీఎస్‌డీసీ) కనీసం విత్తనాలు అందించే పరిస్థితిలో లేకపోవడంపై వారు పెదవి విరుస్తున్నారు. వ్యవసాయానికి పెట్టింది పేరుగా నిలుస్తున్న జగిత్యాల జిల్లాలో ఈ యాసంగిలో పెద్ద విస్తీర్ణంలో పంటలు సాగు చేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. వానకాలంలో దాదాపు 4 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేయగా, ఈ యాసంగి సీజన్‌లోనూ అదే రీతిలో సాగు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. వానకాలంలో 3.16 లక్షల ఎకరాల్లో వరి సాగు కాగా, ఈ యాసంగిలో 3 లక్షల ఎకరాల్లో వరి వేస్తారని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. 27వేల ఎకరాల్లో మక్క, 22 వేల ఎకరాల్లో నువ్వు పంటను ప్రధానంగా సాగు చేసే అవకాశాలున్నాయని ప్రణాళికలు రూపొందించారు. వానకాలంలో స్థూలంగా 3.16 లక్షల ఎకరాల్లో వరి సాగు కాగా, అందులో 85వేల ఎకరాల్లో సన్నరకాలను సాగు చేశారు. మిగిలిన 2.40 లక్షల ఎకరాల్లో దొడ్డురకం వరి సాగైంది. సహజంగా వానకాలంలో వరి అధికంగా సాగు చేసే రైతులు, యాసంగిలో ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగుకు మొగ్గు చూపుతారు. అయితే జగిత్యాల జిల్లాలో మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితి ఉన్నది. ఎస్సారెస్పీ ప్రాజెక్టు నిండు కుండలా ఉండడం, వరదకాలువ సౌకర్యం ఏర్పాటు కావడం, జిల్లాలో ఉన్న వెయ్యికి పైగా ఉన్న చెరువుల్లో 75 శాతం చెరువులు పూర్తి నీటి సామర్థ్యాన్ని కలిగి ఉండడం, విస్తారంగా కురిసిన వర్షాల నేపథ్యంలో భూగర్భజలాలు విపరీతంగా పెరగడంతో యాసంగిలో 3.03 లక్షల ఎకరాల్లో సాగు చేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు.

## పత్తి రైతు దిగాలు



కోనరావుపేట : మద్దతు ధర గతేడాది కంటే వెయ్యి పెరగడంతో ఈ యేడాది రైతులు పత్తి సాగువైపు ఆసక్తి చూపారు. ఆరంభంలో పత్తి విత్తనాల ధరలు పెరిగినా ఉత్సాహంగా సాగుచేశారు. ఒక రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 13 మండలాల్లో 42,332 ఎకరాలు వేశారు. దుక్కి దున్నింది మొదలు, పత్తిని మార్కెట్ తరలించే వరకు ఎకరాకు 35 వేల నుంచి 45 వేల వరకు పెట్టుబడి పెట్టారు. వర్షాలు కూడా సమృద్ధిగా పడడంతో ఎకరాకు 12 నుంచి 16 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని ఆశపడ్డారు. కానీ, వర్షాభావ పరిస్థితుల కారణంగా ప్రస్తుతం ఎకరాకు 4 నుంచి 6 క్వింటాళ్లే వస్తుండడంతో నిరాశ చెందుతున్నారు. కనీసం పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదని, అప్పులే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా మార్కెట్‌లో పంట ఉత్పత్తి తక్కువగా ఉంటే పంటకు డిమాండ్ ఉంటుంది. కానీ, ప్రస్తుత పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. పత్తి దిగుబడి తక్కువగా ఉన్నా మార్కెట్‌లో ధర లేని పరిస్థితి నెలకొన్నది. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం కల్పించిన 7521 మద్దతు ధర కూడా దక్కడం లేదు. నాణ్యతలేమి, తేమశాతం అనే కొర్రీలతో వ్యాపారులు క్వింటాల్‌కు 6500 నుంచి 7వేలలోపే ధర చెల్లిస్తున్నారు. ప్రభుత్వం సీసీఐని రంగంలోకి దించినప్పటికీ కూడా రైతులకు ప్రయోజనం కలుగడం లేదు. దీంతో గ్రామాల్లో దళారులు చెప్పిన ధరకే పత్తిని విక్రయిస్తూ నష్టాలపాలవుతున్నారు. దీంతో దూది రైతుకు దు:ఖమే మిగులుతోంది. పత్తిసాగుతో రైతుల పరిస్థితి పూర్తిగా దయనీయంగా మారింది. భూమి ఉన్న రైతులు ఒక ఎకరాకు 15 వేల నుంచి 25 వేల వరకు నష్టపోగా, కౌలు రైతులు రెట్టింపు నష్టపోతున్నారు. ఎకరాకు 45 వేల వరకు పెట్టుబడి పెట్టడంతోపాటు భూ యజమానికి ఎకరాకు 15వేల నుంచి 16 వేల వరకు కౌలు చెల్లించారు. దీంతో ఎకరాకు 30వేల నుంచి 40వేల వరకు నష్టాల్లో కూరుకుపోతున్నారు. ఈసారి పత్తిలో పెట్టుబడి రావడమే కష్టంగా మారింది. నేను రెండు, మూడేళ్ల సంది భూమిని కౌలుకు తీసుకుని పత్తి పంట సాగుచేస్తున్న. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ యేడాది వర్షాలు సకాలంలో కురియక తీవ్రంగా నష్టపోయిన. నాకున్న రెండు ఎకరాలతోపాటు మరో ఐదెకరాల భూమిని కౌలుకు తీసుకుని, ఎకరాకు 16 వేలను ముందుగానే కౌలు చెల్లించిన. ఆరంభంలో పత్తి మంచిగానే మొలకెత్తి మొక్కలు ఎదిగినా దసరా తర్వాత పూత, కాత దశలో వర్షం లేకుండా పోయింది. దీంతో పొడి వాతావరణంతో ఎర్ర బెండడి రోగం వచ్చి మొక్కలకు ఉన్న పూత రాలిపోయింది. దీంతో మొక్కకు 70 నుంచి 100 కాయలు ఉంటాయని అనుకున్న. కానీ, 20 నుంచి 30 కాయలు కూడా కాయలేదు. ఇగ మొదటిసారి కూలీలకు 350 చెల్లించి పత్తి ఏరిపిస్తే ఏడు ఎకరాలకు 10 క్వింటాళ్ల పత్తి వచ్చింది. పత్తి తడిగా ఉండడంతో వెంటనే అమ్మిన. 6200 మాత్రమే ధర పలికింది. రెండోసారి మరో 15 క్వింటాళ్ల పత్తి వచ్చింది. మొత్తంగా కౌలు డబ్బులతోపాటు పెట్టుబడి కూడా నష్టపోయిన. పత్తి సాగు ఈ యేడాది కౌలు రైతులను నిండా ముంచింది. నాకున్న భూమిలో ఎకరన్నరతో పాటు మరో ఎనిమిది ఎకరాల భూమిని ఎకరాకు 10 వేలు చెల్లించి కౌలుకు తీసుకుని పత్తి పంట వేసిన. ఆరంభంలో వర్షాలు సమృద్ధిగానే కురిసినప్పటికీ పంట దిగుబడి బాగానే వస్తదని అనుకున్న. కానీ, ముసురు పడడంతో పంట ఎదుగుదల నిలిచిపోయింది. క్రమ పద్ధతిలో ఎరువులు వాడి ఒక దశకు తీసుకురాగా పూత, కాత దశలో వర్షాలు కురవడంతో పూతంతా రాలిపోయింది. దీంతో మూడు సార్లు ఏరాల్సిన పత్తి మొదటిసారికే పంట చేను బోసిపోయింది. తొమ్మిదిన్నర ఎకరాలకు ఇప్పటివరకు 25 క్వింటాళ్లే వచ్చింది. మరో 10 నుంచి 15 క్వింటాళ్లు వస్తది కావచ్చు. దిగుబడి తక్కువే అయినా కనీస మద్దతు ధర దక్కలేదు. దీంతో ఈ యేడాది తీవ్రంగా నష్టపోయిన.

# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పర్యటన విజయవంతం అయ్యేలా చూడాలి

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సన్నాహక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



సిరిసిల్ల, నవంబర్ -17:ఈ నెల 20 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు రాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు శాఖల వారీగా చేయాల్సిన ఏర్పాట్లపై ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్, వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి తో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సోమవారం సాయంత్రం లోగా హెలీప్యాడ్ సిద్ధం చేయాలని ఆర్ %డ% బి శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. షామియానా, బారికేడింగ్ చేసి భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. సానిటేషన్ పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. బహిరంగ సభకు వచ్చే ప్రజల సౌకర్యార్థం మొబైల్ టాయిలెట్లు సమకూర్చాలని, ఒక్కో గ్యాలరీలో మానిటరింగ్ చేసేందుకు ఒక మండల స్థాయి అధికారి ఉంటారని పేర్కొన్నారు. బహిరంగ సభ కోసం బస్సులను సమకూర్చాలని సూచించారు. వీఐపీ, డయాస్, డ్యూటీ, రిసెప్షన్, మీడియా, తదితర పాస్ లను సిద్ధం చేయాలని ఆదేశించారు. గెస్ట్ హౌస్ లో సదుపాయాలు, శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శన ఏర్పాట్లను, భోజన వసతి, ఇతర అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసే ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. పోలీస్ శాఖ తరపున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. అంబులెన్స్, బ్లడ్, నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేలా చూడాలన్నారు. సమీక్షలో ఆర్డీఓ లు వెంకట ఉపేందర్ రెడ్డి, రాజేశ్వర్, సిరిసిల్ల డీఎస్పీ చంద్ర శేఖర్ రెడ్డి, ఆర్%డ%బి ఈఈ బాపురెడ్డి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.వసంత రావు, సీపీఓ శ్రీనివాస చారి, మున్సిపల్ కమీషనర్లు లావణ్య, అన్వేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# .గంభీరావుపేట పట్టణ గీత పారిశ్రామిక సహకార సంఘ ఎన్నికలు..

## ..నెంబర్ వన్ సొసైటీకి అధ్యక్షులుగా గడ్డమీది సుమన్ గౌడ్ ఎన్నిక..



గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 17..రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట పట్టణ గీత పారిశ్రామిక సహకార సంఘం నెంబర్ వన్ సొసైటీకి అధ్యక్షుడిగా గడ్డమీద సుమన్ గౌడ్ ఎన్నికయ్యారు ఈ సొసైటీలో మొత్తము 120 మంది సభ్యులు ఉండగా 94 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు అందులో గడ్డమీది సుమన్ గౌడ్ కు 63 ఓట్లు రాగా, చేరాల యాదగిరి గౌడ్ కు 31 ఓట్లు వచ్చాయి దానితో 32 ఓట్ల మెజార్టీతో అధ్యక్షుడిగా సుమన్ గౌడ్ ఎన్నికయ్యారు ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులుగా పాపగారి యాదగిరి గౌడ్, సింగారపు బాలాగౌడ్, పాపగారి శ్రీనివాస్ గౌడ్, ఆశయ్య గారి రమేష్ గౌడ్, దమ్మన్నపేట శంకర్ గౌడ్ వ్యవహరించారు. గెలుపొందిన గడ్డమీది సుమన్ గౌడ్ మాట్లాడుతూ గీత పారిశ్రామిక సహకార సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని నాకు సభ్యులు అందరూ సహకరించాలని కోరుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు

# నిర్మల్ పట్టణ కేంద్రంలో పలు ఎగ్జామినేషన్ సెంటర్లలో పరీక్ష

## సరళిని పరిశీలించిన జిల్లా ఎస్పీ డా. జి.జానకి షర్మిల ఐపిఎస్





నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-17-తెలంగాణ పత్రిక:- జిల్లాలో జరుగుతున్న గ్రూప్-3 పరీక్ష కేంద్రాలను ఎస్పీ జానకీ షర్మిల పరిశీలించారు. పరీక్ష కేంద్రాలలో వసతులను మరియు సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ.. పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగింది అని తెలియజేశారు. పరీక్ష కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే అధికారులందరూ నిర్ణీత సమయాన్ని కంటే ముందే పరీక్ష కేంద్రాల వద్ద ఉండాలని, పరీక్ష కేంద్రం లో విధులు నిర్వర్తించే ప్రతి ఒక్క వ్యక్తి కచ్చితంగా గుర్తింపు పొందిన అధికారి నుండి ఐడి కార్డ్ కలిగి ఉండాలని లేనియెడల వారిని ఎట్టి పరిస్థితిలో పరీక్ష కేంద్రం లోనికి అనుమతించడం జరగదని తెలియజేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా పరీక్షలు జరిగేలా చూడాలని బయోమెట్రిక్ మరియు అభ్యర్థి యొక్క ఐడెంటిఫికేషన్ లో ఏదైనా సమస్య వస్తే వెంటనే సంబంధితపై అధికారులకు తెలియజేయాలని తెలియజేశారు. ఏ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కూడా పరీక్ష కేంద్రంలోనికి అనుమతించకూడదని తెలియజేశారు. ఏదైనా సమస్య ఏర్పడితే వెంటనే చీఫ్ సూపరిడెంట్ నోటీసులో తెలియజేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు చేయడం జరుగుతుంది. కాబట్టి పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎవరు కూడ గుమిగూడి ఉండవద్దన్నారు. పరీక్ష కేంద్రాలకు చేరుకొనే సమయంలో అభ్యర్థులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లు అయితే ఆయా పరిధిలోని పోలీస్ అధికారులకు గాని, డయల్ 100 కు గాని సంప్రదించాలని ఎస్పీ తెలియజేయడం జరిగింది. పరీక్షా కేంద్రాల తనిఖీలో ఎస్పి తో పాటు పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, సౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యమాల పురిటి గడ్డ సూర్యాపేట

## సిపిఎం జిల్లా తృతీయ మాసభలను జయప్రదం చేయండి



తెలంగాణ పత్రిక హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 17: సూర్యాపేట పట్టణంలో 29 న జరిగే సీపీఎం జిల్లా మహాసభ కు హాజరు కావాలని కోరుతూ ఆదివారం పట్టణం లోని 1, 3 శాఖలలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు దుగ్గి బ్రహ్మం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను లు మాట్లాడుతూ ఉద్యమాల పురిటిగడ్డ సూర్యాపేట పట్టణంలో నవంబర్ 29న జరుగు బహిరంగ సభ సిపిఎం పార్టీ 3వ జిల్లా మహాసభ నవంబర్ 30 డిసెంబర్ 1 తేదీల్లో ప్రతినిధుల మహాసభలు జయప్రదం చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలైన మహి ళలకు ఫ్రీ బస్సు ఉచిత విద్యుత్ మినహా రైతు భరోసా రైతు రుణ మాఫీ మరియు పెన్షన్ పెంపు ఇండ్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు అమలు చేయడంలో చిత్తశుద్ధి కనపడలేదన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు ఈ మహాసభ సందర్భంగా నిర్వహించే బహిరంగ సభకు పార్టీ కార్యకర్తలు శ్రేయోభిలాషులు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. సీపీఎం నాయకులు దుగ్గి వేణు, ఇందిరాల శ్రీను, మాజీ వార్డ్ మెంబర్ దుగ్గి అన్నపూర్ణ, ఇందిరాల సైదులు, రాము, రేణుక, కల్పన, నాగమణి, వడ్లానపు వెంకటయ్య, శ్రీను, సావిత్రి, ఇందిరాల ప్రేమ్ , చిలకరాజు కోటయ్య, రేపాకుల కార్తీక్. తురకవీరయ్య శీలంవెంకన్న ఇంటితిరపయ్య అక్కమ్మ సావిత్రి మిన్నమ్మ .సుభద్ర తురక మట్టమ ప్రియాంక వెంకటమ్మ పాల్గొన్నారు

# సూర్యాపేట జిల్లా టేకుమట్లలో వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, రైతులతో ముచ్చటించిన మంత్రి తుమ్మల

## - కొనుగోలు కేంద్రాలలో కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా- వరి కొయ్యలను తగలబెడితే వచ్చే అనర్ధాలపై రైతులకు వివరించిన మంత్రి తుమ్మల- నిన్న ఒక్కరోజే 1,48,000 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు వెల్లడి- ఇప్పటిదాకా 1,64,191 టన్నుల పత్తిని రైతుల వద్ద నుండి కొనుగోలు చేసినట్లు వెల్లడి - సోయాబిన్ సేకరణలో దేశంలోనే మొదటిస్థానంలో తెలంగాణ



తెలంగాణ పత్రిక సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 17 :వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం సూర్యాపేట జిల్లా టేకుమట్లలో ఐ.కే.పి నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, అక్కడ రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వానాకాలం దిగుబడుల గురించి ఆరా తీయగా, దానికి రైతులు సరాసరి ఎకరానికి 40 బస్తాల కంటే ఎక్కువగానే దిగుబడి వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. బహిరంగ మార్కెట్లో కూడా తమకు మంచి ఆకర్షణీయమైన ధర వస్తుందని, మిల్లర్లు కూడా తేమశాతం పట్టించుకోకుండా కల్లాల మీదనే కొనుగోలు చేస్తున్నారని, ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర, బోనస్ కంటే కూడా అధిక ధర రావడంతో కొంతమంది రైతులు వాళ్ళకు అమ్ముతున్నట్లు తెలియజేశారు. దానికి మంత్రివర్యులు స్పందిస్తూ, ప్రభుత్వం సేకరించే ధాన్యం గోదాముల్లో నిల్వ ఉంచి, అవసరాలకు తగ్గట్లుగా బియ్యం పట్టిస్తారని, అప్పటిదాకా రంగు మారకుండా ఉండటానికి 17శాతం తేమ నిబంధన పాటించాల్సి ఉందని, మన ప్రజలకే నాణ్యమైన బియ్యాన్ని చౌకధరల దుకాణాల ద్వారా అందించడానికి ఆ నిబంధన పాటిస్తున్నట్లు పేర్కొన్నారు. అంతిమంగా ఈ ప్రజా ప్రభుత్వ ధ్యేయం రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర రావడమే అని, అది ప్రభుత్వ కొనుగోలు ద్వారానో, ప్రైవేట్ కొనుగోలు వలనా అన్నది తమకు అప్రాధాన్యమని తెలియజేశారు. మన రాష్ట్ర సన్నాలను ఇప్పుడు పొరుగు రాష్ట్రాలవారు వచ్చి మంచి ధర ఇచ్చి కొనుగోలు చేయడం మన ప్రభుత్వం ప్రకటించిన బోనస్ కారణమని తెలియజేశారు. ఇదే సందర్భంలో వరికొయ్యలు తగుల బెడుతుండటంపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే వ్యవసాయ శాఖ డైరెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి వ్యవసాయశాఖ తరపున వచ్చే 15 రోజులు వరి కొయ్యలు తగులబెడ్తే వచ్చే అనర్ధాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. అవసరమైతే గ్రామ సభలలో తీర్మానాలు చేయించి దీనిని సంపూర్ణంగా అరికట్టాలన్నారు. జిల్లాల కు నియమించడిన ప్రత్యేకాధికారు లు, జిల్లా కలెక్టర్లు నిత్యం ధాన్యం, ప్రత్తి కొనుగోళ్ళను పర్యవేక్షించాల్సిందిగా సంబంధిత అధికారులను కోరారు. సోయా సేకరణలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని (29,134 క్వింటాళ్ళు, 142.53 కోట్లు) అలాగే నిన్నటి వరకు 1,82,149 మంది రైతుల వద్దనుండి 2851 కోట్ల విలువ గల 12.29 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని, రూ. 500 బోనస్ చెల్లింపులు చేస్తున్నామని , మద్దతు ధర డబ్బులు సివిల్ సప్లై సంస్థ రైతులకు నేరుగా చెల్లిస్తుందని ,బోనస్ చెల్లింపులు మాత్రం ఆర్థిక శాఖ ద్వారా జరుగుతాయని, అందుకని 4,5 రోజులు ఆలస్యం జరుగుతుందని తెలియజేశారు . అధికారుల నివేదిక ప్రకారం నవంబర్ 3వ వారం నాటికి 48%మేర (సుమారు 33 లక్షల ఎకరాలు ) వరి కోతలు పూర్తి అవుతాయని, నవంబర్ చివరి నాటికి ఇంకొక 21% (14 లక్షలఎకరాలు ) కోతలు పూర్తికాగలదని అంచనా ఉన్నట్టు చెప్పారు. దానికితగ్గట్లు వరి ధాన్య సేకరణకు ఏర్పాట్లు చేయడమైందని , మార్కెటింగ్, గిడ్డంగుల శాఖ అధికారులు , రవాణా శాఖ అధికారులు పూర్తి సమన్వయం తో పనిచేయాలని ఆదేశిం చారు. అలాగే రూ. 1206 కోట్ల విలువ గల 1,64,191 టన్నుల పత్తిని 6815 మంది రైతుల వద్ద నుండి కొనుగోలు చేసామని, యావత్తు యంత్రాంగం రైతులకు అండగా ఉండి, కొనుగోళ్ళు సజావుగా నిర్వహించడానికి కృషి చేస్తున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలియజేశారు.

# ఎబిసిడి వర్గీకరణ అమలు ఎవ్వరూ అడ్డుకోలేరు

## తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు మాదిరిగానే ఎస్సీ వర్గీకరణ కూడ న్యాయబద్ధమైనది

## మాదిగ బిడ్డలు ఆందోళన చెందవద్దు-తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు




తెలంగాణ పత్రిక సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 17 : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల పక్షపాతని, మాదిగలకు రేవంత్ రెడ్డి నాయకత్వంలో న్యాయం జరుగుతుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సానేలు అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఎస్సిల ఎబిసిడి వర్గీకరణ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. ఆదివారం నాడు జిల్లా కేంద్రం లోని శ్రీలక్ష్మి గార్డెన్స్ నందు జరిగిన ఎస్సి ల ఎబిసిడి వర్గీకరణ పై సూర్యాపేట జిల్లా మాదిగల సమాలోచన సదస్సుకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సిల ఎబిసిడిల వర్గీకరణ పోరాటం గత మూడు దశాబ్దాల నుండి జరుగుతుందని, దేశపు అత్యున్నత న్యాయస్థానం వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని అన్నారు. ఎబిసిడి వర్గీకరణ. ద్వారా దళితులలోని పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల పక్షపాతని ఆయన చెప్పారు. ఉస్మానియా మహిళా కళాశాలకు చాకలి ఐలమ్మ పేరు పెట్టారని, పిసిసి అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ ను నియమించారని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే సిఎం రేవంత్ రెడ్డి ఎబిసిడి వర్గీకరణ పై అసెంబ్లీ లో ప్రకటన చేసిన దమ్మున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆయన అన్నారు. మాదిగ జాతి ఘనమైన చరిత్ర కలిగిన జాతని ఆయన అన్నారు. మాదిగ జాతి మహోన్నతమైన చరిత్ర కలిగిన జాతని అన్నారు. చెప్పులు కుట్టింది, డప్పుకు కొట్టి సమాచారం చేరవేసింది మేమే అని ఆయన అన్నారు. మిలటరీలో జవాన్లకు బూట్లు తయారు చేసిన చరిత్ర మాదిగలదని ఆయన అన్నారు. ఎబిసిడి వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు వుందని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిందని, సుప్రీంకోర్టు తీర్పు ను మాలలు గౌరవించాలని అన్నారు. వర్గీకరణ అమలుకై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చైర్మన్ గా కమిటీ ని నియమించిందని, ఈ కమిటీ లో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, శ్రీధర్ బాబు సభ్యులు గా వున్నారని ఆయన అన్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, సీనియర్ నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి, పర్యాటక కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ లను కలిసి ఎస్సి వర్గీకరణ అమలు కు మద్దతు ఇవ్వాలని కోరతానని చెప్పారు. ఎస్సిలలోని ఉప కులాలకు, పేదలకు న్యాయం జరగాలంటె వర్గీకరణ అమలు జరగాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ అనసూయ రాములు, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న, చిప్పలపల్లి యాదగిరి, రెబల్ శ్రీను, వల్దాసు దేవేందర్, పాలడుగు పరశురాం, గుడిపాటి సైదులు, కడియం పరమేష్, వీరస్వామి, దాసరి శ్రీను, జయశంకర్, పాల్గొన్నారు.

# డా.తోట లక్ష్మణ్ కుమార్ సారథ్యంలో..

## నేడే టిఆర్ఆర్ ఆర్థో, యాక్సిడెంట్ కేర్ యూనిట్ ప్రారంభం...

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 17): ముఖ్య అతిథులుగా ముగ్గురు మంత్రులు, ముగ్గురు ఎంపీలు, ఎమ్మెల్యేలు మీడియా సమావేశంలో డా.తోట లక్ష్మణ్ కుమార్ వెల్లడి. ఖమ్మం నగరంలో ఆధునిక వైద్య సేవలతో వైరా రోడ్డులోని పాత ఆరోగ్య హాస్పిటల్ భవనంలో టీ ఆర్ ఆర్ ఆర్థో, యాక్సిడెంట్ కేర్ యూనిట్ హాస్పిటల్ ను ప్రారంభిస్తున్నామని అధునాతన ఆర్థోపెడిక్ సర్జన్, ఖమ్మం 48వ డివిజన్ కార్పొరేటర్ దంపతులు తోట గోవిందమ్మ, తోట రామారావు దంపతుల తనయుడు డా. తోట లక్ష్మణ్ కుమార్ తెలిపారు.ఖమ్మం లోని 48వ డివిజన్లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తాను ప్రారంభించుకోనున్న నూతన హాస్పిటల్ గురించి డా లక్ష్మణ్ కుమార్ వివరించారు. డా.లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.... ఆర్థోపెడిక్ వైద్య విభాగానికి సంబంధించి రింగ్ రీ కన్ స్ట్రక్టివ్ సర్జరీలోతాను ప్రావీణ్యం కలిగి ఉన్నానని, ఖమ్మంలోని ఓ ప్రఖ్యాతిగాంచిన ఆర్థోపెడిక్ యాక్సిడెంట్ కెర్ హాస్పిటల్ లో నాలుగు వేలకు పైగా సర్జరీలు విజయవంతంగా పూర్తి చేసినట్లు డాక్టర్ లక్ష్మణ్ కుమార్ మీడియా తెలిపారు. వైద్యరంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకొని ప్రజల కోసం సేవా భావంతో పనిచేస్తానని తెలియజేశారు. తన ప్రాంత ప్రజలకు తక్కువ ధరకే ఆధునిక వైద్యం అందించేందుకు కృషి చేస్తానని అన్నారు.నేడే నూతన హాస్పిటల్ ప్రారంభం. హాజరుకానున్న రాజకీయ ప్రముఖులు. నేడు ఖమ్మంలో నూతనంగా ప్రారంభించనున్న టీఆర్ ఆర్ ఆర్థో, యాక్సిడెంట్ కేర్ యూనిట్ హాస్పిటల్ ను ప్రారంభించేందుకు ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు రేణుక చౌదరి, రామ సహాయం రఘురామిరెడ్డి, బీఆర్ఎస్ రాజ్యసభ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, కార్యక్రమంలో వీరితోపాటు మేయర్ పూనుకొల్లు నీరజ, మాజీ ఎమ్మెల్యే లు, కార్పొరేటర్లు, తదితరులు హాజరుకానున్నారని డా లక్షణ్ కుమార్ తెలిపారు. నేడు హాస్పిటల్ ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లాలోని ప్రజలకు తన వంతుగా సేవా భావంతో తాను వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని ఆర్థోపెడిక్ సర్జన్ తోట లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ కార్పొరేటర్, ఖమ్మం నగరానికి చెందిన మాజీ కార్పొరేటర్ తోట రామారావు ఆయన సతీమణి ప్రస్తుత 48వ డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ, మాజీ కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం, అయన సతీమణి 51వ డివిజన్ కార్పొరేటర్ శీలంశెట్టి రమ పాల్గొన్నారు.



# రైతును రారాజును..చేయడమే కాంగ్రెస్ లక్ష్యం



**-రైతుకు ఏ కష్టం వచ్చినా అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుంది**

**-మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్**

కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 17( తెలంగాణ పత్రిక) కేసముద్రం మండలంలోని కేసముద్రం సహకార సంఘం ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను కలువల, కేసముద్రం విలేజ్, మహమూద్ పట్నం, ఇనుగుర్తి మండలం లోని రాములు తండాలో మహబూబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతుల ప్రభుత్వం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏకకాలంలో ఒక లక్ష రూపాయలను రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉంది. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాధ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకారంగా రైతులకు 18 వేల కోట్లతో రుణమావి చేయగా మిగిలిన రైతులకు 13 వేల కోట్లను డిసెంబర్ 30 తారీఖు లోపు మంజూరు చేసి రుణమాఫీ చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి చెప్పడం జరిగింది. అదేవిధంగా సన్నధాన్యానికి బోనస్ కింద క్వింటాకు 500 రూపాయలు ఇస్తానని మేనిఫెస్టో చెప్పిన ప్రకారంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించిన రైతులకుఇవ్వడం జరుగుతుందని. 20 కింటాలు ధాన్యం దిగుబడి వస్తే రైతుకు ఒక ఎకరానికి పదివేల రూపాయలు బోనస్ గా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని ఇంతకన్నా రైతు ఆర్థిక ఎదుగుదలకు కృషి చేసేదే కాంగ్రెస్ ప్రభుత్వం అని చెప్పక తప్పదు. ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట. సంజీవరెడ్డి, చైర్మన్లు రంగారావు, దీకొండ వెంకన్న,సింగిల్ విండో వైస్ చైర్మన్లు అంబటి మహేందర్ రెడ్డి, అల్లం నాగేశ్వరరావు,బండారు వెంకన్న,బండారు దయాకర్,సింగిల్ విండో డైరెక్టర్లు బీరం గోపాల్ రెడ్డి,శ్రీనివాస్, బొడ్డు లక్ష్మి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అయుబా?న్,యాదగిరి,గండి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి గంట అశోక్ రెడ్డి,అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకన్న,ఎంపీడీవో,ఇన్చార్జి తాసిల్దార్ ఎర్రయ్య, సీఈఓ వెంకటాచలం, కేసముద్రం విలేజ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కత్తెరసాల శ్రీనివాస్, మాసాడి శ్రీనివాస్ బైరు వెంకన్న కీర్తి సంపత్ గుండు లక్ష్మీనారాయణ బోళ్ల గట్టయ్య యనమల మహేందర్ , మహమూద్ పట్నం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్ట గడుపుల యాకూబ్, భుఖ్యరం తండా గ్రామ పార్టీ అధ్యక్షులు జాటోత్ రమేష్, తౌర్య తండా గ్రామ పార్టీ అధ్యక్షులు గూగు లోతు రాము పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అక్రమంగా 8 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 17:రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని అక్రమంగా 08 క్వింటాళ్ల రేషన్ బియ్యన్ని తరలిస్తున్న వ్యక్తి,మరియు లక్ష్మి ఇండస్ట్రీస్ ఓనర్ పై కేసు నమోదు..నిందితుల వివరాలు:%వా%1. చిత్తారి రమేశ్, తండ్రి:పెంటయ్య,వయస్సు:29,నిజామాబాద్ గ్రామం, కోనరావుపేట మండలము.%వా%2. లక్ష్మి ఇండస్ట్రీస్ ఓనర్.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ...చిత్తారి రమేశ్ అనే వ్యక్తి గత కొద్ది రోజుల నుండి కోనరావుపేట లోని చుట్టూ ప్రక్కల గ్రామాలలో తిరుగుతూ రేషన్ బియ్యాన్ని కొనుక్కొని అట్టి బియ్యాన్ని సిరిసిల్ల చంద్రంపేట శివారులోని లక్ష్మి ఇండస్ట్రీస్ లో అమ్మగా రైస్ మిల్ యజమాని అట్టి బియ్యాన్ని పాలిష్ చేసి సన్న బియ్యముగా చేస్తు ఎక్కువ ధరకు అమ్ముతూ ప్రజలను మోసం చేస్తూ లాబాలు పొందుతున్నారని, ఎప్పటిలాగే ఈ రోజు కోనరావుపేట లోని చుట్టూ ప్రక్కల గ్రామాలలోని రేషన్ బియ్యం సేకరించి బియ్యాన్ని (19) సంచులో నింపి సిరిసిల్ల చంద్రంపేట శివారులోని లక్ష్మి ఇండస్ట్రీస్ నందు అమ్ముటకు ట్రాలీ ఆటో %దీ/బీశీ. ాూ-15-శ%-8044 గల దానిలో లోడ్ చేసుకొని వస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు సిరిసిల్ల పోలీసులు, టాస్కోర్స్ పోలీసుల పట్టుకొని (19) రైస్ బ్యాగులు అందాదా (8) క్వింటాళ్ళ %రాణూ% బియ్యాన్ని మరియు ట్రాలీ ఆటో %దీ/బీశీ. ాూ-15-శ%-8044 గల దానిని సీజ్ చేసి చిత్తారి రమేశ్ మరియు లక్ష్మి ఇండస్ట్రీస్ ఓనర్ పై కేసు నమోదు చేయనైనదని సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ క్రిష్ణ తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన పేపర్ 1, 2 పరీక్షలు





**- నేడు పేపర్ 3 పరీక్షకు నిర్ణిత సమయానికి హాజరు కావాలి**

**- జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి**

సిద్దిపేట జిల్లాప్రతినిధి,నవంబర్17(తెలంగాణపత్రిక):టీజీపీఎస్సీ గ్రూప్-3 పేపర్ 1, 2 పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి తెలిపారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగిన టిజిపిఎస్సి గ్రూప్ త్రీ పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి మరియు అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ లు వేరువేరుగా ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు పరీక్ష కేంద్రాలలో అభ్యర్థులు రాస్తున్న పరీక్షలను పరిశీలించి పరీక్ష సమయానికి ప్రారంభం కావడానికి ఏమైనా సమస్యలు తలెత్తాయా, ఎన్ని గంటలకు పరీక్ష పేపర్లు పరీక్ష కేంద్రాలకు వచ్చాయి, ఎంతమంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు అని అడిగి తెలుసుకున్నారు. బయోమెట్రిక్ అటెండెన్స్ ని పరిశీలించి బయోమెట్రిక్ ద్వారా అటెండెన్స్ తీసుకోవడానికి ఏమైనా సాంకేతిక సమస్యలు తలెత్తాయా అని పరీక్షల చీఫ్ సూపర్డెంట్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్ మరియు రూట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్ష రాసేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉదయం గ్రూప్-3 పేపర్ 1, మధ్యాహ్నం పేపర్ 2 పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా జరిగిందని అన్నారు. 37 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 13401 మంది అభ్యర్థులను కేటాయించగా మొదటి పేపర్లో 55.35 శాతంతో 7420 మంది, రెండో పేపర్లో 55.27 శాతంతో 7412 మంది హాజరైనట్లు తెలిపారు. సోమవారం పేపర్ 3 పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి ఉదయం 8:30 నుండి 9:30 వరకు మాత్రమే అనుమతించడం జరుగుతుంది కాబట్టి అభ్యర్థులు నిర్ణిత సమయానికి వచ్చి ప్రశాంతంగా పరీక్షను రాయాలని కలెక్టర్ తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కరీంనగర్ డెయిరీ చైర్మన్ రాజేశ్వర్ రావు



-నూతన వధూవరులకు పుస్తె మట్టేలు అందజేత

హుస్నాబాద్,నవంబర్17(తెలంగాణ పత్రిక):సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ కరీంనగర్ డెయిరీ అధ్యక్షుడు కాయిత బాల్ రెడ్డి కూతురు మనీషా రెడ్డి రోహిత్ కుమార్ రెడ్డిల వివాహానికి కరీంనగర్ డెయిరీ చైర్మన్ రాజేశ్వర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పాల ఉత్పత్తిదారుడు బాల్ రెడ్డి కూతురు మనిషా రెడ్డి వివాహానికి కరీంనగర్ డెయిరీ తరఫున కళ్యాణమస్తు పథకంలో భాగంగా దాదాపు 20వేల రూపాయలు విలువ చేస్తే పుస్తె మట్టేలను అందజేశారు.ఈ కార్యక్రమంలో బోర్డు డైరెక్టర్ నారాయణరెడ్డి, హుస్నాబాద్ ఎమ్ సి సి మేనేజర్ కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మేనేజర్ చింతపూల నాగయ్య,అసిస్టెంట్ మేనేజర్ సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, రూట్ సూపర్వైజర్లు సీతా రవి, ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ మానేరు రివర్ ఫ్రంట్ కు వెలిచాల జగపతిరావు పేరు పెట్టాలి



**-జగపతిరావు విగ్రహం ఏర్పాటుకు 20 గుంటల స్థలం కేటాయించాలి..**

**-మానకొండూర్, కరీంనగర్ ఎమ్మెల్యేలు, మేయర్, నాయకులకు వెలిచాల సాధన సమితి నేతల వినతి**

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, నవంబర్ 17 (తెలంగాణ పత్రిక) : సుదీర్ఘ కాలం పాటు ఎమ్మెల్సీగా ఎమ్మెల్యేగా, మార్క్ ఫెడ్ చైర్మన్ గా పని చేసి ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించిన, కరీంనగర్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన ప్రముఖ తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ సీనియర్ నేత, దివంగత నాయకుడు వెలిచాల జగపతిరావు పేరును కరీంనగర్ లోని మానేరు రివర్ ఫ్రంట్ కు పెట్టాలని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, నగర మేయర్ వై. సునీల్ రావు, పలువురు ముఖ్య నేతలకు వెలిచాల సాధన సమితి కన్వీనర్ సరిల్ల రతన్ రాజు, కో కన్వీనర్ గండి రాజేశ్వర్, అడ్వైజర్లు దర్శనాల నారాయణ, ఎండి ఖషిద్, పులి నరసింహారావు డైరెక్టర్ చిందం శ్రీనివాస్ వినతిపత్రాలు అందజేశారు. తిమ్మాపూర్ లో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు, కరీంనగర్లో గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావుకు వినతి పత్రాలు అందజేశారు. జగపతిరావు అందించిన సేవలకు గానూ మానేరు రివర్ ఫ్రంట్ కు ఆయన పేరు పెట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కరీంనగర్ నగర పరిధిలో జగపతిరావు విగ్రహం ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలాన్ని కేటాయించాలని కోరారు. జగపతిరావు రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా పనిచేశారని, పేదల సంక్షేమం కోసం నిరంతరం పరితపించారని పేర్కొన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలో విగ్రహం ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ నియోజకవర్గంలో జగపతిరావు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా చేపట్టారని వివరించారు. మార్క్ ఫెడ్ చైర్మన్ గా రైతుల సంక్షేమానికి ప్రత్యేక కృషి చేశారని, వారి అభ్యున్నతికి అనేక విప్లవాత్మక కార్యక్రమాలను రూపొందించి అమలు చేసిన ఘనత జగపతి రావుకే దక్కుతుందని పేర్కొన్నారు. జగపతిరావు 1972 నుంచి 1977 వరకు జగిత్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా, 1978 నుంచి 1984 వరకు ఎమ్మెల్సీగా, 1989 నుంచి 1994 వరకు కరీంనగర్ ఎమ్మెల్యేగా పనిచేశారని తెలిపారు. జగపతిరావు కాంగ్రెస్ పార్టీ చాలా సీనియర్ నేత, డైనమిక్ లీడర్ అని పేర్కొన్నారు. అనేక బృహత్తరమైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని, కరీంనగర్ ప్రజలు ఆయనను ప్రజాబంధు అని పేరు గడించారని గుర్తు చేశారు. అదేవిధంగా మాజీ మేయర్ డి. శంకర్,మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ షమీ, కాంగ్రెస్ సీనియర్ నేత ఆకారపు భాస్కర్ రెడ్డికి కూడా వెలిచాల సాధన సమితి ప్రతినిధులు వినతిపత్రాలు అందజేశారు. వారు కూడా తమ వంతు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.

# నేడే రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ ఉమ్మడి నల్గొండ జిల్లా రాక



**-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 17:రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ అధ్యక్షులు నిరంజన్ అధ్యక్షతన వెనుకబడిన తరగతుల కమిషన్ సభ్యులు ఈ నెల 18 న నల్గొండ జిల్లాకు వస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. వెనుకబడిన తరగతుల సామాజిక మరియు విద్యాపరమైన స్థితిగతులను ,అలాగే ఆర్థిక ప్రయోజనాలను,వారి వృత్తులు,వృత్తులలో ఉన్న ఇబ్బందులను అధ్యయనం చేసేందుకు, అలాగే వారి ఇబ్బందులను తొలగించి వారి పరిస్థితి మెరుగుపరిచేందుకు ప్రభుత్వానికి సిఫారసు చేసే విషయమై బి సి కమిషన్ జిల్లాకు వస్తున్నట్లు ఆమె తెలిపారు.18 న ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 4 గంటల వరకు నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నల్గొండ ,యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాలకు చెందిన బీసీ వర్గాల ప్రజలతో వ్యక్తిగతంగా, నమోదిత ,మరియు నమోదు కానీ అసోసియేషన్ ల నుండి దరఖాస్తులను, వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న మెటీరియల్ ,వెరిఫికేషన్ అఫిడవిట్ తో పాటు ,6 సెట్లు తెలుగు లేదా ఇంగ్లీషులో బీసీ కమిషన్ కు అందజేయవచ్చని ఆమె తెలిపారు.

# 2.62 శాతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి.. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ -17: రాజన్న సిరిసిల్ల జిల్లాలో 72. 62 శాతం ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే పూర్తయిందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా 1531 ఎన్యుమరేషన్ బ్లాక్ ల పరిధిలో 1,92,432 ఇండ్లు సర్వే చేయాల్సి ఉండగా నవంబర్ 17 నాటికి మొత్తం 1,39,743 ఇండ్ల సర్వే పూర్తి చేశామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 1154 ఎన్యుమరేషన్ బ్లాక్ ల పరిధిలో 1,44,972 ఇండ్లకు గాను ఇప్పటి వరకు 1,02,521 ఇండ్లు, పట్టణ ప్రాంతాలలో 377 ఎన్యుమరేషన్ బ్లాక్ ల పరిధిలో 47,460 ఇండ్లకు 37,222 ఇండ్ల సర్వే పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 70.72 శాతం, పట్టణ ప్రాంతాల్లో 78.43 శాతం, జిల్లా వ్యాప్తంగా 72.62 శాతం సర్వే పూర్తయిందని, మిగిలిన ఇండ్లలో సైతం ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సర్వే పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ 3 పరీక్ష



-పరీక్షల స్ట్రాంగ్ రూమును తనిఖీ కలెక్టర్ ఇలా త్రిపాఠి

తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 17:నల్గొండ జిల్లాలో మొదటి రోజు నిర్వహించిన గ్రూప్ -3 పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.గ్రూప్ -3 పరీక్షలు ప్రారంభమైన వెంటనే ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పలు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.ముందుగా సెయింట్ అల్ఫాన్సెస్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాన్ని సందర్శించి అక్కడ పరీక్షకు హాజరైన, గైర్హాజరైన అభ్యర్థుల వివరాలను పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ డి .రాంబాబుతో అడిగి తెలుసుకున్నారు. కాగా ఈ కేంద్రంలో 528 మంది అభ్యర్థులను కేటాయించగా జిల్లా కలెక్టర్ కేంద్రాన్ని సందర్శించే సమయానికి సగానికి పైగా గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు .తర్వాత జిల్లా కలెక్టర్ డాన్ బాస్కో హై స్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేశారు.ఈ కేంద్రానికి 348 మంది అభ్యర్థులను కేటాయించగా, 155 మంది పరీక్షకు హాజరుకాగా, 193 మంది గైర్హాజరయ్యారు .ఈ వివరాలను చీఫ్ సూపరింటీండెంట్ రాయప్ప కలెక్టర్ కు తెలియజేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఎన్జీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని కూడా పరిశీలించారు.అక్కడ పరీక్ష కేంద్రం వివరాలను చీఫ్ సూపరింటెండెంట్ అనిల్ కుమార్ జిల్లా కలెక్టర్ కు తెలియజేస్తూ 480 మందికి గాను 410 మంది హాజరయ్యారని, 70 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎన్జీ కళాశాలలో ఏర్పాటుచేసిన గ్రూప్-3 పరీక్షల స్ట్రాంగ్ రూమును తనిఖీ చేశారు.మధ్యాహ్నం పరీక్ష పూర్తయిన తర్వాత మిర్యాలగూడ, నల్గొండ పట్టణాలలో నిర్వహించిన గ్రూప్-3 పరీక్షల వివరాలను ఆమె తెలియజేస్తూ నల్గొండ పట్టణంలో ఏర్పాటు చేసిన 35 పరీక్ష కేంద్రాలకు ఉదయం 12216 మంది అభ్యర్థులను కేటాయించగా , పరీక్షకు 8810 మంది అభ్యర్థులు హాజరయ్యారని, 3406 మంది గైరు హాజరయ్యారని తెలిపారు. మధ్యాహ్నం పరీక్షకు 12216 మందికి గాను, 8776 మంది హాజరుకాగా, 3440 మంది గైర్హాజరయ్యారని వెల్లడించారు.ఇక మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేసిన 28 పరీక్ష కేంద్రాలకు మొత్తం 7798 మంది అభ్యర్థులను కేటాయించగా,ఉదయం పరీక్షకు 2,934 మంది హాజరు కాగా, 4864 మంది గైరహాజరయ్యారు.మధ్యాహ్నం పరీక్షకు మిర్యాలగూడ పట్టణంలో 7798 కి గాను, 2930 మంది హాజరు కాగా, 4868 మంది గైర్హాజరైనట్లు కలెక్టర్ వెల్లడించారు.మొత్తానికి మొదటి రోజు గ్రూప్-3 పరీక్ష లు జిల్లాలో రెండు పట్టణాలలో సవ్యంగా జరిగాయని, ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోలేదని ఆమె తెలిపారు.

# భీమారం మండల గోత్రాల కుల సంఘం నూతన బాడీ ఎన్నిక





భీమారం, నవంబర్17 (తెలంగాణ పత్రిక )తెలంగాణ రాష్ట్ర గోత్రాల కుల సంఘం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్ల వేణు ఆధ్వర్యంలో భీమారం మండల గోత్రాల కుల సంఘం నూతన బాడీ ని దాంపూర్ గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులు గతాళ్ల చిన్న రాజమల్లు, మండల అధ్యక్షులు తాళ్ల రంభ రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ళ సురేష్, ప్రధాన కార్యదర్శి చిలుకాని పెద్ద శ్రీనివాస్, కోశాధికారి పుప్పాల శ్రీనివాస్, ముఖ్య సలహాదారు కుమ్మరి చంద్రమౌళి, ఉపాధ్యక్షులు కుమ్మరి శంకర్, ఉప కార్యదర్శి కుమ్మరి వెంకటేష్, ఆర్గనైజర్ తాళ్ల బాయికాడి తిరుపతి, కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్బంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్ల వేణు మాట్లాడుతూ, కుల సంఘాలను ఏకం చేస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కష్టపడుతూ సమాజం లో మంచి పేరు తీసుకు వస్తాని అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లబాలమల్లు, చిలుకాని రాజశేఖర్, ఇటుకల సంజీవ్, కుమ్మరి కుమార్, గౌరవ అధ్యక్షులు తాళ్ల చిన్న రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.